మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | గురువారం | 03.09.2026 | సంపుటి : 01 | సంచిక : 245 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 03.09.2026 | Volume : 01 | Issue :245 | Pages : 12 | Cost : 2/- |


## నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

పదేళ్ళు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

రెడ్లకో న్యాయం..బిసిలకో న్యాయమా..?

ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో కొండా సురేఖ భేటీ

మీడియా ముందు సంచల వ్యాఖ్యలు




## ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

### - కేంద్ర రోణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 02 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో – 2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు మిగతా2లో...



## తెలంగాణ విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయండి

### - కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02 :** తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని మిగతా2లో...

## నేపాల్‌లో వరద బీభత్సం..

### 1,127 చేరిన మృతుల సంఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02 :** హిమాలయ దేశం నేపాల్‌ను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేశాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా మృతుల సంఖ్య బుధవారం నాటికి 1,127కు చేరినట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. వారం రోజులైనా వేలాది మంది ఆచూకీ తెలియకపోవడంతో సైన్యం, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు గాలింపు, సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. చిత్వాన్‌లో మిగతా2లో...



## అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

### - ఎయిర్ మార్షల్‌గా విశేష సేవలు అందించిన అనుభవం




## వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు

### తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్



**అమరావతి, సెప్టెంబర్ 02 :** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకు న్నారు.వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. మిగతా2లో...



## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02 :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమా వేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధి ంచిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా మిగతా2లో...

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

- ఎటు చూసినా విధ్వంసం, వికృతం
- జలద్రోహం చేస్తున్న జలగల పాలన
- అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో
- భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు
- వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు
- రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే
- కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్
- సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్




## తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు..

- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్‌పై బీజేపీ ఫైర్..!
- సెప్టెంబర్ 17ను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మూడు పార్టీలు కలిసి హైదరాబాద్, తెలంగాణ అస్తిత్వాన్ని, నిజాం వ్యతిరేక పోరాట చరిత్రను తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు పోరాట మిగతా2లో...

## కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

- రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న అభివృద్ధి వైపుకు
- అప్పుల భారం ఉన్నప్పటికీ ముందుకు వెళుతున్నాం
- వెయ్యి రోజుల పాలన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా2లో...

# ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ÷ళిశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. రక్షణ ఎక్స్‌పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కోరారు. హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ శాఖ మొత్తం1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాల నలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రా మ్యాక్స్, అవినీతి అల్టామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెం డర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్-ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్‌ఏ నోరు తెరువదు. జీఆర్‌ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు.

# నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్ధం ఏటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది.

ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు.

సాధ్యమైనంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు.

ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు.

కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు.

అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రను వివరిస్తూనే ఉంటామని.. తాము అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని ప్రకటించారు. హనుమకొండ జిల్లా పరకాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరకాలలోని అమరధామం వద్ద రామచందర్ రావు అమరవీరులకు నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల ప్రారంభంలో పరకాల అమరధామం వద్ద నివాళులర్పించే అవకాశం రావడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. 1947లో ఇదే రోజున ఇదే ప్రాంతంలో దక్షిణాది జలియన్ వాలా బాగ్‌గా చెప్పుకునే ఘటన చోటుచేసుకుందని రామచందర్ రావు పేర్కొన్నారు. జాతీయ జెండా ను ఆవిష్కరించేందుకు గ్రామస్తులు సమావేశమైన సమయంలో రజాకారులు, నిజాం పోలీసులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. ఈ ఘటనలో 22 మంది మరణించగా, పలువురు గాయపడ్డారని తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రలో కీలకమైన ఈ ఘటనను కొన్ని రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా విస్మరించాయని ఆయన ఆరోపించారు. అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి ఎవరూ చెరిపి వేయలేరని రామచందర్ రావు అన్నారు. త్రివర్ణ పతాకం కోసం వారు ప్రదర్శిం చిన ధైర్యం, చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 17న తెలంగాణలోని ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత, ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించాలని పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని రామచందర్ రావు ప్రశ్నించారు. మజ్లిస్ పార్టీకి భయపడే కారణంగానే ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం లేదని ఆరోపించారు.

# కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# నేపాల్‌లో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

348, నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మృతదేహాలు వెలికితీశారు. ఇంకా వందలాది మంది గల్లంతవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సాయం అందిస్తున్నారు

# అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబర్ 02 :** అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్ట్రన్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరైయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు.

ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ వర్ధంతి సందర్బంగా నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళులర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన.. ప్రజల మనసుల్లో 'వైఎస్సార్'ను చిరస్థాయిగా నిలబెట్టింది. అయితే 2009 సెప్టెంబర్ 2న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి నేటితో పదిహేడేళ్లు పూర్తయ్యాయి.వైఎస్సార్‌ను స్మరించుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో నివాళులర్పిస్తున్నారు. ఇటు వైఎస్సార్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఆయన అడుగుజాడల్లోనే సంక్షేమానికి పెద్దపీట వేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఏపీకి ముఖ్యమంత్రిగా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.

# రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

# వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

- బిఆర్ఎస్‌కు మంత్రి అడ్లూరి సవాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 :** కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్దాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014-18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

## ఈ వాన కాలంలో సన్న వరి సాగు చేసిన రైతులు సెప్టెంబర్ 10 లోపు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి...

● మండల వ్యవసాయ శాఖ అధికారి బి. రామకృష్ణ



**మద్దూరు సెప్టెంబర్2, ప్రజా వాణి,** ఈ వాన కాలంలో సన్న వరి సాగు చేసిన రైతులు సెప్టెంబర్ 10 లోపు ఎక్కడైతే డీలర్ దగ్గర కొనుగోలు చేశారు వారి దగ్గర ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలనీ మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాలు బిపిటి-5294, కెఎన్ఎం-1638, అర్ఎన్అర్-15048 హెచ్ ఎం టి సోనా, వరంగల్-44, కెఎన్ఎం-7715, జై శ్రీరామ్,సాగు చేసే రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ 500/-వర్తిస్తుందన్నారు.. రైతు ఏ డీలర్ వద్ద కొనుగోలు చేశారు ఆ డీలర్ వద్ద బిల్ రసీదు చూపెట్టి నమోదు చేసుకోవాలన్నారు.రైతు తన సొంతంగా లేదా ఇంకో రైతు నుండి మరియు ఇతర పరిశోధన స్థానం ల నుండి ఏడు రకాల విత్తనాలు తీసుకొచ్చి సాగు చేసినట్లయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి స్వీయ ధృవీకరణ పత్రం ,పట్టాదారు పాస్బుక్ ,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలుఇచ్చి ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఆన్లైన్లో నమోదు చేయుటకు చివరి తేదీ 10 సెప్టెంబర్ 2026

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ వరలక్ష్మి సాగర్

● ఐదు వేల ఆర్థిక సహాయం.... ఎల్లవేళల కుటుంబానికి అండగా హామీ



**మద్దూరు సెప్టెంబర్ 2, ప్రజా వాణి,** సిద్దిపేట జిల్లా దూలిమిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో పాశికంటి విట్టల్ అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సాయం స్థానిక మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీసాగర్ అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా విఠల్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ దూలిమిట్ట మండల నాయకులు చొప్పరి సాగర్ మరియు గ్రామ ప్రజలు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

## జానపద కళాకారుల గుర్తింపు కార్డుల దరఖాస్తులకు ఆహ్వానం



● డప్పు సతీష్ అమరవరపు

**గరిడేపల్లి సెప్టెంబర్ 2 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ తరపున జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు జారీచేయడం మొదలైందని. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా లో అర్హులైన జానపద కళాకారులూ అందరూ స్త్రస్ఎబశ్రీబతీవ.ఎశీవ వెబ్సైట్ ద్వారా సంబంధిత పత్రాలతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అమరవరపు సతీష్ కోరారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న అనంతరం ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జానపద కళాకారులూ అందరు సద్వినియోగం చేసుకోవాలని అమరవరపు సతీష్ కోరారు.

## ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు

● హర్ ఘర్ జల్పై ప్రజలకు అవగాహన



**బెజ్జంకి, సెప్టెంబర్ 2 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కళ్లేపల్లి గ్రామపంచాయతీలో హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడంతో పాటు నీటి ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిగుల్లా మోహన్, ఉపసర్పంచ్ వినిత్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనిత, వార్డు సభ్యులు బుర్ర పద్మ, కొరుకొప్పుల పర్వతి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిడిఓను సన్మానించినా "నర్సాయపల్లి సర్పంచ్ సత్యనారాయణ"



**మద్దూరు, సెప్టెంబర్2, ప్రజా వాణి,** మండలంలోని నర్సాయపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శనిగరం.సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం వి బి జి రామ్ జి పనులలో సిద్ధిపేట జిల్లాలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి,జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారం అందుకున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారీ రామ్ మోహన్ ను ఘనంగా శాలువాతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ మాట్లాడుతూ...ఎంపీడీఓ నిరంతర పర్యవేక్షణ, అంకితభావం వల్లే మన మండలంలో వి బి జి రామ్ జి పనులు వేగంగా, పారదర్శకంగా జరిగాయని కొనియాడారు.జిల్లాలోనే మన మండలానికి ఈ గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం గ్రామంలో ప్రస్తుతం వి బి జి రామ్ జి లో భాగంగా ఇంకుడుగుంతలు, రైన్ వాటర్ హార్వెస్టింగ్, కమ్యూనిటీ ఇంకుడుగుంతలు మరియు ఫారం పాండ్స్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారితో వార్డు మెంబర్ గీత-మహేందర్, ఇరిగేషన్ ఏ ఈ సతీష్, ఏ పి ఓ మంజుల మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ ప్రముఖులు,ప్రజలు పాల్గొన్నారు.

## పేదల ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్మరణీయుడు

● కాంగ్రెస్ మద్దూరు మండల అధ్యక్షుడు మారెల్ల భాస్కర్ రెడ్డి



**మద్దూరు, సెప్టెంబర్2, ప్రజా వాణి,** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి,మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారెల్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని,వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో డాక్టర్ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేదలకు గృహ నిర్మాణం, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచిన గొప్ప ప్రజానాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.డాక్టర్ వైఎస్ఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని మారెల్ల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి,డీసీసీ కార్యదర్శులు బోయినీ శ్రీనివాస్, రామడుగు బాలరాజు,మండల ఉపాధ్యక్షుడు జీడికంటి సురేష్, తోడెంగల భాస్కర్, ప్రధాన కార్యదర్శి నలగొప్పుల రాజుగౌడ్,జక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, ఎండీ ఆరిఫ్,కార్యదర్శులు చిలుక రాంబాబు, ఒగ్గు రవి, మెంబర్ లు కూకట్ల ఆంజనేయులు,దుర్గం కుమారస్వామి, సుందరగిరి బాలకిషన్, నారదాసు నర్సింలు, గొరిగే శారద,సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ, వార్డు సభ్యులు మల్లిగారి రంజిత్, గుండెగొని స్వాతి-రాకేష్,మండల నాయకులు ఎండీ .శౌకత్, వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 2:** భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.పెద్దపల్లి రూరల్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో దేవునిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నంబులాద్రి నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి జండా చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.
అలాగే మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్షీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వేల్పుల రమేష్, పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ దుగ్యాల ప్రదీప్ కుమార్ విద్యార్థి దశ నుంచే విద్యారంగ సమస్యలపై పోరాడుతూ విద్యార్థి నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. 1997లో తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలని, రైతులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బాసర నుంచి శ్రీశైలం వరకు "తెలంగాణ సస్యశ్యామలం యాత్ర" నిర్వహించి తెలంగాణ ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విద్యార్థి నాయకుడిగా, యువ నాయకుడిగా ఎంతో మంది సాధారణ కార్యకర్తలను అసాధారణ నాయకులుగా తీర్చిదిద్దిన మార్గదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అని కొనియాడారు. యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన ఆయన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా, బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి వాటికి వన్నె తీసుకురావాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా దుగ్యాల ప్రదీప్ కుమార్ విజయం సాధించాలని దేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వర్ రావు, మేకల శ్రీనివాస్, పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, ఒల్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, రాజం మహంతి కృష్ణ, మండల అధ్యక్షుడు సంపత్ శ్రీనివాస్, జాపతి రాజేష్, బొడ్డుపెల్లి అంజి, బోలవేణ సురేందర్, సుబ్బు మల్లయ్య, శీలరపు మహేష్, ముంజ రాజేంద్రప్రసాద్, మామిడి ఉమేష్, పడాల శ్రీధర్, అంజిబాబు, తాళ్ల లక్ష్మణ్, కుక్క అంజి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉప్పల్లో భారీ ధర్నా
- గాడిద లతో నిరసన
- 420 ఫీట్ల బ్యానర్ ప్రదర్శన
- ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 2 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రజా సమస్యలపై పోరాటం ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ ఆ రోడ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు, అమలు కాని హామీలు, ప్రజలను మోసం చేసిన తీరును నిరసిస్తూ బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో BRS పార్టీ మల్కాజ్ గిరి ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షుడు లు BRS పార్టీ నాయకులు మహిళ సోదరీమణులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై హుజూరాబాద్లో బీఆర్ఎస్ భారీ నిరసన






**హుజూరాబాద్ (ప్రజావాణి) సెప్టెంబర్:2** '420 హామీలు -- 420 ఫిట్లు' ఫ్లెక్సీతో ఆందోళన.. కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజల్లోకి ప్రచారం ఆరు గ్యారెంటీలు పచ్చి మోసం.. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో దాదాపు 3,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా "420 హామీలు -- 420 ఫిట్లు" అనే భారీ ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం లి"కాంగ్రెస్ బాకీ కార్డు"లిను ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేయని హామీలపై విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు దాదాపు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. "వచ్చే నెల.. 100 రోజులు" అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతులకు రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్న కౌశిక్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, పోల్నేని సత్యనారాయణ రావు, నైనేని తిరుపతిరావు, పింగిలి రమేష్ పాల్గొన్నారు.వీణవంక మండలం నుంచి ముసిపట్ల తిరుపతి రెడ్డి, నీల కుమారస్వామి, దాసరపు రాధాకృష్ణ, కాసర్ల సుధాకర్, జక్కు నారాయణ, ముత్యాల శంకర్, నాగిడి సంజీవ రెడ్డి, అడిగిప్పుల సత్యనారాయణ పాల్గొన్నారు.ఇల్లందకుంట మండలం నుంచి సరిగొమ్ముల వెంకటేష్, కందాల కొమురెల్లి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, దంసాని కుమార్, మోటపోతుల అలయ్య, కంది దిలీప్ రెడ్డి, తిప్పారవేని మొగిలి, మసూద్ అహ్మద్ (రఫీ), మట్టా వాసుదేవ రెడ్డి, కటంగూరి రాంస్వరన్ రెడ్డి, బూస అశోక్, తేడ్ల ఒదెలు పాల్గొన్నారు.కమలాపూర్ మండలం నుంచి నైనేని తిరుపతి రావు, పేరాల సంపత్ రావు, యర్రం ఇంద్రసేన రెడ్డి, మరపెల్లి నవీన్ కుమార్, లండిగె లక్ష్మణ్ రావు, తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, ఎమ్మడిశెట్టి శ్రీనివాస్, పెండ్యాల రవీందర్ రెడ్డి, పోరండ్ల కృష్ణ ప్రసాద్, ఎర్రబెల్లి సంపత్ రావు, కట్కూరి తిరుపతి రెడ్డి, మౌటం అశోక్, బాలసాని కుమారస్వామి, పోరండ్ల రమేష్, పుల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.హుజూరాబాద్ మండలం నుంచి ఏడవెల్లి కొండల్ రెడ్డి, పోల్సాని రామారావు, సంగెం ఇలయ్య, ఎరుమల్ల సురేందర్ రెడ్డి, గుడూరి ప్రతాప్ రెడ్డి, తాటికొండ పుల్లాచారి, కట్కూరి మల్లారెడ్డి, మంతెన శ్రీనివాస్, పోరెడ్డి దయాకర్ రెడ్డి, దాసరి రమణారెడ్డి, అనుమండ్ల శ్యామ్సుందర్ రెడ్డి, బండి రమేష్, పాకాల లక్ష్మారెడ్డి, మండ సతీష్, పంజాల సదానందం, జైహింద్ రెడ్డి పాల్గొన్నారు.జమ్మికుంట మండలం నుంచి దొడ్డె మమత, పోల్సాని మనోహర్ రావు, పోల్సాని తిరుపతి రావు, పమ్మిడి లింగారావు, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, కడవెరుగు మోహన్, పోల్సాని సమ్మారావు, కనపర్తి లింగారావు, మడికొండ సురేందర్ రావు, తోట లక్ష్మణ్, బి. సమ్మారావు, చిల్మల రామస్వామి, చందుపట్ల కృష్ణారెడ్డి, రాచపల్లి రాజయ్య పాల్గొన్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ నుంచి గందే శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావు, కొలిపాక శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, పోరెడ్డి శాంతన్ రెడ్డి, కేసిరెడ్డి లావణ్య నరసింహ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, తల్లపల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, ములుగు పూర్ణచందర్, ఆర్.కే. రమేష్, బాబా షఫియొద్దీన్ (ఇమ్రాన్), సమ్మారావు బోర్నపల్లి, మెరుగు కొండల్ రెడ్డి, ఎం.డి. అంజదుల్లా ఖాన్ పాల్గొన్నారు.జమ్మికుంట మున్సిపాలిటీ నుంచి ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, ఎం.డి. ముంతాజ్ అలీ (జావేద్), పొదేటి రామస్వామి, పొనగంటి సంపత్, బచ్చు శివశంకర్, పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, బొడ్డుల రవీందర్, జుగురు సదానందం, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ పోరుబాట

- 140 మీటర్ల భారీ ఫ్లెక్సీతో ర్యాలీ.. రాజీవ్ రహదారిపై ధర్నా




**పెద్దపల్లి, సెప్టెంబర్ 2 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్దపల్లి పట్టణంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఏకంగా 140 మీటర్ల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కమాన్ మీదుగా పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా బస్టాండ్ కూడలి వరకు కొనసాగింది. బీఆర్ఎస్ జెండాలు, భారీ ఫ్లెక్సీ, కార్యకర్తల నినాదాలతో పట్టణ ప్రధాన వీధులు రాజకీయ సందడితో కళకళలాడాయి.'6 గ్యారంటీలు ఎక్కడ?.. 420 హామీలు ఏమయ్యాయి?' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

హామీలపై కాంగ్రెస్‌ను నిలదీసిన దాసరి

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, రైతులకు రూ.15 వేల రైతు భరోసా వంటి కీలక హామీలతో పాటు పలు వాగ్దానాల అమలులో ప్రభుత్వం జాప్యం చేస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు."ప్రజలకు ఇచ్చిన హామీలు ఎక్కడ? వాటి అమలు ఎప్పటికి? కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి" అని దాసరి మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు.రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, వాటి అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

"హామీలు ఇచ్చి మరిచిపోయారా? లేక ప్రజలను మోసం చేశారా?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితిపై ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీలను 'బాకీ కార్డుల' రూపంలో ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తామని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, ప్రతి హామీపై ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

రాజీవ్ రహదారిపై బైఠాయింపు.. గంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం

ర్యాలీ అనంతరం కరీంనగర్--గోదావరిఖని రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా చేపట్టారు. రహదారిపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

దీంతో సుమారు గంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాలు రహదారిపై నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, మాజీ మార్కెట్ చైర్మన్లు మార్కు లక్ష్మణ్, మాజీ వైస్ ఎం పి పి ముత్యాల రాజయ్య వెంకట్‌రెడ్డి, సందీప్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష--అనిల్, కౌన్సిలర్ వెన్నం రవీందర్ కొయ్యడ సతీష్, శ్రీనివాస్‌తో కాశీపాక వాసు బొంకురి నిఖిల్ రాఘవాపూర్ మాజీ సర్పంచ్ అర్కూటీ రామస్వామి తాడిశెట్టి శ్రీకాంత్ పాటు వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైలారం గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**ప్రజావాణి శాయంపేట** మండల కేంద్రంలోని మైలారం గ్రామంలో పోచమ్మ బోనాల పండుగను బుధవారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు భక్తిశ్రద్ధలతో గ్రామంలో పండుగ వాతావరణం సంచరించుకుంది తలపై బోనం ఎత్తుకొని డప్పు చప్పులతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మహిళలు యువత భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నారు పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని వర్షాలు పడి పంటలు పండాలని భక్తులు కోరుకున్నారు

# ద్వారకా ఎంపీపీఎస్‌లో అబకస్ తరగతులు ప్రారంభం



**దండేపల్లి, సెప్టెంబర్ 2 (సక్రమ ప్రజా పాలన):** దండేపల్లి మండలం ద్వారకా ఎంపీపీఎస్‌లో బుధవారం అబకస్ తరగతులను మండల విద్యాధికారి మంత్రి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబకస్ శిక్షణతో విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి, వేగం, ఖచ్చితత్వం పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీరటి సురేష్ మాట్లాడుతూ అబకస్ శిక్షణతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత అభివృద్ధి చెందుతాయని తెలిపారు.కార్యక్రమంలో సీఆర్పీ ఇప్ప సురేందర్ ఉపాధ్యాయులు లావణ్య, సౌజన్య, గొర్రె శాంత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదల సామాజిక గౌరవానికి ప్రతీక నూతన రేషన్ కార్డు

- పేదల ఆర్థిక భారాన్ని తగ్గిం చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** పేదల సామాజిక గౌరవానికి నూతన రేషన్ కార్డు ప్రతీకగా నిలుస్తుందని, సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ములుగు, మల్లంపల్లి మండలాల లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ములుగు మండలానికి 1,809, మల్లంపల్లి మండలానికి 621 చొప్పున మొత్తం 2,430 నూతన రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, రేషన్ కార్డులు లేని కారణంగా అర్హులైన పేదలు సన్నబియ్యం పథకానికి దూరం కావద్దనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతన కార్డులను మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ సంవత్సరంలో 12,802 నూతన రేషన్ కార్డుల ద్వారా 36,405 మంది కుటుంబ సభ్యులకు సన్నబియ్యం పథకం ప్రయోజనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15 లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు వివరించారు.మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేయడం పేద కుటుంబాలకు భారంగా మారిందని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడంతో ఆ కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని అన్నారు.గతంలో పెద్ద పరిమాణంలో ఉండే రేషన్ కార్డులను తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం జేబులో సులభంగా తీసుకెళ్లగలిగేలా స్మార్ట్ కార్డులను రూపొందించి అందిస్తున్నామని తెలిపారు. రేషన్ సరుకులు పొందడానికే కాకుండా వివిధ ధ్రువపత్రాల జారీ, ఆరోగ్యశ్రీ తదితర అవసరాలకు కూడా రేషన్ కార్డు ఉపయోగ పడుతుందని అన్నారు. అర్హులైన పేదలకు ప్రాధాన్యమిస్తూ నూతన కార్డులను అందిస్తున్నామని, ఇంకా కార్డులు అందని అర్హులకు రానున్న రోజుల్లో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మారుమూల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పింఛన్ల దరఖాస్తుల గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 4 లక్షల మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తిస్తామని తెలిపారు.అర్హులైన వారు తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు లేదా మీ సేవా కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అర్హులకు దరఖాస్తు ప్రక్రియలో సహకరించాలని కోరారు.ములుగు నియోజకవర్గానికి ఇప్పటివరకు 5 వేలకు పైగా ఇండ్లను లబ్ధిదారులకు అందించామని, ఇంకా అనేక పేద కుటుంబాలకు ఇండ్ల అవసరం ఉందని తెలిపారు. సర్వేలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలు ములుగులో అధికంగా ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. రెండో విడతలో అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గుడిసెల్లో నివసించే అర్హులైన కుటుంబాల వివరాలతో జాబితాలను ఖరారు చేసి పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు సిమెంట్ ధరల నియంత్రణపై ప్రభుత్వం పలు సిమెంట్ కంపెనీలతో చర్చలు జరుపుతోందని తెలిపారు.సన్నబియ్యం పంపిణీ, అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల ద్వారా పేదలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, డీసీఎస్ఓ ఫైజల్ హుస్సేని, డీఎం కృష్ణవేణి, తహసీల్దార్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ పూజారి మరికంటి జనార్ధనాచార్యులు మృతి

- కుటుంబ సభ్యులను పరామర్శించిన రామాపురం నాయకులు



**చిలుకూరు సెప్టెంబర్ 02(ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం రామాలయ ప్రధాన పూజారి మరికంటి జనార్ధనాచార్యులు మంగళవారం మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న తేదేపా సినియర్ నాయకులు వేమూరి సురేష్, మాజీ వైస్ ఎంపిపి జనపనేని జానకి కృష్ణారావు, రామాపురం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వేమూరి నాగేశ్వరరావు మురికంటి జనార్ధనాచార్యుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. జనార్ధనాచార్యుల పార్థివ దేహానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జనార్ధనాచార్యులు రామాలయ ప్రధాన పూజారిగా అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మృతి గ్రామానికి తీరని లోటని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో రామాలయం చైర్మన్ యడ్లపల్లి చిన్న వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ బడేటి.వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమూరి రామారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ మాజీ సీఎం వైస్ జగన్ ని కలసిన బి.ఆర్.స్ నాయకురాలు: ఎడ్ల కవిత



**(ప్రజావాణి) సెప్టెంబర్ 2 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** పులివెందుల క్యాంపు కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన బి.ఆర్.స్ నాయకురాలు ఎడ్ల కవిత మరియు ఎడ్ల సతీష్

# సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మి బాయి పేరు పెట్టాలి

- బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ డిమాండ్
- బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి సూటి ప్రశ్న





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 2 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఘట్కేసర్ లో జన్మించిన సంఘం లక్ష్మీబాయి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధురాలు, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలు, మహిళా కళాశాలలు, మహిళ వసతి గృహాలు, నిర్వహించిన విద్యావేత్త, తొలి మహిళా పార్లమెంట్ సభ్యురాలు, సంగం లక్ష్మీబాయి పేరు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని, విగ్రహాన్ని కూడా ప్రతిష్టించాలని, డిమాండ్ చేస్తున్నామని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని, తెలంగాణ ఉద్యమ నాయకురాలు అయిన ఆమెకు గుర్తింపు తీసుకురావాలి బీసీ కులాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేయాలని కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన సంగం లక్ష్మీబాయి పేరుమీద జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని, ఆమె విగ్రహం పెట్టాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం నామకరణం కోసం కాదని శాశ్వతంగా గుర్తింపు ఉండడం కోసమని భేరి పేర్కొన్నారు. భేరి రామచంద్ర యాదవ్ తో పాటుఈ కార్యక్రమం లో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర బీసీ సంఘాల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంటు ముకుందం, బీసీ కుల సంఘాల రాష్ట్ర గౌరవ ముఖ్య సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్, బీసీ కుల సంఘాల రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కొంటు సుమన్, ఉప్పల్ అధ్యక్షులు ఎంవిఎస్ నాయక్ , అన్నా నగర్ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్ బిహెచ్ఈఎల్ అధ్యక్షులు కీర్తి కుమార్ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గండి మైసమ్మ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ , పులి రాజేందర్ నోముల ప్రవీణ్ కుమార్ కొల్లూరం అధ్యక్షులు మురళీధర్ గజ్వేల్ అధ్యక్షులు ఇస్మాయిల్ శ్రీకాంత్ రెడ్డి సిద్ధార్థ ముదిరాజ్ , శీను పటేల్, బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, పద్మశాలి రాష్ట్ర నాయకులు సత్యం నేత, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం యువ నాయకులు శివకుమార్, రాష్ట్ర రజక సంఘం నాయకులు కిరణ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ భారీ ఆధ్వర్యంలో భారీ ధర్నా



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 02(మన సమగ్ర ప్రజావాణి):-** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను నిరసిస్తూ,శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నానక్‌రామ్‌గూడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం మరియు బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు,కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యులు శంభీపూర్ రాజు హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

## డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 02** ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్సీ నివాసం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కేతావత్ శంకర్ నాయక్ ఈ సందర్భంగా శంకర్ నాయక్ గారు మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సేవలు, ప్రజా సంక్షేమానికి చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులార్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.

# కూకట్పల్లి: నందమూరి హరికృష్ణ జయంతి ఘన నివాళులు.



కూకట్పల్లి గ్రామం ( ప్రజావాణి ) సెప్టెంబర్ 2 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.నందమూరి హరికృష్ణ మాట తప్పని నైజం, వెన్నుచూపని ధైర్యం కలిగిన నందమూరి హరికృష్ణ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించబడ్డాయి. ఆయన వెండితెరపై 'సీతయ్య'గా నటించి, నిజజీవితంలో నిక్కచ్చి మనిషిగా గుర్తింపు పొందారు.కూకట్పల్లి యూత్ ప్రెసిడెంట్ మునిపల్లి నరేష్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన వ్యక్తిత్వాన్ని, సాహసాన్ని మరియు ప్రజల గుర్తు చేశారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి



(ప్రజావాణి) సెప్టెంబర్ 2 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.సాగు నీటి ప్రాజెక్టులు, ఔటర్ రింగు రోడ్డు వంటి అభివృద్ధి పనులు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలతో పాలనపై చెరగని ముద్ర వేసిన నాయకుడని ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. దివంగత నేత వైఎస్సార్ నివాళులర్పించిన వారిలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , డాక్టర్ మల్లు రవి , సురేశ్ షెట్కార్ , పోరిక బలరాం నాయక్ ఉన్నారు.

# తాగునీటి అవసరాల కోసం తుంగపాడు బంధం లిఫ్ట్ ద్వారా నీటి విడుదల



● లిఫ్ట్ చైర్మన్ అల్లం నాగరాజు,

ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 02దామరచర్ల మండలం వీర్లపాలెం: ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు వీర్లపాలెం, అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం గ్రామాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీర్లపాలెం తుంగపాడు బంధం లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేశారు.లిఫ్ట్ చైర్మన్ అల్లం నాగరాజు,సామజిక వేత్త,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో గుంజ రామయ్య, పడిగపాటి సీతారాం రెడ్డి, గుంజ సైదులు, యాతం సైదులు ఆంగోతు హుస్సేన్, బానోతు బాలు, పాత్తులోతు ఈశ్వర్, మూడవత్ హన్మ, ఆంగోతు రవి తదితరులతో కలిసి నీటి విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల ప్రజలకు తాగునీటి కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. వేసవితో పాటు రానున్న రోజుల్లో కూడా తాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు సహకరిస్తున్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మహానేతకు ఘన నివాళులు

● కొండ్రపోల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - BLR





ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 02దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు...ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - BLR కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండ్రపోల్ గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన మహానేత అని అన్నారు...ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు...వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు....ప్రజల కోసం వైఎస్సార్ చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# చండుర్ లో మండల స్థాయి ఎస్ జీ ఆఫ్ క్రీడా పోటీలు ప్రారంభం





చిలిపిచెడ్.సెప్టెంబర్ 2 ప్రజావాణి చిలిపిచెడ్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండుర్ క్రీడా మైదానంలో బుధవారం మండల స్థాయి (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ) క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి మండల విద్యాశాఖ అధికారి పి. విట్టల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.క్రీడాకారులు పోటీలలో ప్రతిభ కనబరిచి తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక కావాలని అధికారులు ఆకాంక్షించారు.అనంతరం చండుర్ గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ క్రీడాకారులను అభినందించి, పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు మరియు విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు.

# పలు సంక్షేమ,అభివృద్ధి పథకాల సృష్టికర్త డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి

● కాంగ్రెస్ నాయకులు కొట్టం మనోహర్.
● పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు వైఎస్సార్
● కాంగ్రెస్ నాయకులు గంగాధర్ దేశాయ్.



కోటగిరి/ప్రజావాణి:-తెలుగు ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు పలు పథకాలకు శ్రీకారం చుట్టిన సృష్టికర్త డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని.పేద ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరణీయులుగా నిలిచిపోయారని కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టం మనోహర్,గంగాధర్ దేశాయ్ కొనియాడారు.బుధవారం కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజ శేఖరరెడ్డి వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జోహార్ వైఎస్సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. రైతులకు ఉచిత విద్యుత్,ఏకకాలంలో రుణమాఫీ,నిరుపేదలకు ఫీజు రీయింబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ,ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను లక్షలాది మంది ప్రజలకు అందించిన గొప్ప ప్రజా నాయకులు వైఎస్సార్ అని కొనియాడారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రజారంజక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోటగిరి మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వహీద్,అఫ్జల్, గణేష్,రాజయ్య, హైమద్, విజయ్, శంకర్,వాజిద్,ఆటో సాయిలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

● కలెక్టరేట్ ఎదుట మహిళా సురక్షా వేదిక ధర్నా





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 2 : రాష్ట్రంలో మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు, యువతుల భద్రతకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని మహిళా సురక్షా వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న వేధింపులు, నేర ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ బుధవారం మహిళా సురక్షా వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఠాకూర్ తారాబాయి మాట్లాడుతూ, ప్రేమ పేరుతో మహిళలను మోసం చేయడం, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడడం, మత మార్పిడికి ఒత్తిడి చేయడం, వేధింపులకు గురిచేయడం వంటి ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు తుక్కుగూడలో నర్సుపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతోపాటు మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ఐటీ కంపెనీల్లో ఉద్యోగినులపై లైంగిక వేధింపులు, ఇల్లందులో బీటెక్ విద్యార్థినిపై మత మార్పిడికి సంబంధించిన వేధింపుల ఆరోపణలు, గోల్నాకాలో మహిళను ప్రైవేటు వీడియోలతో బెదిరించిన ఘటన, మాదాపూర్‌లో మహిళ ఆత్మహత్య వంటి ఘటనలపై సత్వర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.హిందూ యువతులు అప్రమత్తంగా ఉండాలని, తమ సంస్కృతి, సంప్రదాయాలు, స్వధర్మంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం మహిళల భద్రత విషయంలో తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో కందుల సంధ్యారాణి, నిర్మల, భారతి, రాయకం ఝాన్సీ, రంగు వాణి, ఉయ్యాంకార్ సాయి కుమార్, బండి మమత, అట్ల రజిత, బెజ్జంకి దిలీప్, కావేటి రాజగోపాల్, రామగిరి అఖిల్, పూసల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో విద్యార్థి, నిరుద్యోగులకు అన్యాయం

● ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేశ్ విమర్శ



ప్రజావాణి ప్రతినిధి హనుమకొండ సెప్టెంబర్ 2 హనుమకొండ: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేశ్ విమర్శించారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం గ్రంథాలయం వద్ద ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మంద నరేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు న్యాయం చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని అన్నారు. విద్యార్థులకు అందాల్సిన ఫీజు తిరిగి చెల్లింపు, ఉపకార వేతనాల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.విద్యార్థులు చదువు పూర్తి చేసి ఉన్నత విద్య కోసం ముందుకు సాగాలంటే ప్రభుత్వ బకాయిలు అందక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఫీజుల బకాయిలను విడుదల చేయకపోవడంతో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల ధ్రువపత్రాలను నిలిపివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడంలోనూ ప్రభుత్వం విఫలమైందని మంద నరేశ్ ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని నియమించకుండా విద్యార్థుల ప్రయోజనాలను ప్రభుత్వం విస్మరిస్తోందని మండిపడ్డారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థి, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికీ పడుతుందని మంద నరేశ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కాకతీయ విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఇప్ప భరత్, ఉపాధ్యక్షులు ప్రణయ్, కార్తీక్, శ్రీను, రవి, దీక్షిత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా పాలంపేటలోని 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు





ములుగు :(ప్రజావాణి) సెప్టెంబర్ 2 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.
భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) అధికారిక పత్రికా ప్రకటనతెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది.
ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా' (ప్రత్యేక సంచిక) పార్ట్- IIలోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (ii) కింద ప్రచురితమైంది. "ప్రాచీన కట్టడాలు-పురావస్తు ప్రదేశాలు-అవశేషాల చట్టం-1958" (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప-సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది.
ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం 'కాకతీయ రుద్రేశ్వర' (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది.
ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి.ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.

# విద్యార్థుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.

● మండల కన్వీనర్ బర్ల మధుకర్. ● ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు యంగ్ ఇండియా కిట్ల పంపిణీ.



కోటగిరి/ప్రజావాణి:-అన్ని వర్గాల విద్యార్థుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కోటగిరి మండలం సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్ పేర్కొన్నారు.బుధవారం కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ,ఐకేపీ వెలుగు ఆఫీస్, ఎంఈఓ ద్వారా అందిన యంగ్ ఇండియా కిట్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ కిట్లలో భాగంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,కార్పెట్లు,రెండు బెడ్ షీట్లను అందజేశారు.ఈ సందర్భంగా బర్ల మధుకర్ మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్లలో చదివే విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని.విద్యార్థులు ఈ వసతులను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జీ.నరహరి,నాయకులు సూర్యకాంత్, ఎస్సీ హాస్టల్ విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్ బాటలోనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి

- బిఆర్ఎస్ బిజెపి దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం..
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** జనహృదయనేత దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ పథకాలతో పాటు అభివృద్ధిలో పరుగులు పెట్టించిన వైయస్ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ మండల శాఖ, గ్రామ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని చిన్ననాగారంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.దీనికి అశోక్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు తమ్మడపల్లి కుమార్, చెడుపాక సుజాత యాకయ్య,ఇస్లావత్ నరేష్,మీటు నాయక్,ముదిరెడ్డి కళావతి శ్రీనివాస్ రెడ్డి,బానోతు రేణుక నరేష్,భూక్య లక్ష్మి వెంకన్న, భూక్య చిన్ని వెంకన్న ప్రభృతులు హాజరై వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సర్పంచులు కుమార్,సుజాత యాకయ్య, కళావతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి పేదల ఉన్నత చదువు కోసం ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

బిఆర్ఎస్ బిజెపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి..

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ఓర్వలేక బిఆర్ఎస్,బిజెపి పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని దీనిని తిప్పి కొట్టాలని సర్పంచులు,ఉప సర్పంచిలు వార్డు సభ్యులు,పార్టీ క్రియాశీలక సభ్యులు,శ్రేయోభిలాషులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు సన్నబియ్యం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం వ్యవసాయానికి,గృహాలకు ఉచిత విద్యుత్, వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. నారాయణపురంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు కార్యక్రమంలో బైరు శ్రీనివాస్ గౌడ్, దాసరి ప్రకాష్,కొయ్యడి యాకాంతం గౌడ్, బైరు వెంకన్న, నిడిగంటి చంద్రమౌళి,ముత్యాల సోమక్క,మునిగంటి రాజు,మలిశెట్టి శ్యామ్, సతీష్,,కొనతం ప్రభాకర్, రామ్ సలీం, వీరన్న,చందు, నాయిని కొమురయ్య,శేఖర్, వేణు,డిష్ వెంకన్న,జంపయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలి

- బైంసాలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో బైంసా, సెప్టెంబర్ 2:--**బీజేపీ రాష్ట్ర కార్యాలయంతో పాటు సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి నల్లరంగు పూసిన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం బైంసా పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాదు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి తాడివర్ సాయినాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎస్సీ మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కార్యాలయం, సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటంపై నల్లరంగు పూయడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిని గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక సంస్కర్తలు, మహనీయుల చిత్రపటాలను అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నాయకులు స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఎస్సీ మోర్చా జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ ఎం ఎల్ ఏ ఆధ్వర్యంలో ధర్నా

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని పలు నియోజకవర్గలలో పలు డివిజన్ లలో భారీ ధర్నా
- 420 ఫీట్ల బ్యానర్ ప్రదర్శన





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 2 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రజా సమస్యలపై పోరాటం ప్రజల పక్షాన బీఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి
మేడ్చల్ నియోజకవర్గంలోని నాగారం డివిజన్ రాంపల్లి చౌరస్తా మరియు ఘట్కేసర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు, అమలు కాని హామీలు, ప్రజలను మోసం చేసిన తీరును నిరసిస్తూ బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎతీం పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా సోదరీమణులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**జవహర్‌నగర్, సెప్టెంబర్ 2:( ప్రజావాణి ప్రతినిధి వెంకటేష్ )**జవహర్‌నగర్ డివిజన్ మరియు చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహనికి కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై వైఎస్సార్ గారి సేవలను స్మరించుకున్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్, చంద్రపురి కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారింగుల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కల్లేపల్లి సదానంద్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు మాట్ల వినయ్,మాజీ కార్పొరేటర్లు గొడుగు వేను, సాయి, మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతలక్ష్మి, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, వీర్ల భుజంగం, నాయకం భాస్కర్,కనేబోయిన రాజు యాదవ్,బొబ్బిలి మంజుల,విజయరాయ్, రజిత గోపాల్, గండి సునీత, రేసు లక్ష్మి, అజిత్ సోమేశ్,కిరణ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్ గారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ప్రజా నాయకుడని, ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు.వైఎస్సార్ గారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ విజయరమణ రావు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 2 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ స్థపతి, సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శ్రీశైలం దేవాలయ కట్టడాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ విజయరమణ రావు పరిశీలించారు. ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి అవసరమైన నమూనాలు, నిర్మాణ పద్ధతులను అధ్యయనం చేసేందుకు ఈ సందర్శన చేపట్టినట్లు తెలిపారు. శ్రీశైలం ఆలయానికి చేరుకున్న ప్రభుత్వ విప్ విజయరమణ రావుకు దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు మరింత పెరగాలని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు.దర్శనం అనంతరం దేవస్థాన వేద పండితులు ప్రభుత్వ విప్ విజయరమణ రావుకు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనదని, జ్యోతిర్లింగ క్షేత్రంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని పొందిందని అన్నారు. స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించి అక్కడి కట్టడాలు, అభివృద్ధి నమూనాలను పరిశీలించినట్లు చెప్పారు. సంబంధిత అధికారుల అనుమతులు పొందిన అనంతరం, శ్రీశైలం నమూనాలకు అనుగుణంగా ఓదెల మల్లన్న దేవాలయాన్ని మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఓదెల మల్లన్న ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ స్థపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోసకారి కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపె BRS నిరసన

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 02** మిర్యాలగూడ 420 హామీలపై ప్రజలకు బాకీ కార్డుల పంపిణీ -- 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శనమిర్యాలగూడ: మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ BRS పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.
మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల BRS పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో BRS నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను 420 అడుగుల ఫ్లెక్సీపై ముద్రించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా దీ=ూ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలను హామీల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎన్నికల హామీలను నెరవేర్చే వరకు BRS పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎండి.యూసుఫ్, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి.ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్,అంగోతు హతిరాం నాయక్, ఎండి.మగ్దూం పాషా,ఎండి. మాజీద్,ధనావత్ బాలాజీ నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్,చౌగాని బిక్షం గౌడ్,కుందూరు వీరకోటి రెడ్డి, అమరావతి సైదులు యాదవ్,చిర్ర మల్లయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, వార్డు కౌన్సిలర్లు, ఇంచార్జ్ లు, దీ=ూ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ కమిటీ నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న వరంగల్ జాతీయ మహాసభను విజయవంతం చేద్దాం

- అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ఉద్యమాలకు సిద్ధం కావాలి
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ములుగు జిల్లా బాధ్యులు చాతాళ్ల రమేష్ మాదిగ





**తాడ్వాయి సెప్టెంబర్ 2 ప్రజావాణి** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ములుగు జిల్లా బాధ్యులు చాతాళ్ల రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు.ములుగు జిల్లా తడ్వాయి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీల ఎన్నికల సమావేశం నిర్వహించారు. గోవిందరావుపేట, తడ్వాయి మండలాల బాధ్యులు గజ్జల ప్రసాద్ మాదిగ, సహబాధ్యులు గోసంగి దుర్గారావు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా బాధ్యులు చాతాళ్ల రమేష్ మాదిగ హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక అసమానతలపై భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
అసమానతలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తలు మరింత చైతన్యంతో పనిచేయాలని సూచించారు.
నూతన తడ్వాయి మండల ఎమ్మార్పీఎస్ కమిటీ
అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ తడ్వాయి మండల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా పుల్లూరి లక్ష్మణ్ మాదిగను ఎన్నుకున్నారు.
ఉపాధ్యక్షుడిగా: మెంతన నాగరాజు మాదిగ
అధికార ప్రతినిధిగా: గజ్జల పవన్ మాదిగ
ప్రధాన కార్యదర్శిగా: గజ్జల స్వామి మాదిగ
కార్యదర్శిగా: పుల్లూరి చిరంజీవి మాదిగ
సహాయ కార్యదర్శిగా: కీసర గోవర్ధన్ మాదిగ
సహ కార్యదర్శిగా: పల్నాటి కృష్ణ మాదిగలను ఎన్నుకున్నారు.
ములుగు మండల ఎంఎస్పీ కమిటీ
మండల అధ్యక్షుడిగా: వంకాయల సతీష్ మాదిగ
అధికార ప్రతినిధిగా: గజ్జల సంపత్ మాదిగ
ఉపాధ్యక్షులుగా: గజ్జల రాంబాబు మాదిగ, కీసరి శ్రీను మాదిగ
ప్రధాన కార్యదర్శిగా: పుల్లూరి రామస్వామి మాదిగలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పుల్లూరి కరుణాకర్ మాదిగ, గజ్జల ప్రశాంత్ మాదిగ, పురుషోత్తం నారాయణ మాదిగ, గజ్జల సంపత్, దామర స్వామి, పుల్లూరి చిరంజీవి, పుల్లూరి రామస్వామి, పల్నాటి కృష్ణ, వంకాయల అనిల్, గజ్జల పవన్, మెంతని పండు, రజనీకాంత్, చందు, గజ్జల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి.

- ప్రజల గొంతుకకు స్వేచ్ఛ,
- జర్నలిస్టుల కలానికి భద్రత,
- మీడియాలో సామాజిక ప్రాతినిధ్యం



**జవహర్ నగర్ సెప్టెంబర్ 2 ( ప్రజావాణి ప్రతినిధి వెంకటేష్)**కీసర సర్కిల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ అంబేద్కర్ మహనీయుల విగ్రహాల వద్ద బుధవారం తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం మూడవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయలని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ జర్నలిస్టుల పురం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు అశోక్ మాదిగ హాజరై, పోస్టర్ ఆవిష్కరించారు. తదుపరి జర్నలిస్ట్ మహంకాళి బిక్షపతి మాట్లాడుతూ , భూపాలపల్లి జిల్లాలో పుల్ల రవీందర్ దళిత జర్నలిస్ట్ పై జరిగిన దాడిని ఖండిస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్నటువంటి జర్నలిస్టులకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు . ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు బూడిద నరేందర్, అంబాల విష్ణు, అంబాల మల్లేష్, వీరి న్యాయమైన డిమాండ్ల కోసం మద్దతుగా ఎస్టి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రామ్ నాయక్ సంఘీభావం తెలిపినారు.

# పచ్చని పెద్దపల్లి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 2:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్‌లో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. నేటి తరం నాటే ప్రతి మొక్క రానున్న భావితరాలకు బంగారు భవిష్యత్తును అందిస్తుందని అన్నారు. రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి వార్డులోని గౌరవ కౌన్సిలర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ప్రతి ఇంటికి మొక్కలను అందించి, వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పచ్చని వాతావరణం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలని మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి కుమార్, నర్సరీ ఇన్‌చార్జి సదానందం, మెప్మా ఆర్పీ అజిత, నర్సరీ సిబ్బంది, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి అభివృద్ధి పనులపై ఇరిగేషన్ అధికారులతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం..





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 02:**హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్)డాక్టర్. టి. రామ్మోహన్ రెడ్డి,ఇరిగేషన్ శాఖకు చెందిన ఎస్ఈ,డి ఈ ఈ,ఎఈ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గంలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు,కాలువల అభివృద్ధి,చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ పనుల పురోగతి,కొత్త ప్రతిపాదనలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,నాణ్యతలో రాజీ పడకుండా నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే గారు ఆదేశించారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

- బేగంపేటలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం.



**రామగిరి మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 02** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని స్వర్గీయ శ్రీపాదరావు స్మారక బస్‌షెల్టర్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నేత కెక్కర్ల రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి శివ మాట్లాడుతూ.. పేదలకు రూపాయికి కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, నిరుపేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ ద్వారా ఖరీదైన వైద్యం, ఉచిత అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ఆయన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గర్రెపల్లి ప్రశాంత్‌గౌడ్, నేదురు సురేష్,అంకతి కుమార్, సీనియర్ నాయకులు బొంతల సదానందం, బొంతల రమేష్, ఇల్లందుల బాపు,ఇల్లందుల కరుణాకర్,కెక్కర్ల తేజ, ఊదరి రవీందర్,కందుకూరి శ్యామ్,దుర్కి కొమురయ్య, బర్పటి కొమురయ్య, గోవిందుల కొమురయ్య, కైలాస కేదారి,ఇస్మాయిల్, సుద్దాల జేమ్స్,గోవిందుల రాజేందర్,ఇల్లందుల సతీష్, బందారపు భూమయ్య, తాళ్లపల్లి కుమార్, నగునూరి కొమురయ్య, తాళ్లపల్లి అంజయ్య,బుగ్గ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

- ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి.
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):–**పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 14 ల్యాప్‌టాప్‌లతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. ఉన్నత చదువులకు వెళ్లినప్పుడు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే వాటి వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినులు కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు 14 ల్యాప్‌టాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కన్నాయిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి వరకు చదివి, అనంతరం జవహర్‌నగర్‌లో ఇంటర్ విద్యను అభ్యసించిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పట్టుదలతో చదవాలని, పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులకు, విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యాలయంలో భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, నీటి సరఫరా, ఇతర సౌకర్యాల గురించి మంత్రి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే సంకోచించకుండా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగలు లేదా రాత్రి వేళల్లో ఉపాధ్యాయులకు తెలియజేయకుండా ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు.చదువుతోపాటు శారీరక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సమష్టిగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలంలో కూరగాయల పెంపకంపై అవగాహన పెంచుకోవడంతోపాటు జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. భవిష్యత్తులో తాము చదివిన విద్యాలయానికి తిరిగి వచ్చినప్పుడు, తాము నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదగడం చూసి ఆనందించేలా వాటిని సంరక్షించాలన్నారు. విద్యార్థినులందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జీసీడీఓ బుర్ర రజిత, మండల విద్యాశాఖ అధికారి మేనక, పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల పాలన.. హామీల అమలు ఏదీ?

- కాంగ్రెస్ వైఫల్యాలపై పరకాలలో బీఆర్ఎస్ నిరసన
- 420 అడుగుల ఫ్లెక్సీతో భారీ ర్యాలీ.. బస్టాండ్ వద్ద ధర్నా
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శలు





**ప్రజావాణి పరకాల సెప్టెంబర్ 2** పరకాల, సెప్టెంబర్ 2 : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు నిరసనగా బుధవారం పరకాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రెండు లక్షల ఉద్యోగాల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు, 1000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు మోసపోవడం ఖాయమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగానే హెచ్చరించారని చల్లా ధర్మారెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రభుత్వం స్పందించకుంటే నియోజకవర్గవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పరకాల నాలుగో వార్డు అధ్యక్షుడు మేకల అశోక్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

# బడి పిలిచింది... బతుకు గెలిచింది 'లెక్కల' అంజయ్య మాస్టారికి కన్నీటి వీడ్కోలు!

- పిల్లల్లో భయాన్ని పోగొట్టి... గుండెల్లో ధైర్యాన్ని నింపిన గురువు.
- కఠినమైన క్రమశిక్షణ... కడలి అంత ప్రేమతో విద్యార్థులను శిఖరాలకు చేర్చిన ప్రయాణం.
- ప్రభుత్వ విద్యారంగానికి ఆయన చేసిన సేవలు అనన్యసామాన్యం.. డిఈఓ సత్యనారాయణ మూర్తి





**కేసముద్రం, సెప్టెంబర్02,ప్రజావాణి.**ఆయన క్లాస్‌రూమ్‌లోకి అడుగుపెడితే 'గణితం' గానమై వినిపిస్తుంది. కఠినమైన సూత్రాలు కూడా నీటిపాయల్లా సులువుగా మారిపోతాయి. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల జీవితాలను అందమైన కావ్యాలుగా తీర్చిదిద్దిన పెనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) బద్దెపురి అంజయ్య సుదీర్ఘ సేవ అనంతరం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన వీడ్కోలు సభ అకింత భావోద్వేగానికి, మరెంతో గర్వానికి వేదికై నిలిచింది. ఈ ఘన మహోత్సవానికి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఏ. సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై, అంజయ్య సుదీర్ఘ విద్యా సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. కేసముద్రం ఎంఈఓ కాలేరు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సభలో విద్యార్థులు, పాత విద్యార్థులు తమ ప్రియతమ మాస్టారిని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

సొంత పిల్లలుగా చూసుకుంటూ... సమున్నత శిఖరాలకు చేర్చి!

అంజయ్య మాస్టారిది మూడు దశాబ్దాల నిరంతర తపస్సు. బడికి వచ్చే ప్రతి విద్యార్థిని తన సొంత బిడ్డలా భావించి, అమ్మలాంటి ప్రేమానురాగాలను పంచారు. అదే సమయంలో, జీవితంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో అంతే కఠినంగా నేర్పించారు. ప్రేమతో హృదయాలను గెలిచారు... క్రమశిక్షణతో భవిష్యత్తును గెలిపించారు అని డీఈఓ సత్యనారాయణ మూర్తి తెలిపారు. అంజయ్య చూపిన ఆ మార్గదర్శకత్వమే ఈరోజు ఎంతో మంది నిరుపేద విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో నిలబెట్టింది. ఎందరో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్ ఆఫీసర్లు ఆయన క్లాస్‌రూమ్ నుండి రూపుదిద్దుకున్నవారే కావడం విశేషం. లెక్కలంటే భయపడి పారిపోయే పిల్లలను కూడా సబ్జెక్టులో టాపర్లుగా మార్చిన ఘనత ఒక్క అంజయ్య మాస్టారికే దక్కుతుందని సహచరులు గుర్తుచేసుకున్నారు. పదవీ విరమణ అనేది ఒక ఉద్యోగానికి మాత్రమే ముగింపు అని, సమాజానికి ఆయన అందించే సేవలకు ఇది సరికొత్త ప్రారంభమని డీఈఓ పేర్కొన్నారు. అంజయ్య వంటి సృజనాత్మకత, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు భవిష్యత్ తరాల ఉపాధ్యాయులకు ఒక రోల్ మోడల్ అని కొనియాడారు. ఆయన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, నిండు ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు సభలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్ ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, చీకటి ఉపేందర్, కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, తదితరులు పాల్గొన్నారు

# బసంత్‌నగర్ టోల్‌గేట్ వద్ద ఘనంగా వైఎస్సార్ వర్ధంతి





**పాలకుర్తి, మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబరు 2** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను పాలకుర్తి మండలం బసంత్‌నగర్ టోల్‌గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలు, రైతులు,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన కృషిని నాయకులు స్మరించుకున్నారు.ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గడ్డం తిరుపతి, మాజీ ఎంపీపీ గంగాధర్ రమేష్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పర్శవేణి శ్రీనివాస్, పలువురు సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు,యువ నాయకులు,కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపులో మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం** ఎక్సైజ్ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలి -- అక్రమ విక్రయాలు నిజమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

జన్నారం మండలం ధర్మారం గ్రామంలో ప్రభుత్వ అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామంలో బెల్ట్‌షాపు పేరుతో ఇష్టానుసారంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ వ్యవహారంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లయితే వారి బాధ్యతను కూడా పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

ధర్మారం గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు విచారణలో తేలితే, సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమ మద్యం విక్రయాలను వెంటనే అరికట్టాలి.

ప్రధాన డిమాండ్లు

1. ధర్మారం గ్రామంలోని బెల్ట్‌షాపుపై ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే తనిఖీ చేసి విచారణ చేపట్టాలి.
2. మద్యం విక్రయాలకు సంబంధించి ఉన్న లైసెన్స్‌లు, అనుమతులు, బిల్లులు, స్టాక్ వివరాలను పరిశీలించాలి.
3. ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
4. అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని నిబంధనల ప్రకారం సీజ్ చేసి, సంబంధిత చట్టం కింద చర్యలు తీసుకోవాలి.
5. గ్రామంలో ఇతర ప్రాంతాల్లో కూడా బెల్ట్‌షాపులు లేదా అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి.
6. గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదా అనే అంశంపై విచారణ జరపాలి.
7. గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శి లేదా సంబంధిత సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే, వారి బాధ్యతను నిర్ధారించి నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.
8. మద్యం విక్రయాల కారణంగా గ్రామంలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు కలుగుతున్న ఇబ్బందులపై అధికారులు ప్రజా ఫిర్యాదులను నమోదు చేసి చర్యలు తీసుకోవాలి.
9. ధర్మారం గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు పూర్తిగా నియంత్రించేందుకు ఎక్సైజ్ శాఖ మరియు గ్రామపంచాయతీ సంయుక్తంగా పర్యవేక్షణ చర్యలు చేపట్టాలి.
10. చేపట్టిన తనిఖీలు, నమోదు చేసిన కేసులు, స్వాధీనం చేసుకున్న మద్యం మరియు తీసుకున్న చర్యలపై ఫిర్యాదుదారులకు/గ్రామస్తులకు అధికారికంగా సమాచారం ఇవ్వాలి.

కాబట్టి ధర్మారం గ్రామంలో బెల్ట్‌షాపు పేరుతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు నిజమని తేలితే బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణి ద్వారా కోరుతున్నాము. అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# ధర్మారం గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు, సైడ్ మట్టి, తాగునీరు, వీధిదీపాలు, పంచాయతీ నిధులపై సమగ్ర విచారణ చేపట్టాలి

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం** సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసి రికార్డులను పూర్తిగా తనిఖీ చేయాలి -- గ్రామస్తుల డిమాండ్ ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలోని ధర్మారం గ్రామపంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, రోడ్లకు సైడ్ మట్టి వేయడం, తాగునీటి సరఫరా, వీధిదీపాలు తదితర అభివృద్ధి పనుల్లో నిధుల వినియోగంపై గ్రామస్తులు పలు అనుమానాలు, ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

గతంలో సంబంధిత అధికారులు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ నిధుల వినియోగం, పనుల నాణ్యత, సీసీ రోడ్లకు సైడ్ మట్టి వేయడంలో జరిగిన ఖర్చులు, బిల్లుల చెల్లింపులు, పనుల కొలతలు, తీర్మానాలు మరియు సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

అలాగే గ్రామ ప్రజలకు తాగునీరు అందించడం, గ్రామంలోని వీధిదీపాల నిర్వహణ, సీసీ రోడ్ల నిర్మాణం మరియు ఇతర ప్రాథమిక సౌకర్యాల విషయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం జరిగిందా అనే అంశంపై కూడా అధికారులు విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు:

1. ధర్మారం గ్రామపంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలి.
2. సీసీ రోడ్లకు సైడ్ మట్టి వేయడంలో జరిగిన పనులు, ఖర్చులు, బిల్లులను పరిశీలించాలి.
3. గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలి.
4. పంచాయతీ క్యాష్‌బుక్, తీర్మాన పుస్తకాలు, వర్క్ ఆర్డర్లు, ఎంబీ రికార్డులు, బిల్లులు, వౌచర్లు తదితర రికార్డులను పూర్తిగా తనిఖీ






చేయాలి.

5. పనులు వాస్తవంగా జరిగిన పరిమాణానికి అనుగుణంగానే బిల్లులు చెల్లించారా లేదా అనే అంశాన్ని పరిశీలించాలి.
6. తాగునీటి సరఫరా, వీధిదీపాలు మరియు ఇతర ప్రాథమిక సౌకర్యాల నిర్వహణపై విచారణ చేపట్టాలి.
7. గతంలో సమర్పించిన ఫిర్యాదులపై ఎందుకు చర్యలు తీసుకోలేదో కూడా అధికారులు పరిశీలించాలి.
8. విచారణ పూర్తయ్యే వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తప్పించి/సస్పెండ్ చేయడం లేదా చట్టప్రకారం తగిన పరిపాలనా చర్యలు తీసుకోవడం పరిశీలించాలి.
9. విచారణలో నిధుల దుర్వినియోగం లేదా అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
10. విచారణ నివేదికను గ్రామస్తులకు పారదర్శకంగా వెల్లడించి, గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం కొనసాగించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

కావున మంచిర్యాల జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రత్యేక అధికారుల బృందాన్ని ఏర్పాటు చేసి ధర్మారం గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులు, అభివృద్ధి పనులు, నిధుల వినియోగం మరియు గత ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, అక్రమాలు లేదా నిధుల దుర్వినియోగం నిర్ధారణ అయితే బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధర్మారం గ్రామస్తులు ప్రజావాణి ద్వారా కోరుతున్నారు.

# యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత

- యాప్ విధానాన్ని రద్దు చేసి.. గతంలో మాదిరిగా యూరియా పంపిణీ చేయాలి
- సీఐటీయూ నాయకుల డిమాండ్

**కొనరావుపేట ప్రజవాణి సెప్టెంబర్ 2:**రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. రైతులకు సకాలంలో యూరియా అందించకుండా కొత్త కొత్త యాప్‌లను తీసుకొచ్చి మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు .బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. యాప్‌లో బుకింగ్, సాంకేతిక సమస్యలు, స్టాక్ వివరాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.యూరియా కోసం రైతులు పొలాల్లో ఉండాల్సిన సమయంలో.. ఎరువుల దుకాణాల



ముందు క్యూలలో నిలబడే పరిస్థితి రావడం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని యూరియా పంపిణీకి సంబంధించిన కొత్త యాప్ విధానాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే రైతులకు నేరుగా సొసైటీలు, రైతు సేవా కేంద్రాలు, సంబంధిత డీలర్ల ద్వారా యూరియాను సక్రమంగా పంపిణీ చేయాలని కోరారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉన్న ఎరువులను రైతులకు పారదర్శకంగా పంపిణీ చేయాలని సూచించారు. యూరియాను పక్కదారి పట్టించే వారిపై, అక్రమ నిల్వలు మరియు బ్లాక్ మార్కెట్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,రైతుకు యూరియా దొరకకపోతే పంట ఎలా పండుతుంది? రైతు పంట పండిస్తేనే దేశానికి అన్నం అందుతుంది. అలాంటి రైతును యాప్‌లు, క్యూలు, బుకింగ్‌ల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి యూరియా కొరతను నివారించి, ప్రతి రైతుకు అవసరమైన మేరకు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్‌లో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లా రెడ్డి, ఎరవెల్లి అశోక్, మాసం సురేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఖమ్మం లో ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా టి ఆర్ ఆర్ ఆర్థ్ ఒ యాక్సిడెంట్ కేర్, ఖమ్మం పవన్ కళ్యాణ్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కాపు హాస్టల్ నందు కేక్ కటింగ్ కార్యక్రమంతో పాటు రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేంద్ర కుమార్, డా. లక్ష్మణ్ కుమార్, తోట రామారావు, డా. ప్రదీప్ కుమార్, తోట రమేష్ ముఖ్య అతిథులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అభిమానుల సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని



పేర్కొన్నారు.అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరంలో పలువురు అభిమానులు, యువత ఉత్సాహంగా పాల్గొని సుమారు 200 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ రాజేష్,



సుంకర చిరంజీవి, తోట రామకృష్ణ, గుంద్ర భరత్, ఎన్.ఎస్. రామ్, అచ్యుత్, నాన్న బాల హరీష్, ఆర్కే నాయుడు, గుమ్మడిల్లి ప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలపై మరింత విశ్వాసం భరోసా కల్పించవల్సిన అవసరం ఉంది

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారి డా ఆనంద్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 2 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచడం, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్యం అందుతోందనే భరోసా కల్పించడమే లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.సాధారణ తనిఖీలకు భిన్నంగా, డా. కె. ఆనంద్ అధికారి హోదాను పక్కనపెట్టి స్వయంగా వైద్యుడిగా రోగి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. రోగితో నేరుగా మాట్లాడి సమస్యను తెలుసుకుని, అవసరమైన వైద్య సలహాలు అందించడంతో పాటు తగిన మందులను సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంచేందుకు ఈ చర్య ఒక ప్రత్యేక సందేశాన్ని అందించింది. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రోగుల రిజిస్టర్లు, వైద్య రికార్డులు, మందుల నిల్వలు, సేవల నిర్వహణ తదితర అంశాలను డా. కె. ఆనంద్ స్వయంగా పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి రోజువారీగా అందుతున్న సేవలను సమీక్షించారు. రికార్డుల నిర్వహణతో పాటు ప్రతి రోగికి సమయానికి, గౌరవంగా, నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.

# కోటగిరిలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఏడవ వార్షికోత్సవం



**కోటగిరి/ప్రజావాణి:-**మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఏడవ వార్షికోత్సవ వేడుకలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏటా సెప్టెంబర్ 2న అమ్మవారి ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని గ్రామస్తుల సహాయ సహకారాలతో వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి చీర,సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచపక్ష పరమాన్నాలను నైవేద్యంగా సమర్పించి,అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.పెద్ద సంఖ్యలో గ్రామస్తులు,మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దొడ్డివెనుక గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ. అమ్మవారి దీవెనలు గ్రామ ప్రజలం దరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కూడా ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఇదేవిధంగా ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు.అలాగే గ్రామంలో పుట్ట ఎల్లమ్మ గుడి నిర్మాణానికి సంబంధించి గ్రామస్తులందరూ కలిసి ఆలోచించి,పెద్ద ఎత్తున సహకరిస్తే ఆలయ నిర్మాణం పూర్తవుతుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోటగిరి మండల సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్, గ్రామ పెద్దలు గంగాధర్ దేశాయ్,కొట్టం మనోహర్,నారా గౌడ్,కప్ప గణేష్,చిత్తరి శంకర్,చిత్తరి నరేందర్,అమ్మవారి సేవకులు ఎల్లమ్మగుడి అంజవ్వ, ఎల్లమ్మగుడి సుమలత,ఎల్లమ్మగుడి శివకుమార్,మహిళలుడీ.ఉమాదేవి,డీ.సుభద్ర, డీ.గోదావరి,డీ .గీత,డీ. విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి వైఎస్ఆర్ పెద్దపీట

- పాలారంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



**ప్రజావాణి అనంతగిరి** మండలం అనంతగిరి మండలం పాలారం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామ శాఖ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మట్టపల్లి రామకోటయ్య మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి జలయజ్ఞం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు.పేద కుటుంబాల్లోని విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యకు ప్రోత్సాహం అందించారని పేర్కొన్నారు. అలాగే ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఆయన పాలనలో ముఖ్యమైన కార్యక్రమమని అన్నారు.రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ వారి కష్టాలను తెలుసుకున్న నాయకుడిగా వైఎస్ఆర్ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని రామకోటయ్య అన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు ఆయన అందించిన ప్రాధాన్యతను ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని తెలిపారు.వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మట్టపల్లి రామ?

# కేటీఆర్ మిర్యాలగూడ పర్యటన నేపథ్యంలో రైతు సదస్సు సభా స్థల పరిశీలన



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 (ప్రజావాణి)** :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు సెప్టెంబర్ 3న మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో నిర్వహించనున్న రైతు సదస్సు సభా స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరిశీలించారు. మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ క్యాంప్ ప్రాంతంలో సెప్టెంబర్ 3న జరగనున్న రైతు సదస్సు సభా ప్రాంగణాన్ని మాజీ ఎమ్మెల్యేలు డా. గాదరి కిశోర్ కుమార్, నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి, నల్లమోతు సిద్ధార్థరెడ్డి, కొప్పుల సైదిరెడ్డి తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా సభకు హాజరయ్యే రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నాయకులు సూచించారు. సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ
గురువారం, సెప్టెంబర్ 03, 2026


## కవితపై సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యల పై కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

● టి ఆర్ ఎస్ ఇంచార్జీ సలెంద్ర కొమురయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 2** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు కె. కవితపై సోషల్ మీడియా వేదికల్లో అసభ్యకర, అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ కానిస్టేబుల్ కె. అనిల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సేలెంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు అందజేశారు. ఫేస్‌బుక్, 'ఎక్స్' తదితర సోషల్ మీడియా వేదికల్లో కె. కవితను ఉద్దేశించి అభ్యంతరకరమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలను ప్రచురించి ప్రచారం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా నాయకురాలి గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించిన వ్యక్తిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. సోషల్ మీడియా పోస్టులకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు, యూఆర్ఎల్‌లు, ఖాతా వివరాలు తదితర ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరచడంతో పాటు, అవసరమైతే సంబంధిత ఎలక్ట్రానిక్ పరికరాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించాలని పోలీసులను విజ్ఞప్తి చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పోలీస్ శాఖలో పనిచేస్తున్నందున, ఈ వ్యవహారంపై శాఖాపరమైన విచారణ కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే సర్వీస్ నిబంధనల ప్రకారం కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిరవేణి స్వప్న, బొంకూరి సుభాష్, దేవానంది లక్ష్మయ్య, సీహెచ్. హనుమాన్లు, కలువల రవీందర్, కలువల తిరుపతి, పొన్నాల ప్రవీణ్, నెత్తెట్ల రాజ్‌కుమార్, భూమయ్య, పోసాని కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన

● బెజ్జంకి ఎస్సై తిరుపతి



**బెజ్జంకి, సెప్టెంబర్ 2(ప్రజావాణి) :** సైబర్ జాగృతి దివస్ సందర్భంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు, అధ్యాపకులకు సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 1930 హెల్ప్‌లైన్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, కేవైసీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, డీప్‌ఫేక్ ఫ్రాడ్, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ తదితర సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లకుస్పందించవద్దని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎస్సై తిరుపతి, సైబర్ బృందం హెడ్ కానిస్టేబుల్ కిరణ్, నాంపల్లి శ్రీనివాస్, కానిస్టేబుల్స్ రవి, వాసిం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ

● మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణ్‌రావు పటేల్




**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో.కుబీర్, ఆగస్టు 2:--** కుబీర్ మండలం పార్డి-బి గ్రామానికి చెందిన వారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలను ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణ్‌రావు పటేల్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోవడం తీవ్ర విషాదకరమని, ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామంలో బాధిత కుటుంబాల పరిస్థితిని నాయకులు అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్డి-బి గ్రామ సర్పంచ్ పర్వీన్, కాంగ్రెస్ పార్టీ కుబీర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు షేక్ బషీర్, కాంగ్రెస్ నాయకులు మక్సూద్ ఖాన్, శంకర్ చంద్ర, రవి, ఓం ప్రకాష్, మోహన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి

● పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసిన అభిమాని.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 02** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాని ఓ నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలో నివాసముంటున్న పేద కుటుంబానికి ఓ అజ్ఞాత అభిమాని తన వంతు సహాయంగా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్, మాజీ ఎంపీటీసీల జిల్లా ఫోరం అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్‌లను ఆహ్వానించి వారి చేతుల మీదుగా సరుకులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, నిరుపేద కుటుంబాలకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పటికీ ప్రజల్లో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పవన్ కల్యాణ్ ప్రజాసేవలో ముందుకు సాగారని అన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన ఆయన సేవా స్ఫూర్తి అభిమానులకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు గుండం రవి, నజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు 'సాంకేతిక' సాయం.. రైతన్నకు డిజిటల్ ధీమా!

■ కేసముద్రం రైతు వేదికలో 'ఆత్మ' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.
■ అట్టహాసంగా 'నానో టెక్నాలజీ, ఎఫ్ఎఫ్ఎస్ యాప్' ప్రదర్శన.
■ పంట నమోదు చేసుకోకపోతే మార్కెటింగ్ కష్టమే.. జిల్లా వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ రావు.




**కేసముద్రం, సెప్టెంబర్ 02, ప్రజావాణి.** చేతిలో స్మార్ట్‌ఫోన్.. తెరపై ఆధునిక వ్యవసాయ దృశ్యాలు.. ఆసక్తిగా తిలకిస్తున్న వందలాది మంది రైతన్నలు! సాంప్రదాయ సాగు నుంచి సాంకేతిక సాగు వైపు మహబూబాబాద్ జిల్లా రైతాంగం అడుగులు వేస్తోంది. మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని ఏటీఎంఏ -- బిటిటి కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రైతుల్లో సరికొత్త ఉత్తేజాన్ని నింపింది. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను ఒడిసిపట్టుకుంటూనే, ప్రభుత్వ నిబంధనలను ఎలా పాటించాలో రైతులకు అధికారులు కళ్ళకు కట్టినట్లు వివరించారు.

**డిజిటల్ స్క్రీన్‌పై.. ఆధునిక పాఠాలు!**

ఎప్పుడూ ఒకే రకమైన ఉపన్యాసాలు కాకుండా, ఈ సదస్సులో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతులకు డిజిటల్ పద్ధతిలో అవగాహన కల్పించడం అందరినీ ఆకట్టుకుంది.

**నానో విప్లవం:**

బస్తాల కొద్దీ రసాయనిక ఎరువులు మోసే భారాన్ని తగ్గించేలా నానో యూరియా -- నానో డిఏపి వినియోగంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే నానో టెక్నాలజీని రైతులు అందిపుచ్చుకోవాలని అధికారులు సూచించారు.

**ఎరువుల లభ్యతపై పారదర్శకత:**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ ( ఎఫ్ఎఫ్ఎస్ఏపిపి) పనితీరును రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. దీనివల్ల ఎరువుల కొరత లేకుండా, డీలర్ల వద్ద లభ్యతను సులభంగా తెలుసుకోవచ్చని వివరించారు.

**ప్రకృతి సేద్యం - ప్రత్యామ్నాయ పంటలు:**

భూసారాన్ని రక్షించే ప్రకృతి వ్యవసాయం, అధిక లాభాలనిచ్చే ఆయిల్ ఫామ్ సాగు, నూనె గింజల పంటల ప్రాధాన్యతను హార్టికల్చర్ అధికారి శాంతి ప్రియదర్శిని వివరించారు.

**నీటి సంరక్షణకు ప్రాధాన్యత:**

(విబి - జి - ఆర్ఎఎం- జి )పథకం ద్వారా పొలాల్లో సేద్యపు నీటి కుంటల నిర్మాణం, తక్కువ నీటితో పండే పశుగ్రాసాల సాగుపై మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, వెటర్నరీ డాక్టర్ విజయ్ కుమార్ రైతులకు విలువైన సలహాలు ఇచ్చారు.

**ఆన్‌లైన్‌లో పంట నమోదు కాకుంటే.. భవిష్యత్తు శూన్యమే!**

ఈ సదస్సులో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాస్ రావు చేసిన ప్రసంగం రైతులకు అత్యంత కీలకమైన సందేశాన్ని ఇచ్చింది. ప్రస్తుత వానకాలం 2026 సీజన్ లో ప్రతి ఒక్క రైతు తమ పంట వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి రెవెన్యూ గ్రామంలో వాలంటీర్లు, సర్వేయర్ల ద్వారా డిజిటల్ పంటల సర్వే ముమ్మరంగా సాగుతోంది. రైతులు ఏ పంట వేశారనే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవడం వారి బాధ్యత. ఒకవేళ ఏ రైతు అయినా నిర్లక్ష్యంగా ఉండి పంట నమోదు చేయించుకోకపోతే.. రేపు పంట చేతికొచ్చిన తర్వాత ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి వీలుండదు. ఈ విషయాన్ని రైతులు గమనించి అధికారులకు సహకరించాలి అని ఆయన గట్టిగా హెచ్చరించారు. రైతులకు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు. శ్రీనివాస్, రాజీవ్ లోచన్, సాయి చరణ్, శ్రీకాంత్, లావణ్యలతో పాటు ఆత్మ కమిటీ సభ్యులు, స్థానిక ఎరువుల డీలర్లు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లాభసాటి వ్యవసాయం వైపు పయనిస్తామని సదస్సుకు హాజరైన రైతులు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

## పత్తిలో అంతర పంటల సాగుతో ప్రయోజనాలు

● సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన



**మంథని నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 02 ప్రజావాణి:** పత్తి పంటలో అంతర పంటల సాగు, సమగ్ర సస్యరక్షణ (ఐ పి ఎం) పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో పద్ధతి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏ డి ఏ) శ్రీమతి అంజని మిశ్రా మాట్లాడుతూ పత్తిలో అంతర పంటలు సాగు చేయడం వల్ల నేల వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు పంటల వైవిధ్యం పెరుగుతుందని తెలిపారు. అంతర పంటల ద్వారా చీడపీడల ఉధృతిని తగ్గించవచ్చని, తద్వారా రైతులకు సాగు ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారి డా. నవ్య మాట్లాడుతూ పత్తిలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా చీడపీడలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. పంటను క్రమం తప్పకుండా పరిశీలించి పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించాలని సూచించారు. పసుపు జిగురు అట్టలు, ఫెరోమోన్ ట్రాప్స్ వినియోగంతో పాటు జీవ నియంత్రణ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను సరైన మోతాదులో వినియోగించాలని రైతులకు సూచించారు. కేవీకే శాస్త్రవేత్త వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ ఈ ఓ లు), రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పత్తిలో చీడపీడల నివారణ, అంతర పంటల సాగు, ఐపిఎం పద్ధతులపై రైతులకు ప్రాయోగికంగా అవగాహన కల్పించారు.
శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించడం ద్వారా పత్తి దిగుబడిని పెంచడంతో పాటు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చని వ్యవసాయ అధికారులు సూచించారు.

## డిజిటల్ భూ రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

● నవంబర్ నాటికి తొలి విడత సర్వే పూర్తి చేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ




**మంథని నియోజకవర్గ ప్రతినిధి(కాటారం) సెప్టెంబర్ 2 ప్రజావాణి:** జిల్లాలో కొనసాగుతున్న డిజిటల్ భూ పునఃసర్వే పనులను వేగవంతం చేసి, తొలి విడత సర్వేను నవంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో కొనసాగుతున్న డిజిటల్ భూ రీ-సర్వే పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిని పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలను సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారిను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నోటీసుల జారీ ప్రక్రియ, క్షేత్రస్థాయిలో సర్వే బృందాల పనితీరును పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సర్వే నిర్వహణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జిల్లాలోని 70 గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ భూ పునఃసర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని, పనుల వేగాన్ని మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో రీ-సర్వే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వే బృందాల సంఖ్యను పెంచడంతో పాటు రోవర్ పరికరాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో 97 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఉన్నారని, వారందరూ రీ-సర్వేలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అయితే 54 మంది సర్వేయర్లు విధులకు హాజరు కావడం లేదని ఏడీ కుసుమ కుమారి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వారికి కౌన్సెలింగ్ నిర్వహించి విధులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. కౌన్సెలింగ్ అనంతరం కూడా విధులకు హాజరుకాని వారిపై ప్రభుత్వ ఆదేశాల ఉల్లంఘనగా పరిగణించి లైసెన్సుల రద్దుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే డిజిటల్ భూ రీ-సర్వే ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. సర్వే సమయంలో రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలు, రికార్డులను అందుబాటులో ఉంచి సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సర్వే సిబ్బంది, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు

● వైఎస్ఆర్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి.. జంగయ్యగౌడ్:



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 02 (ప్రజావాణి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం వైయస్సార్ పోకల్ కార్ హరినారాయణజి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చెరువుకట్ట పైన ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజల కోసం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక గొప్ప ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ 108 వైద్య సేవలు రైతుల కోసం ఉచిత విద్యుత్ రుణమాఫీ విద్యార్థుల కోసంఫీజు రియంబర్స్మెంట్ మహిళా సంఘాలకు పావులా వడ్డీకి రుణాలు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడి గుండెల్లో గూడుకట్టుకున్న గొప్ప ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలనే పేరు మార్చి అమలు చేస్తున్నారు తప్ప కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలు ఏమీ లేవు అని అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖ ర్ రెడ్డి పాలనలో ముఖ్యంగా పేద విద్యార్థులకు ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు మంజూరు అయ్యేవి నేటి ప్ర భుత్వాలు ఫీజు రియంబర్స్మెంట్ డ బ్బులు చెల్లింపు ప్రతి ఏడాది సక్రమంగా చెల్లించక పోవ డంతో ప్రవేట్ కాలేజీల యాజమాన్యాలు ఫీజు డబ్బులు కట్టాలని విద్యార్థులను నానా ఇబ్బం దులకు గురి చేస్తూ పేద విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు అన్నారు ఈనాడు ప్రతిపేద విద్యార్థి ఆనాడు వైయస్సార్ గారి పాలన గురించి గుర్తు చేసుకుంటున్నారని ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రవేట్ కాలేజీలలో చదువుకునే పేద విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు వెంటనే కాలేజ్ యజమాన్యాలకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం వైయస్సార్ పంది జయరాజ్, జోగు శ్రీకాంత్, మైనార్టీ నాయకుడు మహమ్మద్ అష్రఫ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో అక్టోబర్ 07న దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలు

- విజయవంతం చెయ్యాలని కాషాపోగు జాన్ పిలుపు
- దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం
- దళిత జర్నలిస్టుల ఫోరం సంగారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక
- అధ్యక్షుడిగా రామని అశోక్ ప్రధాన కార్యదర్శిగా నవీన్ ఎన్నిక





**మన సమగ్ర ప్రజావాణి ( సంగారెడ్డి) సెప్టెంబర్ 02 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాషాపోగు జాన్ అన్నారు. దళిత జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, కౌంటర్ కేసులతో వేధింపులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాషాపోగు జాన్, రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా రామని అశోక్, ప్రధాన కార్యదర్శిగా నవీన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దశరథ్, రాజేందర్, తలారి నర్సింలు, సంజీవ్, మోహన్; కార్యదర్శులుగా ముక్కగల్ల యాదన్న, కందుకూరి క్రిష్ణ, రాహుల్ కుమార్, రాజు, గౌతమ్; కోశాధికారిగా సంపత్‌ను ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వరిగుంతం శంకర్, దాసు, దానమ్మొళ్ల క్రిష్ణ, బమైసగళ్ల బుచ్చయ్య, సలహాదారులుగా ఎం. కిషన్ రావు, రాజు, కార్యవర్గ సభ్యులుగా మాణిక్యం, పోచయ్య, పరమేసుల క్రిష, రాములు నియమితులయ్యారు. మనూర్ మండలం అతిమెల్ పాఠశాలలో దళిత జర్నలిస్టు రాములుపై జరిగిన దాడిని నాయకులు ఖండించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, దాడికి గురైన జర్నలిస్టులపై కౌంటర్ కేసులతో వేధింపులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టులకు అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం, ఇళ్ల స్థలాలు, ఉచిత బస్సు పాస్‌లు, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. నూతన జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ మాట్లాడుతూ.. జిల్లాలోని దళిత జర్నలిస్టులను సమన్వయం చేసుకుని వారి హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు. అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేపడతామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, జర్నలిస్టులపై దాడులు, వేధింపులు, కౌంటర్ కేసులకు అడ్డుకట్ట పడే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, సీనియర్ జర్నలిస్టులు విలాస్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ -02 ప్రజావాణి:** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులతో పాటు సివిల్, స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లతో కలిసి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మే వరకు పునర్నిర్మాణ పనులు పూర్తయ్యేలా అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి నెలా పూర్తి చేయాల్సిన పనులకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలు, టైమ్‌లైన్ రూపొందించుకొని, వాటి ప్రకారం పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దేవాలయ నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దేవాలయ నిర్మాణంలో నాణ్యమైన కృష్ణ శిలలను తెప్పించి అవసరమైన కార్వింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాతి పనులను వేగవంతం చేసేందుకు ముగ్గురు కాంట్రాక్టర్లతో పనులు కొనసాగించాలని, సివిల్ నిర్మాణ పనులను కూడా సమాంతరంగా వేగవంతం చేయాలని సూచించారు. పురాతన నిర్మాణాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ నాణ్యత, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పనిని పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులు, కాంట్రాక్టర్లు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ రమేష్, పీఆర్ ఈఈ విద్యాసాగర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, దేవాలయ ఈఓ మహేష్, సివిల్, స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 500 బ్యాగులు పంపిణీ

- విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- ఏ ఏ పీ సి చైర్మన్ మామిడి తిరుపతమ్మ ఆకాంక్ష





**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి సెప్టెంబర్ 2** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని నేలకొండపల్లి గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థిని విద్యార్థులకు 500 స్కూల్ బ్యాగులు రావడం జరిగింది, ఆ స్కూల్ బ్యాగులు సమగ్ర శిక్ష నిధుల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ బ్యాగులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మామిడి తిరుపతమ్మ విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది, ఈ సందర్భంగా ఏపిపిసి చైర్మన్ మామిడి తిరుపతమ్మ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థుల కోసం , వారి ఉన్నతమైన చదువుల కోసం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ ఉన్నది అని అన్నారు, అలాగే త్వరలో జూనియర్ కాలేజీలలో కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆమె అన్నారు, అలాగే విద్యార్థిని విద్యార్థులు మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, బాగా చదువుకోవాలని, మంచి ఉన్నతమైన స్థానానికి మీరు ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు ఊరికి మంచి పేరు తేవాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మామిడి తిరుపతమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ లింగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డిల్లీ జంతర్ మంతర్ లో మహాధర్నా..

- సెప్టెంబర్ 7న గిరిజనుల హక్కులపై మహాధర్నా..
- గిరిజన వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలి.
- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**కొత్తగూడెం/మన ప్రజావాణి (2 సెప్టెంబర్ 26):** కేంద్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్షత చూపుతూ, అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయకుండా ఆదివాసీ గిరిజనులను వారి భూముల నుంచి వెళ్లగొట్టే కుట్రలకు పాల్పడుతోందని ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కమిటీ సభ్యులు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. బుధవారం రోజు కొత్తగూడెంలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ నాయక్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా గిరిజనులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై తగిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గిరిజనులకు భూమిపై హక్కులు కల్పించాలని, గిరిజనులను వారి సాగుభూముల నుంచి తొలగించే చర్యలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు పోడు సాగుదారులకు హక్కు పత్రాలు అందించాలని కోరారు. దేశంలో గిరిజన నిరుద్యోగం రోజు రోజుకూ పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ సంస్థల్లో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదని భూక్యా వీరభద్రం విమర్శించారు. గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, భూమి తదితర మౌలిక సమస్యలను పరిష్కరించడంతో పాటు గిరిజనుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ఈ సమస్యలపై దేశవ్యాప్తంగా గిరిజనులను ఐక్యం చేసి పోరాటాన్ని ఉధృతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 7న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో గిరిజనుల భూ సమస్యలు, అటవీ హక్కుల చట్టం అమలు, నిరుద్యోగం, విద్య, వైద్యం తదితర సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయనున్నట్లు తెలిపారు. సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు వాంకుడోత్ అమర్ సింగ్, కున్సోత్ షణ్ముఖ నాయక్, రాములు, హేమ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన బిసి డెవలప్ మెంట్ అధికారి ణి జ్యోతి కి కలెక్టర్ అభినందనలు

- నూతన బాధ్యతల్లో సమర్థవంతంగా గుర్తింపు పొందాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా బిసి డెవలప్ మెంట్ అధికారినిగా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన జి జ్యోతి బుధవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ దివాకర ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను కలెక్టర్కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా సేవలను జిల్లాలో అందించాలని ఆయన ఆకాంక్షించారు.

# కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలసిన రవీందర్ యాదవ్

- విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సందర్బంగా కలిసిన యువనేత



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్02(మన సమగ్ర ప్రజావాణి):-**విదేశీ పర్యటనను విజయవంతం గా ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్‌కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.కేటీఆర్‌తో కలసిన సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలను ఆయనకు వివరించినట్లు తెలిపారు.వచ్చే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత దూకుడుగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా పని చేయాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు.

# మద్దూర్ మండల ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం





**మద్దూరు సెప్టెంబర్2, ప్రజా వాణి,** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అండర్ 17 అండర్ 14 బాలికల క్రీడలు ప్రారంభించారు.ఈ సందర్భంగా మద్దూరు మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ ఎంఈఓ వరదరాజు లు లు మాట్లాడుతూ ఉత్తమమైన ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో కూడా ఉత్తమమైన ప్రతిభను కనపరిచి మద్దూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడా కార్లను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే ముఖ్య అతిథులుగా మద్దూరు సర్పంచ్ దామెర మల్లేశం మద్దూరు క్రీడాకారులకు మద్దూరు పుట్టినిల్లు అని గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని కేవలం ఒక క్రీడాకారుడు మాత్రమే తాను గెలిచినా కూడా మొదటగా ఓడిన క్రీడాకారుల్ని ముందుగా పలకరించి స్పోర్ట్స్ మాన్ స్పిరిట్ ని చూపిస్తాడని వారు తెలిపారు. ఈ ఎస్ జి ఎఫ్ పోటీలకు తన వంతుగా 5000 వేల రూపాయలు పోటీల ఖర్చు నిర్వహణకు ఇచ్చారూ. అలాగే మరుమాముల సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ మాట్లాడుతూ గెలుపు ఓటమిలో సమానంగా తీసుకోవాలని వారు తెలిపారూ.అలాగే జిల్లా స్థాయికి వెళ్లే అండర్ 14 బాలబాలికలకు నా వంతు సహాయంగా టీ షర్ట్ లను స్పాన్సర్ చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సర్వర్ సార్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కోటా నరేందర్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్జీఎఫ్ సెక్రటరీ ఇంతియాజ్ హుస్సేన్, రఫత్ ఉమర్, కొండయ్య, స్రవంతి దామెర ప్రేమ్ కుమార్ దితర టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం నూతన ఎంఈవోగా భాస్కర్

- బాధ్యతలు స్వీకరించిన నూతన విద్యాధికారి..
- స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 2 (ప్రజావాణి):**రామచంద్రాపురం మండల నూతన మండల విద్యాధికారిగా (ఎంఈవో) భాస్కర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన రాములు నుంచి భాస్కర్ బాధ్యతలు చేపట్టారు.గతంలో తెల్లాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించిన భాస్కర్‌కు మండల విద్యాధికారిగా బాధ్యతలు రావడంతో మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) సిబ్బంది, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈవో భాస్కర్ మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో విద్యాభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది సమన్వయంతో మండలంలో విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, భాష్యం, విశాలి, ఎలిన్ రాణి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ధనలక్ష్మి, సీఆర్పీలు వెంకటయ్య, సురేష్, ఎంఆర్‌సీ సిబ్బంది సుజాత, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిరాజుపల్లిలో కోతుల వీరంగం..

- భయంతో వణుకుతున్న ప్రజలు
- కోతుల దాడిలో యువకుడికి తీవ్ర గాయాలు
- వారం రోజుల్లో పలువురిపై దాడులు..
- పిల్లలను సైతం వెంటాడుతున్న కోతులు
- మున్సిపల్, అటవీ శాఖ అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల డిమాండ్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 02, ప్రజావాణి:**మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజుపల్లిలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రంగా మారుతోంది. కోతుల భయంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్న పరిస్థితి నెలకొంది. బుధవారం అంబటి శ్రావణ్‌పై కోతులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గత వారం రోజులుగా వార్డులో పలువురిపై కోతులు దాడి చేసి గాయపరిచినట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా పనుల నిమిత్తం రహదారుల వెంట వెళ్లే ప్రజలను, చిన్నారులను కోతులు వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల పరిసరాల్లోకి చొరబడుతూ నిత్యావసర వస్తువులను ఎత్తుకెళ్లడం, ప్రజలపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

కోతుల సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు తగిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోతుల నివారణకు చర్యలు చేపడుతున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సమస్యకు పరిష్కారం కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు.కోతుల దాడుల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టి కోతుల బెడదను నియంత్రించాలని, ప్రజలకు భద్రత కల్పించేలా శాశ్వత పరిష్కారం చూపాలని కూచిరాజుపల్లి వార్డు ప్రజలు కోరుతున్నారు.

## సర్పంచ్ నే పక్కన పెట్టారా?

- సర్పంచ్ కు పనిచేసే స్వేచ్ఛ లేకపోతే పదవిలో ఎందుకు ఉండాలి?
- జిల్లా నేతల జోక్యం అధికారుల సహాయ నిరాకరణ
- కార్యదర్శి పాత్రపై ప్రశ్నలు!
- పిల్లిగుండ్ల తండా సర్పంచ్ బానోత్ రమేష్ సంచలన ఆరోపణలు
- అవసరమైతే రాజీనామాకు సిద్ధం
- బానోత్ రమేష్,సర్పంచ్ పిలిగుండ్ల తండ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 02(ప్రజా వాణి )**గ్రామ ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌గా తన అధికారిక బాధ్యతలను నిర్వర్తిస్తూ గ్రామపంచాయతీ పరిపాలనను ముందుకు తీసుకెళ్లాల్సిన తనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కురవి మండలం,పిల్లిగుండ్ల తండా సర్పంచ్ బానోత్ రమేష్ ఆరోపించారు.ఒకవైపు సొంత పార్టీకి చెందిన జిల్లా స్థాయి నాయకుడి జోక్యంతో స్థానిక నాయకుల మధ్య సమన్వయం దెబ్బతింటోందని, మరోవైపు ఉపాధి హామీ విభాగానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ వాంకుడోత్ వీరన్న మరికొందరు సర్పంచ్ అధికారిక హోదాను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరిస్తూ సహకారం నిలిపివేస్తున్నారని ఆయన ఆరోపించారు.మరోవైపు గ్రామపంచాయతీ పరిపాలనలో భాగస్వామ్యమైన సిబ్బందితో సమన్వయం చేసి పని చేయించాల్సిన పంచాయతీ కార్యదర్శి పాత్రపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. సిబ్బంది వ్యవహారంపై కార్యదర్శి తగిన పర్యవేక్షణ చేస్తున్నారా, లేక వారి చర్యలకు వత్తాసు పలుకుతున్నారా? సర్పంచ్ అధికారిక ఆదేశాలను కూడా పక్కన పెడుతున్నారా అనే సందేహాలు తనకు కలుగుతున్నాయని తెలిపారు.ప్రజలు తనకు సర్పంచ్‌గా బాధ్యత అప్పగించారు. ఆ బాధ్యతను నిర్వర్తించే స్వేచ్ఛ కూడా లేకపోతే ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి? పదవి కోసం రాజీపడటం నా స్వభావం కాదు. ప్రజల కోసం పనిచేయలేని పరిస్థితి కొనసాగితే సర్పంచ్ పదవికి రాజీనామా చేయడానికైనా సిద్ధమే అని స్పష్టం చేశారు.ఈ మూడు అంశాలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజా ప్రయోజనాల విషయంలో ఎలాంటి ఒత్తిడికీ తలొగ్గకుండా తన బాధ్యతను నిబంధనల ప్రకారం కొనసాగిస్తానని తెలిపారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కుంభం...

- 40 లక్షలతో డ్రైన్-10 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం.
- 10 లక్షలతో మహిళా శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన.





**సెప్టెంబర్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మల్లేపల్లి గ్రామంలో బుధవారం రోజున స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.40 లక్షల నిధులతో నిర్మించిన డ్రైన్ , రూ.10 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు పనులు పూర్తి కావడంతో వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అదే విధంగా రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న మహిళా శక్తి భవన నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ , ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందు కు కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భీమా నాయక్ , పిఏసిఎస్ చైర్మన్ గరిసె రవి , స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపి రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ , ఉప సర్పంచ్ మలుగ మాధవి--వెంకటేష్ , పిఏసిఎస్ వైస్ చైర్మన్ , డైరెక్టర్లు , ఇతర ప్రజాప్రతి నిధులు , సీనియర్ నాయకులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- “బీ సైబర్ వైజ్” అవగాహన పోస్టర్ ఆవిష్కరణ
- నకిలీ లింకులు, క్యూ ఆర్ కోడ్‌లు, ఆన్‌లైన్ విరాళాలపై జాగ్రత్త అవసరం: ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సెప్టెంబర్ 2:**
రాబోయే గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా“BE CYBER WISE -- Lord Ganesha Teaches Usμμ పేరుతో రూపొందించిన సైబర్ అవగాహన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సమయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరే అవకాశం ఉన్నందున, సైబర్ నేరగాళ్లు కూడా ఇదే అవకాశాన్ని ఆసరాగా చేసుకుని వివిధ రకాల ఆన్‌లైన్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓటీపీ, పిన్, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, నకిలీ వెబ్‌సైట్లను వినియోగించడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

మండపాల వద్ద ప్రత్యేక అవగాహన

గణేష్ ఉత్సవాల సందర్భంగా సైబర్ నేరాల నివారణకు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల వద్ద, కళాశాలలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాలు




నిర్వహించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని జరిగే ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గణేష్ ఉత్సవాల సమయంలో సోషల్ మీడియాలో వచ్చే విరాళాల అభ్యర్థనలు, నకిలీ QR కోడ్‌లు, ఫేక్ అకౌంట్లు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆన్‌లైన్ ఆఫర్లు వంటి వాటి



విషయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. డబ్బులు పంపించే ముందు సంబంధిత వ్యక్తులు, సంస్థల వివరాలను నిర్ధారించుకోవాలని తెలిపారు.

మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్

సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

“అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ.. ఆలోచించి క్లిక్ చేయండి.. సురక్షితంగా ఉండండి” అనే సందేశాన్ని గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, సైబర్ క్రైమ్ ఎస్ఐ ముత్యం, ఎస్ఐ శ్రావణితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 420 హామీలకు మొదటి ముద్దాయి దుద్దిళ్ల శ్రీధర్: పుట్ట మధూకర్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 02 ప్రజావాణి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. హామీల అమలుపై కేసులు నమోదు చేయాల్సి వస్తే మొదటి ముద్దాయి మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబేనని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల హామీలను అమలు చేయలేదని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో 420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన, బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులు గడిచినా ఒక్కొక్కటిగా హామీలను విస్మరిస్తున్నారని విమర్శించారు.

“మానిఫెస్టో రాసింది మంథని ఎమ్మెల్యేనా?”

దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గొప్పగా మానిఫెస్టో రూపొందించారని చెప్పుకున్నారని, ఇప్పుడు అదే మానిఫెస్టోను మరిచిపోయారని పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నించే వారిపై పోలీసు కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. మంథని ప్రజలు పలుమార్లు దుద్దిళ్ల కుటుంబాన్ని గెలిపించినప్పటికీ నియోజకవర్గానికి ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు.ప్రతి మహిళకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, పెన్షన్ల పెంపు, రైతుభరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, ధాన్యానికి బోనస్, గృహజ్యోతి వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల్లో ఎన్ని పూర్తిగా అమలు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన తండ్రి ఆశయాల కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెబుతారని, అయితే ఆ ఆశయాలు ఏమిటో ప్రజలకు వివరించాలని పుట్ట మధూకర్ అన్నారు. సొంత గ్రామం ధన్వాడ ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించడంపై దృష్టి పెట్టాలని, బెంచీలు, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టించడం తండ్రి ఆశయమా అని ప్రశ్నించారు.









రోడ్ల విస్తరణపై విమర్శలు

మంథని పట్టణంలో రోడ్ల విస్తరణ పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పుట్ట మధూకర్ ఆరోపించారు. కూల్చివేతల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో న్యాయం చేస్తున్నారని, పరిహారం విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులను ఉపయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన మానిఫెస్టోను ప్రజల ముందుంచి హామీల అమలుపై ప్రశ్నిస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసిన తర్వాతే ఓట్లు అడగాలని, నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని దుద్దిళ్ల శ్రీధర్‌బాబును పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు.

“అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారు” : జక్కు శ్రీహర్షిణి రాకేష్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదన్నారు.ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి పథకం మినహా మిగతా హామీల అమలు విషయంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పేదల ఇళ్ల కూల్చివేతలు, రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానాలు తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదన్నారు.

ఐటీ మంత్రిగా ఉన్నప్పటికీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో శ్రీధర్‌బాబు విఫలమయ్యారని విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీలను ఇంటింటికీ తీసుకెళ్లి ఓట్లు అడిగిన నేతలు ఇప్పుడు అదే హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పూర్తిగా అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని జక్కు శ్రీహర్షిణి రాకేష్ స్పష్టం చేశారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం...

- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**సెప్టెంబర్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
దివంగత నేత , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు వైయస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణ విద్యానగర్ ఏరియాలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలు , రైతులు , బడుగు , బల హీన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేసిన ప్రజా నాయకుడని కొని యాడారు. ముఖ్యమంత్రి గా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని , ఆరోగ్యం , విద్య , వ్యవ సాయం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసు కొచ్చేందుకు



వైఎస్సార్ నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వారికి అండగా నిలవడమే వైఎస్సార్ రాజకీయ జీవితానికి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు , ప్రజా సంక్షేమ పాలన స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగు తోందన్నారు. వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గాన్ని కొనసాగిస్తూ పేదలు , రైతులు , సామాన్య ప్రజల



సంక్షేమానికి కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. వైయస్సార్ అందించిన సంక్షేమాన్ని నేడు తెలంగాణ రాష్ట్రం లో ప్రజాపాలన ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు , కౌన్సిలర్లు , సీనియర్ నాయకులు ప్రజా ప్రతి నిధులు , వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి
తెలుగు డైలీ



# పోటీ ప్రపంచంలో గెలుపు, భవిష్యత్తుకు విజయ వారధి

● ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్







**భద్రాచలం/మన ప్రజావాణి (02 సెప్టెంబర్ 26):** ప్రాథమిక స్థాయిలో నైపుణ్యాలను పెంచేందుకు ప్రవేశపెట్టిన ఉద్దీపకం-1, ఉద్దీపకం-2, ఉద్దీపకం-3 పుస్తకాలను రూపొందించంగా గిరిజన చిన్నారుల విద్యాభివృద్ధి మెరుగుపడి అనుకున్న దానికంటే ఎక్కువగానే సత్ఫలితాలు సాధించామని, తాజాగా విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా వారధి అనే పుస్తకాన్ని రూపొందించి, పోటీ ప్రపంచంలో విజయం సాధించి వారి భవిష్యత్తును విజయతీరాలకు వెళ్లే విధంగా రూపొందించింది, వారధి పుస్తకమని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం రోజు బీఈడీ కళాశాలలో గిరిజన సంక్షేమ శాఖ ప్రైమరీ పాఠశాలల్లో విద్యా బోధన చేస్తున్న ఇంగ్లీష్, గణితం సబ్జెక్ట్ టీచర్ల వారధి పుస్తకంపై నిర్వహించిన ఒకరోజు శిక్షణలో ఆయన పాల్గొన్నారు. శిక్షణ ప్రారంభానికి ముందు చదువుల మాత సరస్వతి చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు అలాగే పదోతరగతి అనంతరం పాలిటెక్నిక్, గురుకులం, ఆర్మీ, పోలీస్, ఆర్ఆర్బీ పోటీ పరీక్షల్లో నెగ్గేలా గిరిజన విద్యార్థుల కోసం వారధి పుస్తకం తయారు చేశారు. వేసవి సెలవుల్లో ఐదుగురు ఉపాధ్యాయులు కసరత్తు చేసి ఇంగ్లీష్, రీజనింగ్, లాజికల్, అర్థమెటిక్ తదితర అంశాలతో పుస్తకాన్ని రూపొందించామని ఆయన అన్నారు. ఓఎంఆర్ షీట్ తరహాలో ప్రాక్టికల్ టెస్టులను సైతం అందుబాటులో ఉంచామని, ఉమ్మడి జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో ప్రైమరీ విద్యార్థులతో పాటు పదవ తరగతి పిల్లలకు కూడా వారధి పుస్తకంపై వారంలో మూడు క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు సబ్జెక్ట్ టీచర్లు గిరిజన పిల్లలను మీ పిల్లల వలె భావించి, ఉద్దీపకం వర్క్ బుక్ ఒకటి, రెండు, మూడు లోని అంశాలు ఏ విధంగా బోధించారో వారధి పుస్తకంలోని కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన ప్రతి అంశం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, అందుకు హెచ్ఎం ప్రత్యేక బాధ్యత తీసుకొని వచ్చే సోమవారం నుండి క్లాసులు నిర్వహించాలని ఆయన అన్నారు.

హెచ్ఎంలు ఆశ్రమ పాఠశాలల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

వర్షాలు కురుస్తున్నందున ఆశ్రమం పాఠశాలలో చదివే పిల్లల ఆరోగ్య స్థితిగతులపై సంబంధిత హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, ముఖ్యంగా పాఠశాలల్లో మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారం అందించాలని పిఓ తెలిపారు. ఆశ్రమ పాఠశాలలపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు సందర్శించినప్పుడు వారు అడిగిన ప్రతి అంశాన్ని నిస్సందేహంగా సమాధానాలు చెప్పాలని, ముఖ్యంగా మెనూ నిత్యవసర సరుకుల స్టాక్ పై వారి దృష్టి ఉంటుందని ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి టీచర్లను సర్దుబాటు చేస్తామని, పిల్లలకు ఇబ్బందులు కలగకుండా పాఠశాలల్లో మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే వెంటనే చేయించుకోవాలని ఆయన హెచ్ఎంలకు సూచించారు. అనంతరం అందరి సమక్షంలో వారదీపుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం వారధి పుస్తకం రూపకర్త చేసిన పిఓను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏసిఎంఓలు రమేష్, రాములు, ఏటీడీవో చంద్రమోహన్, డిఈ విజయ్ కుమార్, జిసిడిఓఅలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్ట్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ అయుబ్ కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట పట్టణ కేంద్ర పరిధికి చెందిన మహమ్మద్ అయుబ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్, మెదక్ జిల్లా డీసీసీ కార్యదర్శి జూకంటి రాజా గౌడ్, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు,తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి పద్మా రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు అయితే పరంజ్యోతి,చిలివేరి రాం రెడ్డి,కొండాపురం వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ముత్యం రెడ్డి వర్ధంతి సందర్భంగా జూనియర్ కళాశాలలో బ్యాగులు పంపిణీ చేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి.





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేసిన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి, ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్,వెంకట్ రెడ్డి, రాజాగౌడ్,వివిధ గ్రామ సర్పంచ్ లు,జిల్లా కాంగ్రెస్ నాయకులు,వివిధ ఎఎంసి ఛైర్మెన్ లు, వివిధ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు,ఎఎంసి డైరెక్టర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, సినియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలు...

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భువనగిరిలో భారీ ధర్నా.
- 420 ఫీట్ల భారీ బ్యానర్ ప్రదర్శన.
- భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి.
- హాజరైన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ జెడ్పీ చైర్మన్.





**సెప్టెంబర్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** సమస్యలపై పోరాటం ప్రజల పక్షాన బీఆర్ఎస్ భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి పట్టణ గాంధీ పార్క్ వద్ద నుండి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు , అమలు కాని హామీలు , ప్రజలను మోసం చేసిన తీరును నిరసిస్తూ బుధ వారం రోజు భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వ హించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి , టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి , మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డిలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని , ప్రజా సమస్యలను పరిష్క రించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని శేఖర్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాల పై నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణ మే అమలు చేయాలని , ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి , సందీప్ రెడ్డిలు కలిసి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు , మండల పట్టణ అధ్యక్షులు , బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మహిళ సోదరీమణులు , కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ బార్ అండ్ రెస్టారెంట్‌లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగం!

- కమర్షియల్ సిలిండర్లకు మంగళం..
- అధికారుల తనిఖీలు ఎక్కడ?
- బుక్ చేసుకుంటే సామాన్యులకు 41 రోజుల వరకు ఎదురుచూపులే!





**మంథని నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 2 ప్రజావాణి:** మంథని పట్టణంలోని కృష్ణ బార్ అండ్ రెస్టారెంట్‌లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. వాణిజ్య అవసరాల కోసం తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాల్సి ఉండగా, రెస్టారెంట్‌లో గృహ అవసరాలకు కేటాయించిన సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇళ్లలో వంట కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య సంస్థలు ఉపయోగిస్తే నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అయితే మంథనిలోని సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఈ వ్యవహారంపై తనిఖీలు నిర్వహించకపోవడంపై ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు. మరోవైపు సామాన్య వినియోగదారులు గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్న తర్వాత రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి బుక్ చేసుకున్న సిలిండర్ రావడానికి 41 రోజుల వరకు సమయం పడుతోందని వినియోగదారులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వాణిజ్య సంస్థల్లో డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం జరుగుతుందనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, సామాన్య వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయంపై బీజేపీ దాడి హేయమైన చర్య...

● భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**సెప్టెంబర్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** భువనగిరి ఎమ్మెల్యే కార్యాలయంపై నిన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బుధ వారం రోజు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మా కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య..ఇది రాజకీయం కాదు.. ప్రజాస్వామ్యంపై దాడి” అని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు చేయాలని, ప్రత్యర్థులపై నిర్మాణాత్మక విమర్శలు చేయాలి తప్ప దాడులు , హింసకు పాల్పడటం ప్రజాస్వామ్య సంస్కృతి కాదన్నారు. మారణాయుధాలతో ఎమ్మెల్యే కార్యాలయంపై దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయ మన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా వేదిక అని , భువనగిరిలో ఇలాంటి దాడుల సంస్కృతి గతంలో ఎన్నడూ లేదన్నారు.

**బీజేపీపై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు...**

ఢిల్లీ నుంచి అమిత్ షా డైరెక్షన్‌లో బండి సంజయ్ బీజేపీ నాయకులు గుండా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు.

ఇన్ని రోజులు మేము సంయమనం పాటించాం.. మా ఓపికను బలహీ నతగా భావించొద్దు. హద్దులు దాటితే ప్రజా స్వామ్య పద్ధతుల్లోనే గట్టిగా సమాధానం చెబుతాం” అని హెచ్చరించారు. ఇటీవల నల్గొండలో మంత్రి ఇంటిపై జరిగిన దాడిని కూడా ప్రస్తావిస్తూ , బీజేపీ హింసాత్మక రాజ కీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. “చెప్పేది రాముడి పేరు..చేసేది రావణకాండ” అన్న రీతిలో బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. నిన్నటి ఘటన అనంతరం కాంగ్రెస్ నాయకులు , కార్య కర్తలు సంయమనం పాటించారని , నేడు మా కార్యాలయాన్ని గో పంచకంతో శుద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హింసకు ఎప్పటికీ తలొగ్గ దని స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు...**

బీఆర్ఎస్‌పై కూడా ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. “తెలంగాణలో 1000 రోజుల దగా” అంటూ బీఆర్ఎస్ మరో కొత్త రాజకీయ నాటకానికి తెరతీసిందని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధాలు , అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని , ప్రజా సమస్య లపై చర్చించకుండా రాజకీయ నాటకాలు చేయడం సరికాదన్నారు. కేసీఆర్ ఒక్కరోజు కూడా అసెంబ్లీకి హాజరు కాకుండా ప్రజా సమస్యలకు దూరంగా ఉండటం సరికాదని విమర్శించారు. ప్రజల కోసం పని చేయని కేసీఆర్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

“అబద్ధాలకు అడ్రస్ అంటేనే బీఆర్ఎస్” అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రజా స్వామ్యంలో నిర్మాణాత్మక విమర్శలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని , అయితే హింస , దాడులు , బెదిరింపులను మాత్రం సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి, గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , పట్టణ కౌన్సిలర్లు , పిఎసిఎస్ చైర్మన్లు , డైరెక్టర్స్ , పట్టణ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు , కో-ఆప్షన్ సభ్యులు , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు , డీసీసీ కమిటీ సభ్యులు , కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకులు , యువజన కాంగ్రెస్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్‌పేట్ మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలి

● ఆర్టీసీ అధికారులకు సర్పంచ్ పల్లె మాధవి,నారాయణ వినతి.



**కమాన్‌పూర్,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 2** పెద్దపల్లి నుంచి గోదావరిఖని వైపు వెళ్లే టీజీఎస్ఆర్టీసీ బస్సును కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట్ గ్రామం మీదుగా నడపాలని కోరుతూ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి,నారాయణ ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పెంచికల్‌పేట్ గ్రామం నుంచి ప్రతిరోజూ పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాలకు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. గ్రామం మీదుగా సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రయాణ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెద్దపల్లి, గోదావరిఖని మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సును పెంచికల్‌పేట్ మీదుగా నడిపించాలని కోరారు. గ్రామ ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ పల్లె మాధవి నారాయణ విజ్ఞప్తి చేశారు.

# గరిడేపల్లి కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**గరిడేపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS) ఆధ్వర్యంలో గరిడేపల్లి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి గొట్టం సంజీవరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన గ్రామ కమిటీని ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్‌రావు నాయకత్వంలో, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర కమిటీ సూచనల మేరకు జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్, జిల్లా గౌరవ సలహాదారు యలగందుల వెంకటేశ్వర్లు, జిల్లా సలహాదారు ఖమ్మంపాటి రేణుబాబు ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్, జిల్లా వృత్తిదారుల కన్వీనర్ కాసుల లింగయ్య, కో-కన్వీనర్లు మాసంపల్లి సైదులు, ఖమ్మపాటి మధుసూదన్, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి గొట్టం సంజీవరావు, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి సలిగంటి వీరేంద్ర, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య పాల్గొన్నారు. నూతన గ్రామ కమిటీ:గౌరవ అధ్యక్షులుగా కొలిపాక లింగయ్య, గ్రామ అధ్యక్షులుగా కుక్కునూరి సైదులు, ఉపాధ్యక్షులుగా కొలిపాక మట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక సురేష్, కోశాధికారిగా కుక్కునూరి గౌతమ్, ప్రచార కార్యదర్శిగా కుక్కునూరి నవీన్ ఎన్నికయ్యారు. సహాయక కార్యదర్శులుగా సలిగంటి వెంకటేశ్వర్లు, అర్రూరి నరేందర్, మొగిలిచర్ల కృష్ణ, నిమ్మనగోటి శ్రీనివాస్లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధికి, కుమ్మర వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

గురువారం,
సెప్టెంబర్ 03, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు దినపత్రిక



# తాగడానికి మంచి నీళ్లు ఇవ్వండి

● ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 02(ప్రజా వాణి )** గార్ల పట్టణ ప్రజలకు తాగడానికి మంచి నీళ్లు లేక నానా తంటాలు పడుతున్నారు. అధికారులు మంచినీటి సమస్య పరిష్కరించకపోవడంతో బుధవారం గార్ల పట్టణ ప్రజలు,మహిళలు ఖాళీ బిందెలతో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామసభ వద్ద మహిళలు,సిపిఎం నాయకులు బైటాయించి ఆందోళన చేపట్టారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ ప్రసంగిస్తూ,మండల అధికారులు మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.మంచినీటి సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు,ఎం. నాగమణి,ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా విచారణకు హాజరు కావాలి

**చెన్నారావుపేట సెప్టెంబర్ 02 ప్రజావాణి** మండల పరిధిలో ఎన్నికల సంఘం నుంచి నోటీసులు అందుకున్న ఓటర్లు తమ విచారణ తేదీన తప్పనిసరిగా హాజరు కావాలని (ఇఆర్ఓ) (ఏ ఈఆర్ఓ) ఒక ప్రకటనలో తెలిపారు. నోటీసులు పొందినవారు విచారణ అధికారుల ఎదుట హాజరయ్యే సమయంలో విద్యఅర్హత ధృవీకరణ పత్రం, కుల ధృవీ కరణ పత్రం, నివాస ధృవికరణ పత్రం, ఎస్ఎస్ సి, డిగ్రీ మెమోలలో ఏదో ఒకటి తీసుకురావాలని ఆధార్ కార్డు తప్పకుండా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. విచారణ జరిగే తేదీ సమయం మరియు వేదిక వివరాలను సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ)లు ఓటర్లకు నేరుగా తెలియజేస్తారని అధికారులు పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని విచారణకు హాజరుకావాలని కోరారు.

# సీనియర్ జర్నలిస్ట్ తాళ్ళ సురేందర్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ జక్కా అశోక్



**చెన్నారావుపేట సెప్టెంబర్ 02 ప్రజావాణి** జర్నలిజం రంగానికి, సమాజానికి తాళ్ళ సురేందర్ రెడ్డి అందించిన సేవలు మరవరానివని మాజీ ఎంపీపీ జక్కా అశోక్, గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ కొనియాడారు. పాపయ్యపేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తాళ్ళ సురేందర్ రెడ్డి మంగళవారం రాత్రి ఆకస్మికంగా కన్నుమూశారు. విషయం తెలుసుకున్న నాయకులు ఆయన నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సురేందర్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుండేవారని, ఆయన అకాల మరణం మండల పత్రికారంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మొర్రి కట్టయ్య, ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డు మెంబర్లు మరపల వీరాస్వామి, బండి రమేష్, మరాఠి కట్టయ్య, గుర్రం రవి, తిమ్మరాయిని పహాడ్ సర్పంచ్ రమేష్, బుడిగే నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్సెట్టిపేట లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**ప్రజావాణి న్యూస్ లక్సెట్టిపేట సెప్టెంబర్ 2** :-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం లక్సెట్టిపేట లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్రాంతిభవనం ఆవరణలో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పేషంట్లకి పండ్లు, బ్రెడ్డు ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ డా.. రాజ్ కిరణ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారంలో జనసేన ముందుంటుందని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసే ప్రజల కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సంపత్, మహేష్ ,రక్షిత్ వర్మ ,దినేష్ వర్మ, చింతల రంజిత్, రాకేష్, పిట్టల నరేష్, సాయి ,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ఎలక్ట్రానిక్స్ & మొబైల్ యూనియన్ అధ్యక్షునిగా ఎస్. పురేందర్ గౌడ్





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**వనపర్తి పట్టణంలో మంగళవారం వనపర్తి ఎలక్ట్రానిక్స్ & మొబైల్ యూనియన్ ఎన్నికల ఐక్యంగా, ప్రశాంతంగా జరిగాయి.సి. కరుణాకర్ మరియు సభ్యులు ఆర్కే రవి ఆధ్వర్యంలో వనపర్తి ఎలక్ట్రానిక్స్ & మొబైల్ యూనియన్ అధ్యక్షునిగా ఎస్. పురేందర్ గౌడ్ ఏకగ్రీవ నియమించారు.ఈ సమావేశంలో కె.ఎన్. నరసింహ,వి.యుగంధర్,వి స్వామి రమేష్ తో పాటు యూనియన్ సభ్యులందరూ పాల్గొని,ఎలక్ట్రానిక్ & మొబైల్ యూనియన్ సభ్యులందరి ఏకగ్రీవ మద్దతుతో ఎస్. పురేందర్ గౌడ్ ని వనపర్తి ఎలక్ట్రానిక్స్ & మొబైల్ యూనియన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులు పురేందర్ గౌడ్ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, పదవిని, పదవిలాగా భావించకుండా, బాధ్యతగా భావించి,యూనియన్ అభివృద్ధి తోపాటు, సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. అతి త్వరలోనే తన కార్యవర్గాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు.

# పెద్దదగడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

● మార్పుకు తొలి అడుగు ఇక్కడి నుంచే.. కొల్లాపూర్‌లో ప్రభంజనం ఖాయం
● 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామన్నారు.. 1000 రోజులు దాటినా ఒక్క హామీకి దిక్కులేదు



**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 2**చిన్నంబావి: మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత గ్రామంలోనే కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామంలో అధికార కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రెండో వార్డు సభ్యులు కంచి జ్ఞానేశ్వరి--కరుణాకర్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రాముడు, పురేందర్, రమేష్, మునీశ్వర్, వెంకటేష్‌గౌడ్, సుల్తాన్, శివశంకర్ తదితరులు.

**సొంత గ్రామంలోనే తిరుగుబాటు.. ఇదే మార్పుకు సంకేతం**
ఈ సందర్భంగా బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి జూపల్లి సొంత గ్రామంలోనే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరడం ప్రజల్లో వస్తున్న మార్పునకు నిదర్శనమన్నారు.మార్పుకు తొలి అడుగు మంత్రి జూపల్లి సొంత గ్రామం పెద్దదగడ నుంచే పడింది. ఇది ఆరంభం మాత్రమే. రాబోయే రోజుల్లో కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇంకా పెద్ద ఎత్తున మార్పు చూస్తారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను నిశితంగా గమనిస్తున్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని అన్నారు.
ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పారని, ఇప్పుడు వెయ్యి రోజులు దాటుతున్నా ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు చెప్పే పరిస్థితి లేదని విమర్శించారు.

**"100 రోజుల్లో ఆదర్శ గ్రామం చేస్తామన్నారు.. 1000 రోజులు అయినా పట్టించుకోలేదు"**
మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల సమయంలో పెద్దదగడ గ్రామానికి ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. సీసీ రోడ్లు, పక్కా ఇళ్లు, ఆలయ నిర్మాణం, బ్యాంకు, రైతు వేదికతో పాటు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మంత్రి హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు."ఎన్నికల ముందు మాటలు కోటలు దాటాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామం వైపు చూడటానికే తీరిక లేకుండా పోయింది. 100 రోజుల్లో చేస్తామన్న పనులకు 1000 రోజులు గడిచినా దిక్కులేదు. ఇదేనా ప్రజలకు ఇచ్చే గౌరవం?" అని ప్రశ్నించారు.

**"మంత్రి గారూ.. రాజీనామా చేసి రండి"**
మంత్రి జూపల్లి కృష్ణారావుకు బీరం హర్షవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు.
"ప్రజాభిప్రాయంపై మీకు అంత నమ్మకం ఉంటే రాజీనామా చేసి ప్రజల ముందుకు రండి. మీతో పాటు హర్షవర్ధన్‌రెడ్డి కూడా ప్రజల ముందే ఉంటారు. ప్రజలు ఎవరిని కోరుకుంటున్నారో తేల్చుకుందాం. ప్రజల తీర్పును గౌరవించే ధైర్యం మీకుందా?" అని నిలదీశారు.ప్రజలను ఎక్కువ కాలం మోసం చేయలేరని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా వాస్తవాలను కప్పిపుచ్చలేరని అన్నారు.

**కరెంట్ ఎక్కడ? సాగునీరు ఎక్కడ? రైతుల గోడు వినరా?**
కాంగ్రెస్‌ప్రభుత్వంలో గ్రామల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా మారిందని బీరం హర్షవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు.
"బీఆర్ఎస్‌ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు విద్యుత్ విషయంలో ఇబ్బందులు లేకుండా చూశాం. వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, వైర్లు అందించి రైతులకు అండగా నిలిచాం. ఇప్పుడు రైతులు కరెంట్ కోసంఎదురుచూస్తున్నారు. సాగునీరు లేక పంటలు వేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. రైతు కన్నీరు ప్రభుత్వానికి కనిపించడం లేదా?" అని ప్రశ్నించారు.
చిన్నంబావి మండలం వరి ధాన్యం ఉత్పత్తిలో కీలక ప్రాంతమని, అలాంటి ప్రాంతంలో రైతులు సాగునీరు, విద్యుత్ కోసం ఇబ్బందులు పడటం ప్రభుత్వవైఫల్యానికి నిదర్శనమన్నారు.

**ఆరు గ్యారంటీలు.. 420 హామీలు.. అమలైంది ఏది?**
కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, వందలాది హామీలపై బీరం హర్షవర్ధన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.
ఆరు గ్యారంటీలు, 420 హామీలంటూ ప్రజల ముందుకు వచ్చారు. ఇప్పుడు ఒక్కో హామీని ప్రజలుఅడుగుతున్నారు. మూడేళ్ల దాటుతున్నా ఏ రంగంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విజయం సాధించింది? రైతులు సంతోషంగా ఉన్నారా? మహిళలు సంతోషంగా ఉన్నారా? యువతకు ఉద్యోగాలు వచ్చాయా? గ్రామాలు అభివృద్ధి చెందాయా? ముందు వీటికి సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

**అక్రమ కేసులతో బీఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టలేరు**
ప్రభుత్వాన్ని ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.
"ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు.. ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపితే బెదిరింపులు.. ఇదేనా ప్రజాపాలన? బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే చూస్తూ ఊరుకోం. ఎవరెవరు వేధిస్తున్నారో అన్నింటినీ గుర్తుపెట్టుకుంటాం. సమయం వచ్చినప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు.

**"అబద్ధపు ప్రచారాలు ఆపండి"**
బీఆర్ఎస్ కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని హర్షవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు.
ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలకు తెలుసు. తప్పుడు ప్రచారం చేసేవాళ్లను ప్రజలు నమ్మే రోజులు పోయాయి. బీఆర్ఎస్ కార్యక్రమం విజయవంతమైతే ఓర్వలేక ఏదో ఒక ప్రచారం చేయడం కాంగ్రెస్‌కు అలవాటైంది. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. నేడు మీరు చేస్తున్న ప్రచారానికి రేపు ప్రజలే సమాధానం చెబుతారు" అన్నారు.

**పెద్దదగడలో మొదలైన మార్పు.. కొల్లాపూర్‌లో ప్రభంజనం**
పెద్దదగడ నుంచి ప్రారంభమైన రాజకీయ మార్పు రాబోయే రోజుల్లో కొల్లాపూర్ నియోజకవర్గమంతా విస్తరిస్తుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలకు హర్షవర్ధన్‌రెడ్డి స్వాగతం పలుకుతూ.. "గతాన్ని మర్చిపోయి అందరం ఒక్కటై గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం. పెద్దదగడ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాడతాం. రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. పెద్దదగడ నుంచి ప్రారంభమైన ఈ మార్పు కొల్లాపూర్‌లో కొత్త రాజకీయ అధ్యాయానికి నాంది అవుతుంది!" అని అన్నారు.
బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి, రైతులు, గ్రామీణ ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్దదగడ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోతేలో ఘనంగా ఎస్ఎస్‌సీ ప్రతిభా పురస్కారాల ప్రదానం

■ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు
■ విద్యార్థులకు చిరంజీవులు స్ఫూర్తిగా నిలవాలి: సర్పంచ్ రమేష్‌రెడ్డి
■ పాఠశాల అభివృద్ధికి చిరంజీవుల సహకారం అభినందనీయం: హెచ్ఎం గణేష్





**అర్వపల్లి టౌన్ సెప్టెంబర్ 02(మన సమగ్ర ప్రజావాణి)**వేల్పూర్ మండలం మోతే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సీ-2026లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బుధవారం ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. మోతే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ చిరంజీవులు ఈ పురస్కారాలను అందజేశారు.ఎస్ఎస్‌సీ-2026లో పాఠశాలలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థినుల్లో పటేర్ శృతికకు మొదటి బహుమతిగా రూ.15,000 నగదు పురస్కారాన్ని అందజేశారు. భీమ జ్యోష్న, కలేరి విద్యలకు రెండో బహుమతిగా ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. అదేవిధంగా పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ సాధించిన విజయ్, వర్షిని, కీర్తనలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ.. గత ఆరు, ఏడు సంవత్సరాలుగా మోతే పాఠశాలలో ఎస్ఎస్‌సీలో మొదటి, రెండో స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.25,000 వరకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు, వారిని మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ ఎవరి సొత్తు కాదని, పేద, ధనిక అనే తేడా ప్రతిభకు ఉండదని అన్నారు. కష్టపడి చదివితే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంతో అధ్యయనం చేయాలని సూచించారు. పట్టుదలతో చదివినప్పుడే నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని తెలిపారు. తాను చిన్నతనం నుంచే పేదరికాన్ని ఎదుర్కొంటూ, విద్యపై ఉన్న మమకారంతో కష్టపడి చదివి ఐఏఎస్‌గా ఎదిగానని విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు.మోతే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంతో కష్టపడి పనిచేసే ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు వారి సేవలను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు.సర్పంచ్ దొల్ల రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిరంజీవులను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య గణేష్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తూ, నిరంతరం విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న చిరంజీవులు వంటి వ్యక్తి ఉన్న గ్రామంలో పనిచేయడం తన అదృష్టమని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరంజ్యోతి, మండల విద్యాధికారి రేణుక, విడిసి స్పీకర్ కల్లా రాజేందర్, వీడీ కమ్మరి భూదేవి, నర్సారెడ్డి, ఉపాధ్యాయులు మహేందర్, శ్రావంతి, కవిత, సురేష్‌కుమార్, సీవీ నరసింహారావు, వెంకట్ నర్సయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శేఖర్, గంగామణి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాధవనగర్ లో బాట వివాదం: నక్షలో లేని రోడ్డుకు నిధులెలా మంజూరయ్యాయి?

● ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి
● ఆర్టీఐ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి డిమాండ్



**చెన్నారావుపేట సెప్టెంబర్ 02 ప్రజావాణి** ఒకప్పుడు ప్రభుత్వ నిధులతో ఉపాధి హామీ పనులు చేపట్టిన రోడ్డు.. ఇప్పుడు ఉన్నట్టుండి అధికారుల రికార్డుల్లో మాయమైంది.చెన్నారావుపేట మండలం లోని,ఎల్లయ్యగూడెం--మాధవనగర్ నుంచి,తిమ్మరాయినిపహాడ్--శాంతినగర్ వరకు ఉన్న వ్యవసాయ దారిపై అధికారులు చెప్తున్న సమాధానాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి విమర్శించారు.?ఈ దారి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో నుంచి జిల్లా పరిషత్ అధికారుల వరకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించగా.. "ప్రస్తుత మ్యాప్ (నక్షలో దారి కనిపించడం లేదు, అందుకే పనులు చేయలేం" అని అధికారులు చేతులెత్తేయడంపై ఆయన మండిపడ్డారు.ఈ దారి నక్షలోనే లేకపోతే, గతంలో ఉపాధి హామీ కింద 100 రోజుల పనులు ఏ ప్రాతిపదికన మంజూరు చేశారు?పనులకు సంబంధించిన వర్క్ ఎస్టిమేట్, టెక్నికల్ సాంక్షన్, పరిపాలనా అనుమతి పత్రాలు ఎక్కడ ఉన్నాయి?ప్రభుత్వ రికార్డుల్లో ఈ మార్గం ఏ సర్వే నంబర్ల పరిధిలోకి వస్తుందో స్పష్టత ఏది?ఈ రోడ్డుపై ఎన్ని రోజులు పని జరిగింది? ఎంతమంది కూలీలకు ఎంత మొత్తం చెల్లించారు?జంగిల్ క్లియరెన్స్ పనులు ఏ వర్క్ కోడ్ కింద, ఎవరి అనుమతితో నిర్వహించారు?ఇది ప్రైవేట్ దారి అయితే ప్రభుత్వ నిధులు ఎందుకు ఖర్చు చేశారు? ప్రభుత్వ దారే అయితే ఇప్పుడు "నక్షలో లేదు" అని ఎలా అంటారు?గతంలో పట్టా భూముల పరిశీలన, భూ సర్వేలకు వచ్చిన అధికారులు ఏ రికార్డులను ఆధారంగా చేసుకుని ఇక్కడికి వచ్చారు??ఈ ప్రశ్నలన్నింటికీ మండల, జిల్లా అధికారులు తక్షణమే సమాధానం చెప్పాలని కాట కుమారస్వామి డిమాండ్ చేశారు. ప్రజాధనం అక్రమార్కుల పాలు కాకుండా చూడటానికి జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణకు ఆదేశించాలని కోరారు.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

గురువారం, సెప్టెంబర్ 03, 2026




# రైడ్‌లో పట్టుబడేది మహిళేనా?

● చీకటి వ్యాపారం వెనుక అసలు చేతులు ఎవరివి?



**మన ప్రజావాణి ప్రతినిధి, జవహర్‌నగర్:** పోలీసుల దాడిలో కొందరు మహిళలు పట్టుబడటం, మరుసటి రోజు "వ్యభిచార గృహంపై పోలీసుల దాడి" అంటూ వార్తలు రావడం సాధారణంగా కనిపించే దృశ్యమే. అయితే, ఆ రైడ్‌తో కథ ముగుస్తుందా? లేక అక్కడి నుంచే అసలు ప్రశ్నలు మొదలవుతాయా? అనే చర్చ ఇప్పుడు సమాజంలో అవసరమవుతోంది.

రైడ్‌లో కనిపించిన మహిళల వెనుక ఎన్నో జీవిత కథలు ఉండవచ్చు. ఆ మహిళ అక్కడికి ఎలా వచ్చింది? ఉద్యోగం పేరుతో మోసపోయిందా? ఆర్థిక ఇబ్బందులు నెట్టాయా? ఎవరైనా బలవంతం చేశారా? మానవ అక్రమ రవాణా లేదా దళారీ వ్యవస్థకు బలైందా? అనే అంశాలను కూడా దర్యాప్తులో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**మహిళనే ఎందుకు లక్ష్యంగా చూస్తున్నాం?**

ఒక మహిళ పోలీసుల చేతికి చిక్కిన వెంటనే ఆమె ఫొటో, పేరు, వ్యక్తిగత వివరాలపై ఆసక్తి చూపడం వల్ల ఆమెకు జీవితాంతం సామాజిక ముద్ర పడే ప్రమాదం ఉంది. కుటుంబం, పిల్లలు, ఉద్యోగం, వివాహం, సామాజిక సంబంధాలపై దీని ప్రభావం పడవచ్చు.

నేరంలో ఆమె పాత్ర ఏమిటి? ఆమె బాధితురాలా? లేక వ్యవస్థలో భాగస్వామ్యమా? అనే విషయాలను చట్టపరమైన దర్యాప్తు తేల్చాల్సి ఉండగా, ముందుగానే సామాజిక తీర్పు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నది ప్రశ్న.

**అసలు లాభపడేది ఎవరు?**

ఇలాంటి చీకటి వ్యవస్థలో మహిళలు మాత్రమే ఉన్నారని చెప్పడం సరిపోదు.

కస్టమర్లు ఎవరు? దళారులు ఎవరు? మధ్యవర్తులు ఎవరు? డబ్బు ఎక్కడికి వెళ్తోంది? ఆన్‌లైన్ నెట్‌వర్కులు ఎలా పనిచేస్తున్నాయి? మహిళలను ఈ వ్యవస్థలోకి తీసుకువచ్చే గొలుసు ఎక్కడ మొదలవుతోంది? అనే ప్రశ్నలకు సమాధానాలు వెలికితీయాలి.

ఒక మహిళను పట్టుకోవడం కంటే, ఆమెను ఈ వ్యవస్థలోకి తీసుకువచ్చిన నెట్‌వర్క్‌ను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవడం మరింత కీలకమని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**పేదరికం నుంచి సంపద వరకు.. పరిస్థితులు ఒక్కటేనా?**

పేద కుటుంబానికి చెందిన మహిళ ఇలాంటి కేసులో చిక్కుకుంటే సామాజిక అవమానం మరింత తీవ్రంగా ఉండవచ్చు. అదే సమయంలో ఆర్థికంగా బలమైన కుటుంబాలకు న్యాయ సహాయం, పరిచయాలు, వనరులు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది.

చట్టం ముందు అందరూ సమానమే అయినప్పటికీ, చట్టపరమైన పోరాటాన్ని ఎదుర్కొనే సామర్థ్యం అందరికీ సమానంగా ఉందా? అనే ప్రశ్నను సమాజం పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అయితే కులం, ఆర్థిక స్థితి లేదా కుటుంబ నేపథ్యం ఆధారంగా ఎవరినీ ముందుగానే నిందించకుండా, ఆధారాలతోనే వాస్తవాలను వెలికితీయడం జర్నలిజం మరియు దర్యాప్తు సంస్థల బాధ్యత.

**మీడియా కూడా ఆలోచించాల్సిన సమయం**

పోలీసుల రైడ్.. కెమెరాలు.. మహిళల ముఖాలు.. సంచలనాత్మక శీర్షికలు.. ఇంతటితో వార్త ముగిస్తే సరిపోతుందా?

ఆమె పిల్లల భవిష్యత్తు ఏమిటి?

ఆమె పునరావాసానికి ఎలాంటి సహాయం అందుతోంది?

ఆమె బాధితురాలైతే రక్షణ ఎక్కడ?

ఆమెకు గౌరవప్రదమైన మరో జీవితం కల్పించేందుకు సమాజం ఏం చేస్తోంది?

మహిళ వ్యక్తిగత గౌరవం, గోప్యత, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మీడియా బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ చేయాల్సిన అవసరం ఉంది.

**అసలు నేర వ్యవస్థపై దృష్టి పెట్టాలి**

మోసం, బలవంతం, దళారీ వ్యవస్థ లేదా మానవ అక్రమ రవాణా ఉన్నట్లయితే, కేవలం ఘటనాస్థలంలో కనిపించిన వారితోనే దర్యాప్తు ముగించకుండా, దాని వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను గుర్తించడం అత్యవసరం.

మహిళలను ఎవరు తీసుకువచ్చారు? ఎవరు డబ్బు సంపాదిస్తున్నారు? కస్టమర్ల పాత్ర ఏమిటి? మధ్యవర్తులు ఎవరు? అనే ప్రశ్నలకు సమాధానాలు దొరికినప్పుడే ఈ చీకటి వ్యవస్థపై సమర్థవంతమైన చర్యలు సాధ్యమవుతాయి.

**తల్లిదండ్రుల పాత్ర కీలకం**

పిల్లలతో చిన్నప్పటి నుంచే స్నేహపూర్వకంగా మాట్లాడాలి. ఉద్యోగం, ప్రేమ, ఆన్‌లైన్ పరిచయాల పేరుతో జరిగే మోసాలపై అవగాహన కల్పించాలి. ఏదైనా సమస్య ఎదురైతే కుటుంబాన్ని ఆశ్రయించవచ్చనే నమ్మకాన్ని కల్పించాలి.

"నీ వల్ల మా పరువు పోయింది" అనే మాటకు బదులుగా

"నీకు ఏం జరిగింది? మేమున్నాం" అనే భరోసా ఇవ్వడం ఎన్నో జీవితాలను కాపాడగలదు.

**చివరికి ప్రశ్న ఇదే..**

ఒక మహిళ పట్టుబడింది --- అది వార్త.

కానీ ఆమె వెనుక ఉన్న పేదరికం?

ఆమెను మోసం చేసిన వ్యక్తులు?

ఆమెను ఉపయోగించిన దళారీ వ్యవస్థ?

ఆ వ్యవస్థకు వచ్చే కస్టమర్లు?

దాని వెనుక ఉన్న ఆర్థిక నెట్‌వర్క్?

ఇవన్నీ కూడా సమాజం ప్రశ్నించాల్సిన అంశాలే.

అందుకే ప్రశ్నను మార్చాల్సిన సమయం వచ్చింది.

"ఆమె ఎందుకు ఆ దారిలోకి వెళ్లింది?" అనే ప్రశ్నతో పాటు

"ఆమెను ఆ దారిలోకి నెట్టిన పరిస్థితులు ఏమిటి?"

"ఆమెపై లాభపడినవారు ఎవరు?"

"ఆమె బయటకు రావడానికి మనం ఏ సహాయం అందిస్తున్నాం?"

అనే ప్రశ్నలకు కూడా సమాధానాలు వెతకాలి.

రైడ్లు జరుగుతూనే ఉండవచ్చు.. శీర్షికలు మారుతూనే ఉండవచ్చు.. కానీ సమస్యకు మూల కారణాలను పరిష్కరించకపోతే చీకటి వ్యవస్థ కొనసాగుతూనే ఉంటుంది.

ప్రతి ఆడబిడ్డ ఆత్మగౌరవంతో జీవించేలా స్వయం సమృద్ధి, ఉపాధి, రక్షణ, పునరావాస అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజంపైనా ఉంది.

మన ప్రజావాణి వడ్లకొండ వెంకటేశ్వర్లు
సీనియర్ జర్నలిస్ట్, జవహర్‌నగర్

# కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై పోరుబాట బిఅర్ ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ర్యాలీ రాస్తారోకో




**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 02 (ప్రజావాణి న్యూస్):** ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వారం రోజుల పాటు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి అంబేద్కర్ చౌరస్తావరకు 420 అడుగుల కాంగ్రెస్ 420 హామీల ఫ్లెక్సీతో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నియోజకవర్గ బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలతో పెద్దఎత్తున కలిసి పాల్గొని ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేసిన మోసాలను ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అరాచకాలను ఎండగట్టారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో పాటు స్థానిక ఎమ్మెల్యే కారణంగా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులను వివరించి ప్రజాసమస్యలపై ప్ర భుత్వ వైఖరిని ప్రశ్నించారు ఈ అంశాలన్నింటినీ ప్రజలకు చేరవేసేలా ప్రసంగించారు ఈ కార్య క్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు మున్సిపాలిటీ అధ్యక్షులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# భవ్య-వైష్ణవి ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు...

● హత్య చేసి ఫేక్ సూసైడ్ లెటర్ సృష్టించారని ఆరోపిస్తున్న తల్లి తండ్రులు.!



**సెప్టెంబర్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో ఏడాదిన్నర క్రితం ఇద్దరు టెన్త్ విద్యార్థినులు ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం తెలిసిందే. అయితే , హాస్టల్ వార్డెన్ శైలజకు ఓ ఆటో డ్రైవరు తో అక్రమ సంబంధం ఉండగా ఆ విషయం భవ్య , వైష్ణవి అనే విద్యార్థినులకు విషయం తెలిసిపోవడంతో వారిని వేధించిన వార్డెన్ శైలజ.మా మేడం శైలజ మంచిది..ఆమెను ఒక్క మాట కూడా అనకండి అంటూ అనుమానపు సూసైడ్ లెటర్ ను సృష్టించారు. ఈ క్రమంలో ఆ ఇద్దరిని హత్య చేసి ఫేక్ సూసైడ్ లెటర్ సృష్టించారని ఆరోపిస్తున్న భవ్య వైష్ణవిల తల్లి తండ్రులు. మా పిల్లలు అంతా పిరికి వాళ్ళు కాదు..ఇదంతా వార్డెన్ చేసుంటుందని అను మానం వార్డెన్ పై కఠిన మైన చర్యలు తీసు కోవాలని మృతి చెందిన విద్యార్థుల తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు.

# వినియోగదారులపై ఈ కేవైసీ ఓటీపీల దెబ్బ...?

- అక్రమ వసూళ్లకు కేరాఫ్ గా మారిన కూసుమంచి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ...?
- నాలుగు సంవత్సరాల నుండి లేని కిరికిరి ఇప్పుడేంటో...!
- కూసుమంచి చుట్టూ ప్రదక్షిణలు బాధితులకు తప్పని ఇబ్బందులు...?
- తనిఖీలు శూన్యం.. జాడ లేని సివిల్ సప్లై అధికారులు...?
- డబ్బులు తీసుకోని వస్తే ఆన్లైన్ చేస్తామంటూ ఆదేశాలు...?
- నిన్న మొన్నటిదాకా గ్యాస్ కష్టాలు ఇప్పుడు ఓటీపీలు ఆన్లైన్లో వంతు..?







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పేదలు మధ్యతరగతి వర్గాలపై గ్యాస్ కంపెనీల ఏజెన్సీలు ఆన్లైన్ ఓటీపీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యవహారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండల కేంద్రంలో వెలుగు చూసింది. మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి సేకరించిన సమాచారం ప్రకారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామానికి చెందిన ఓ బాధితురాలు కూసుమంచి మండల కేంద్రానికి చెందిన ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ వద్ద గ్యాస్ ను వినియోగించుకుంటున్నారని తెలిసింది. రెక్కాడితే డొక్కాడని నిరుపేదలను ఆన్లైన్ ఓటీపీల పేరుతో సదరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సిబ్బంది అదనపు వసూళ్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోని సదరు బాధితులను కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విసుకు చెందిన బాధితులు కొందరు గ్యాస్ కార్యాలయంలోని కొందరిని సంప్రదించి మంతనాలు జరుపగా అక్షరాల 1200 రూపాయలు తీసుకోని రావాలంటూ చెప్పడంతో చేసేదేమీ లేక బాధితులు లబోదిబోమంటున్నారు. కాగా సదరు బాధితులు గత నాలుగు సంవత్సరాల నుండి కూసుమంచి ఇండియన్ గ్యాస్ వినియోగదారులుగా ఉన్నప్పటికీ ఈ కేవైసీ గడువు ముగిసింది అనే ప్రకటన రాగానే కొర్రీలు పెడుతున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మెరుగైన సేవలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ సంబంధిత సివిల్ సప్లై శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదని తనిఖీలు నిర్వహించడం లేదని పలువురు వినియోగదారులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలం దాకా గ్యాస్ విపరీతంగా కొరత ఏర్పడటంతో వినియోగదారులు ఉక్కిరి బిక్కిరి అయినా నేపథ్యం మరవకముందే ఆన్లైన్ ఓటీపీల పేరుతో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అక్రమ వసూళ్లకు పాల్పడడం పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సంచలనంగా మారింది. కాగా నిరుపేద కుటుంబం కనీసం గ్యాస్ కనెక్షన్ ను బదిలీ చేయమని వేడుకున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత సివిల్ సప్లై అధికారులు స్పందించి అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ చేసి తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

సివిల్ సప్లై అధికారుల వివరణ తో పాటు మరికొన్ని సమగ్ర వివరాలతో రేపటి కథనం...2 లో వేచి చూడండి...!

# పత్తి పంటలో అంతర పంటల సాగు, సమగ్ర సస్యరక్షణపై అవగాహన



**మన ప్రజావాణి.మంతని ప్రతినిది** మంతని మండలం ఉప్పట్ల గ్రామంలో పత్తి పంటలో అంతర పంటల సాగు మరియు సమగ్ర సస్యరక్షణ (IPM) పద్ధతులపై పద్ధతి ప్రదర్శన (Method Demonstration) నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు (ADA) శ్రీమతి అంజని మిశ్రా మాట్లాడుతూ పత్తి పంటలో అంతర పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, నేల వనరుల సమర్థ వినియోగం, పంటల వైవిధ్యం మరియు చీడపీడల ఉధృతిని తగ్గించడంలో అంతర పంటల పాత్ర గురించి రైతులకు వివరించారు.మండల వ్యవసాయ అధికారి డా. నవ్య మాట్లాడుతూ పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ (IPM) పద్ధతుల ప్రాధాన్యతను వివరించారు. పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ చీడపీడలను ప్రారంభ దశలోనే గుర్తించడం, పసుపు జిగురు అట్టలు, ఫెరోమోన్ ట్రాప్స్ వంటి పద్ధతులను వినియోగించడం, జీవ నియంత్రణ పద్ధతులను పాటించడం ద్వారా పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చని తెలిపారు. అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను సరైన మోతాదులో వినియోగించాలని రైతులకు సూచించారు.కేవీకే శాస్త్రవేత్త శ్రీ వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు (AEOలు) మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పత్తి పంటలో చీడపీడల నివారణ, అంతర పంటల సాగు మరియు సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన పొందారు.రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా పత్తి పంటలో దిగుబడి పెంచడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని అధికారులు సూచించారు.

# మార్నింగ్ వాక్-ప్రజల సమస్యలపై విప్ ఆరా...

- ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పరిశీలన.
- మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి.
- బాల్య వివాహాలు అరి కట్టాలని అవగాహన.





**సెప్టెంబర్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంత పురి గ్రామంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బుధవారం రోజు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్య టిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే , ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. లబ్ధిదారులకు సంబంధించిన బిల్లులు సక్రమంగా మంజూ రయ్యాయా..? పెండింగ్‌లో ఏమైనా ఉన్నాయా..? అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హు లైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదే శించారు. మంతపురి గ్రామంలో గతంలో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్ తొలగింపు సమస్య పరిష్కారం కావడంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమస్య పరిష్కారంతో ప్రజలకు , ముఖ్యంగా ఇళ్ల మధ్యలో విద్యుత్ లైన్ల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు తొలగి పోయాయని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్లు , డ్రైనేజీ , విద్యుత్ తదితర మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఇంకా ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి , ప్రాధాన్యత క్రమంలో పరిష్క రించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జంగాల కాలనీలో భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం తరపున చర్యలు తీసు కుంటామని చెప్పారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలపై కూడా ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండక ముందే బాలికలకు వివాహాలు చేయడం చట్టవిరుద్ధమని , తల్లి దండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఆడపిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని ప్రజలకు సూచించారు. బాలికలకు మంచి విద్య , భద్రతశ, భవిష్యత్ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు , సమాజంపై ఉందన్నారు. మార్నింగ్ వాక్ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను కలిసి డ్రైనేజీ , సీసీ రోడ్లు , విద్యుత్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను ఓపికగా విన్న ఎమ్మెల్యే , వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా మార్నింగ్ వాక్‌లను నిర్వ హిస్తున్నామని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు , ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య సూచించారు.

# పేదల పక్షపాతి.. రైతు బాంధవుడు వైఎస్సార్

● ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం



**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 02 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు డాకూరి వెంకటేశం మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని పేదలు, రైతులు, విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తూ రైతు బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. అలాగే పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించి ఆరోగ్య, విద్యా ప్రదాతగా గుర్తింపు పొందారని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల పక్షపాతిగా వైఎస్సార్ నిలిచారని పేర్కొన్నారు.వైఎస్సార్ చేపట్టిన పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆందోల్ నియోజకవర్గానికి సింగూర్ జలాలను అందించి సుమారు 40 వేల ఎకరాలను సస్యశ్యామలం చేసిన ఘనత వైఎస్సార్‌దే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు కోశికే రాజశేఖర్, హరికృష్ణ, రామకృష్ణ, పట్లోల్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు కోరబోయిన నాగరాజు నాని,,సునీల్, శరత్ బాబు, పిట్ల లక్ష్మణ్, కో-ఆప్షన్ మెంబర్ ప్రవీణ్, ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు, ఖలేద్, డాకూరి శ్రీనివాస్, బేగారి అనిల్, ఆకుల నందు, కొత్త శ్రీశైలం,గౌహేర్ అలీ,అబ్బాస్ అలీ,మురళి,బండల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మేచరాజుపల్లి లో ముత్యాలమ్మ ఘనంగా బోనాలు



**ప్రజావాణి,నెల్లికుదురు:**తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జగజ్జనని ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాల జాతర నిర్వహించారు.గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గ్రామస్తులంతా లోకపావనికి వైభవోపేతంగా బోనాలు చేస్తారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ఇతర రోగాల నుంచి అమ్మవారు కాపాడుతుందని అనాదిగా ఇక్కడి ముత్యాలమ్మ తల్లికి బోనాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొత్త మట్టి పటువులలో అమ్మవారికి బోన నైవేద్యం వండి పసుపు కుంకుమలతో అలంకరించి వేపాకు దండలు కట్టి డప్పు చెప్పులు డీజేల హోరులో శివశక్తుల పూనకాల మధ్య సామూహికంగా బోనాలను ఎత్తుకొని ముత్యాలమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వర్షాలు కురిసి వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామం చల్లగా ఉండాలని, ప్రజలు అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.కార్యక్రమంలో సర్పంచ్ తూర్పాటి శంకర్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి వెంకన్న గౌడ్ తో పాటు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు. బంధువులు మిత్రులు తరలిరావడంతో గ్రామం సందడిగా మారింది.

# రేగొండ మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ బోనాల జాతర



**రేగొండ మండల రిపోర్టర్,( మన ప్రజావాణి):-**రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను రేగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజు మండల కేంద్రంలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు.కుటుంబ సమేతంగా బోనం సమర్పించిన సర్పంచ్ ఈ సందర్భంగా రేగొండ గ్రామ సర్పంచ్ వానరాశి మౌనిక అంజి దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం చెల్లించారు. తమ పిల్లలతో కలిసి ఆలయానికి చేరుకున్న సర్పంచ్ దంపతులు, సంప్రదాయబద్ధంగా బోనం, పసుపు కుంకుమలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో చిన్నారులతో కలిసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామ అభివృద్ధితో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్న మౌనిక అంజి దంపతులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గుంటొజు రాజయ్యచారి, గుంటొజు కిషన్ చారి, గుంటొజు రాములు,గుంటొజు బుగ్లయ్య చారి, రమేష్ చారి, రవీంద్ర చారి, మరియు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమకారుడు డా. పిడమర్తి రవి కి రాష్టం లో కేబినెట్ హోదా కలిపించాలి.

- మాదిగ జే ఏ సి పెద్ద పెల్లి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి జే ఏ సి చైర్మన్ గా ఎన్నో లాటి దెబ్బలు అనేక కేసుల పాలైన అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారుడు మరియు తెలంగాణ రాష్టం లో మాదిగ జే ఏ సి స్థాపించి రాష్టం లో అత్యధిక కులమైన మాదిగలను ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం లో కీలక పాత్ర పోషించి మా మాదిగలకు అండదండగా ఉంటున్నటువంటి డా. పిడమర్తి రవి కి రాష్ట్ర కేబినెట్ హోదా కలిపించాలని రాబోవు రోజుల్లో మాదిగలు పిడమర్తి రవి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండేవిదంగా ఆలోచన చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు మాదిగ జే ఏ సి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ కోరారు.

# రేగొండలో ఘనంగా మహానేత వై.ఎస్.ఆర్ 17వ వర్ధంతి

- ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పున్నం రవి



**రేగొండ మండల రిపోర్టర్, ( మన ప్రజావాణి):-**రేగొండ, మండల కేంద్రంలో దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతిని రేగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నం రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పున్నం రవి మాట్లాడుతూ... పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వై.ఎస్.ఆర్ అని, రైతు, పేద, విద్యార్థి, మహిళల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, పావలా వడ్డీ, రైతు రుణమాఫీ వంటి పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటంచ ఆలయ చైర్మన్ ఎన్ఎస్ఆర్ అధినేత నాయిని సంపత్ రావు, సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

# మొద్దులగూడెంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



**దమ్మపేట,ప్రజావాణి న్యూస్ సెప్టెంబర్ 02 :**మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసమే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విలేకరుల సమావేశంలో సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

- అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కొనసాగిన.. కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలన!
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాం
- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు అమలు
- యువతకు ప్రాధాన్యత ఇస్తూ 70 వేలకు పైగా ఉద్యోగాల కల్పన
- రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన
- రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు
- విలేకరుల సమావేశంలో సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 2**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తోందని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె సంగారెడ్డిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాలనను పూర్తి చేసుకుందన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అందుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగుతోందన్నారు. మరో రెండేళ్లలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యత చేపట్టిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించారన్నారు. మహిళలను కోటేశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే కాకుండా మహిళలను బస్సులకు యజమానులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పెట్రోల్ బంకుల నిర్వహణ, పావలా వడ్డీ రుణాలు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ చీరలను మహిళలు ఎంతో సంతోషంగా స్వీకరిస్తున్నారని తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోటికి పైగా రేషన్ కార్డులు మంజూరు చేసి పేదలకు ఆహార భద్రత కల్పించిందని ఆమె తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యాయని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని నిరుపేదల కలను సాకారం చేస్తున్నామని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. పేద కుటుంబాలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు.విద్యారంగంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. వైద్య సహాయం కోసం గత ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ఎల్ఓసీ అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం ఎన్నికల హామీలుగా కాకుండా... బాధ్యతగా భావించి అమలు చేస్తోందని ఆమె అన్నారు. రానున్న రెండేళ్లలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆర్. కిరణ్ గౌడ్, సీనియర్ నాయకుడు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల పెట్రోల్ డీజిల్ సరఫరా ఒట్టి మాటేనా...!

- కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులు...?
- పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు...?
- పాలేరు నియోజకవర్గంలో వెక్కిరిస్తున్న పెట్రోల్ బంకులు...?
- వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న వైనం పట్టించుకోని యంత్రాంగాలు...?






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని ఓ మండల కేంద్రంలో పెట్రోల్ బంకుల నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. 24 గంటలు పెట్రోల్ డీజిల్ సరఫరా చేయాల్సిన నిర్వాహకులు స్టాకు ఉన్నప్పటికీ రాత్రి 10 దాటితే పెట్రోల్ డీజిల్ సరఫరా చేసేందుకు ఓ బంకు నిర్వాహకులు సిబ్బంది సతాయిస్తున్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు. కాగా ఆ మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులతో పాటు సమీపంలోని బంకుల్లో కనీస ప్రమాణాలు సౌకర్యాలు లేకపోయినప్పటికీ యధావిధిగా పెట్రోల్ డీజిల్ అందిస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారుల కు తెలిసినప్పటికీ పెద్దగా పట్టించుకోకపోవడం విశేషం. పైగా పెట్రోల్ డీజిల్ కు ఎటువంటి కొరత లేనప్పటికీ పాలేరు నియోజకవర్గం లోని ఓ మండల కేంద్రంలో నిర్వాహకులు పెట్రోల్ డీజిల్ సరఫరాకు నిరాకరిస్తూ నిర్లక్ష్యపు సమాధానాలు ఇవ్వడంతో కొందరు వాహనదారులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మంగళవారం రాత్రి కొందరు వాహనదారులు ఓ మండల కేంద్రంలోని పెట్రోల్ బంకుకు వెళ్లి పెట్రోల్ కోసం సిబ్బందిని సంప్రదించగా మద్యం మత్తులో తూ లుతూ పెట్రోల్ లేదు అంటూ సుమారు గంటకు పైగా నిరీక్షణ తర్వాత యధావిధిగా పెట్రోల్ కొట్టినట్లు కొందరు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా పాలేరు నియోజకవర్గంలోని పలు పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి కనీస సౌకర్యాలు లేని పెట్రోల్ బంకులను గుర్తించి చర్యలు తీసుకోని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

మరికొన్ని సమగ్ర వివరాలు అధికారుల వివరణతో రేపటి కథనం...2శ్రీశీ వేచి చూడండి...!

# కాంగ్రెస్ అంటేనే దగా, మోసం..!

- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఖమ్మం నగరంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు మోసపోవడం ఖాయమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగానే హెచ్చరించారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయాన్ని పండుగ చేయాలనే లక్ష్యంతో అనేక సంస్కరణలు చేపట్టి, రైతుల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అరకొరగా అమలు చేస్తోందని, రైతు రుణమాఫీని కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గురుకుల విద్యార్థులు కూడా అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నారని అన్నారు.

ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల ముందు అన్ని వర్గాలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను వంచించారని ఆరోపించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకుందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వారిని మోసం చేస్తోందని అన్నారు. పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ తిరిగి రావడం పక్కా.. రామరాజ్యం కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు భూ కబ్జాలు, భూ దోపిడీలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. గతంలో ఖమ్మం జిల్లాలో ఒక్క మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి పనులను, ప్రస్తుతం ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ చేయలేని దుస్థితి నెలకొందని విమర్శించారు.సీతారామ ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను నష్టపరుస్తోందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లిందని, ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్వహణ, పూర్తి పనులపై తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జర్నలిస్టుల కోసం మంజూరు చేసిన 23 ఎకరాల భూమిని ఇప్పటికీ జర్నలిస్టులకు కేటాయించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. జర్నలిస్టుల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**● రోగులకు వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించేది లేదు -- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రిపోర్టర్ (మన ప్రజావాణి):**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా: తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఈరోజు భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి వచ్చిన రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు దవాఖానాలో ఎదురవుతున్న పలు సమస్యలను రవి పటేల్ దృష్టికి తీసుకువచ్చారు. రోగుల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని



డిమాండ్ చేశారు.సమయానికి వైద్యులు విధులకు హాజరు కావాలని, రోగుల చికిత్స విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. రోగుల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగితే తెలంగాణ రాజ్యాధికార పార్టీ సహించదని హెచ్చరించారు.గతంలో కూడా ప్రభుత్వ దవాఖానాలోని పలు సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇకముందు కూడా రోగుల పక్షాన, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లవేళలా అండగా నిలిచి పోరాటం చేస్తుందని తెలిపారు.దవాఖానాలోని సమస్యలను



తక్షణమే పరిష్కరించాలి... రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి... చికిత్సలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదు అని రవి పటేల్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మడే సంతోష్, లక్పతి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ మంజూరు వినతిపత్రం అందజేత.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:**-ఎల్కతుర్తి సూరారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గ్రామ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.సూరారం గ్రామానికి బస్సు సర్వీస్ మంజూరు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించిన నేపథ్యంలో,బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,గ్రామ ప్రజల ప్రతినిధులు ఆర్టీసీ లోకల్ బస్ మేనేజర్ ధరంసింగ్ గారిని కలిసి అధికారికంగా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బస్ మేనేజర్ ధరంసింగ్ మాట్లాడుతూ,సూరారం గ్రామానికి బస్సు సర్వీస్‌ను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని రోజుల్లో బస్సు సర్వీస్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు.సూరారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ మంజూరు కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి,ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్సు సర్వీస్‌తో మండల కేంద్రానికి రాకపోకలు సాగించే విద్యార్థులు,ఉద్యోగులు,రైతులు, మహిళలు,వృద్ధులకు ఎంతో సౌకర్యం కలగనుంది.

# మెదక్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు దూకుడు.. అభివృద్ధి కార్యక్రమాలతో సుడిగాలి పర్యటన

- పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
- పాపన్నపేటలో తాగునీటి కేంద్రం ప్రారంభం.. అరికెల, నాగ్సన్‌పల్లి, నర్సింగ్రావుపల్లిలో బోర్‌వెల్స్ ఏర్పాటు
- స్మార్ట్ రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- మెదక్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు విస్తృత పర్యటన
- "ప్రజా సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతాం" ---
- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు

**మెదక్, జిల్లా బ్యూరో ప్రజావాణిసెప్టెంబర్ 2,** మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు బుధవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలను అందించే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పాపన్నపేట మండలం అరికెల గ్రామంలో తాగునీటి



కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అదేవిధంగా పాపన్నపేట మండలంలోని అరికెల, నాగ్సన్‌పల్లి, నర్సింగ్రావుపల్లి గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో బోర్‌వెల్స్ ఏర్పాటు చేయించి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలను నిరంతరం చేపడతామని ఆయన తెలిపారు.పాపన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మెదక్ పట్టణంలోని సమావేశ మందిరంలో మెదక్ మండలానికి సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. అదే సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.
అదేవిధంగా హవేలీ ఘన్‌పూర్ మండలంలోని రైతు వేదిక వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అర్హులైన



లబ్ధిదారులకు కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఎమ్మెల్యే తన పర్యటనలో భాగంగా నాగ్సన్‌పల్లి గ్రామ సర్పంచ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను, కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజలకు తాగునీరు, రేషన్, పింఛన్ వంటి ప్రాథమిక అవసరాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు పేర్కొన్నారు. ప్రజల సహకారంతో మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# రైతు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ఆర్

- సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర
- షాద్‌నగర్‌లో వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**షాద్‌నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 02:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్ఆర్‌సీపీ యువ నాయకులు శీలం శ్రీను అన్నారు.
వైఎస్ఆర్ 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం షాద్‌నగర్‌లో శీలం శ్రీను ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ.. "రాజశేఖరరెడ్డి అంటే సంక్షేమం.. సంక్షేమం అంటే రాజశేఖరరెడ్డి" అని పేర్కొన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు.2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ఆర్.. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేసి పేదలు, రైతుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజల మదిలో నిలిచిపోయాయని తెలిపారు.2009 సెప్టెంబర్ 2న రచ్చబండ కార్యక్రమానికి వెళ్తుండగా నల్లమల అటవీ ప్రాంతంలోని పావురాలగుట్ట వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ రాజశేఖరరెడ్డి మృతి చెందారని గుర్తుచేశారు. ఆయన మరణించి 17 సంవత్సరాలు పూర్తయినా ప్రజల హృదయాల్లో ఆయనకు ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ వీరాభిమాని రమాదేవి, నాయకులు పత్తి సంతోష్, భైరంపల్లి ఉపసర్పంచ్ కుంటోళ్ల నరేష్, జహంగీర్, ఈదులపల్లి నర్సింహా, మనసాని రాంరెడ్డి, ఇసాక్, ఆవ శివ, చెన్నయ్య గౌడ్, ప్రవీణ్, సందీప్, ప్రకాష్ చారి, వెంకటేష్, గిరిబాబు, శ్రీనివాస్ రెడ్డి, నయూమ్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో వైఎస్ఆర్ అభిమానులు, నాయకులు నివాళులర్పించారు.

# భూముల రీ సర్వే తక్షణమే పూర్తి చేయాలి..

- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి..
- స్మార్ట్ కార్డుల పంపిణీ వేగతరం చేయాలి..
- భూభారతి, 22 ఏ విషయంలో దళారుల మాటలు నమ్మొద్దు..
- షాద్ నగర్ ఆర్టీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం

**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 02:**ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలలో భూముల రీ సర్వే కార్యక్రమాలను త్వరితంగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి షాద్ నగర్ నియోజకవర్గం లోని రెవిన్యూ అధికారులకు సూచించారు. షాద్ నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అధికారిని ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో డివిజన్ పరిధిలోని తహసిల్దారులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి



డివిజన్లోనూ భూముల రీ సర్వే, ఇతర రెవెన్యూ అంశాలపై రివ్యూ సమావేశాలు నిర్వహించి అధికారులను అప్రమత్తం చేస్తున్నామని వెల్లడించారు. ప్రస్తుతం షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో జిల్లేడు చౌదరిగుడా మండలం తూంపల్లి, ఫరూక్ నగర్ మండలం సూర్యారావు గూడ, కేశంపేట మండలం చింతకుంట లో సర్వే కార్యక్రమాలు నడుస్తున్నాయని వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 611 గ్రామాలలో సర్వే నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 108 గ్రామాలలో ఈ సర్వే కొనసాగుతుందని వెల్లడించారు. 60 మంది రెవిన్యూ సిబ్బంది నెలకు 560 ఎకరాల చొప్పున సర్వే చేపడతారని స్పష్టం చేశారు. భూభారతి, 22 ఏ ల విషయంలో భూ యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రోకర్లను సంప్రదించవద్దని అదనపు కలెక్టర్ సూచించారు. వారు మాటలతో మభ్యపెట్టి మోసాలు చేస్తారని, తమ సమస్యలు రెవిన్యూ అధికారులను కలవడం ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. అధికారులు భూముల వ్యవహారాలలో చిన్నచిన్న పొరపాట్లు ఉంటే వాటిని సవరించి రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ఇందులో భాగంగానే భూభారతిపై ప్రత్యేక నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ స్మార్ట్ కార్డులను ప్రియారిటీ పరంగా అర్హులైన అందరికీ అందుబాటులో ఉంచే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. షాద్ నగర్ డివిజన్ పరిధిలో నూతన డీలర్ల ఏర్పాటు కూడా జరుగుతుందని, త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కు సంబంధించి భూసేకరణలో 191 ఎకరాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, త్వరలోనే భూసేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఇక రేడియాల రహదారికి సంబంధించి ఐదు ఎకరాలు మినహా ఎలాంటి ఇబ్బంది లేదని, చర్చల ద్వారా ఈ ఐదు ఎకరాల సేకరణ కూడా పూర్తి చేసి పనులు కొనసాగిస్తామని వెల్లడించారు..

# బదిలీపై వెళ్తున్న సీఐ పులి రమేశ్‌కు వీడ్కోలు, నూతన సీఐ కే.శ్రీనివాస్ కు స్వాగతం.

- బదిలీపై వెళ్తున్న సీఐ పులి రమేశ్‌కు ఆత్మీయ వీడ్కోలు
- నూతన సీఐ కే.శ్రీనివాస్ కు ఘన స్వాగతం



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:**-ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళు_న్న సీఐ పులి రమేశ్‌కు బుదవారం పోలీసు సిబ్బంది,పత్రిక విలేఖరులు ప్రజాప్రతినిధులు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.అదే సమయంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే.శ్రీనువాస్ కు సిబ్బంది సాదర స్వాగతం పలికారు.పులి రమేశ్,నూతన సీఐ కే.శ్రీనివాస్ ఒకరినొకరు స్వీట్ తింటూ ఆప్యాయంగా పలకరించుకుని,హ్యాండ్‌షేక్ చేసుకున్నారు ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సహజమేనని,ఎక్కడ విధులు నిర్వహించినా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసుల బాధ్యత అని వారు నవ్వుతూ,ఆత్మీయంగా మాట్లాడుకున్నారు.బదిలీపై వెళ్తున్న సీఐ పులి రమేశ్‌కు సిబ్బంది వీడ్కోలు పలికారు సీఐ పులి రమేశ్ అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ పోలీసు సిబ్బంది ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.నూతన సీఐ కే.శ్రీనివాస్ కు పోలీసులు స్వాగతం పలికారు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే.శ్రీనువాసు కు పోలీసు సిబ్బంది సాదర స్వాగతం పలికి,ఆయనకు సహకరిస్తామని తెలిపారు.పులి రమేశ్,కే.శ్రీనివాస్ మాట్లాడుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సహజమేనని,విధులు ఎక్కడ ఉన్నా ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలని ఒకరితో ఒకరు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు.బదిలీపై వెళ్తున్న సీఐ పులి రమేశ్ మరియు నూతన సీఐ కే.శ్రీనివాస్ మధ్య ఉన్న కనిపించిన ఆత్మీయత,స్నేహపూర్వక వాతావరణం అందరినీ ఆకట్టుకుంది.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు.

- అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి సంబరాలు.. అభిమానుల సందడి



**కేసముద్రం సెప్టెంబర్ 02,ప్రజావాణి.** కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జనసేన పార్టీ నాయకులు, మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ మెరుగు చక్రపాణి గౌడ్ టౌన్ ప్రెసిడెంట్ ఎం డి ఆసిఫ్ పర్యవేక్షణలో అదేవిధంగా కేసముద్రం మండలం నాయకుల భూశెట్టి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి బాణా సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరింత సేవలందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అభిమానుల నినాదాలతో అంబేద్కర్ సెంటర్ సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కందల ఆదర్శ్,సోహెల్, రాజేష్, పప్పీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు స్వయం ఉపాధి బాట..

- ఇందిరమ్మ కుట్టు మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం
- సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి



**భిక్కనూరు, సెప్టెంబర్ 02 ( ప్రజావాణి ):**నిరుద్యోగ బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకానికి అర్హులైన మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని భిక్కనూరు మండల పరిషత్ అధికారి సవితారెడ్డి తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన బీసీ మహిళలకు ఉచితంగా ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అందించనున్నట్లు పేర్కొన్నారు. పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళల వయసు 18 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలలోపు ఉండే మహిళలు అర్హులని వివరించారు.దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, కుట్టు మిషన్ శిక్షణ ధ్రువీకరణ పత్రం తదితర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని సెప్టెంబర్ 15వ తేదీలోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని ఎంపీడీవో సవితారెడ్డి సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు కాపీని రెండు జతల జిరాక్స్ ప్రతులతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు జతచేసి నిర్ణీత గడువులో మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.పథకానికి అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కమ్మదనం గురుకులంలో విద్యార్థిని మృతి.. అసలేం జరిగింది?

- క్లాస్‌రూమ్‌లో మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని అశ్విని.. ఘటనపై పలు అనుమానాలు
- ఉస్మానియా ఆసుపత్రికి మృతదేహం తరలింపు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**షాద్ నగర్ ప్రజావాణి :సెప్టెంబర్ 2** షాద్‌నగర్‌లోని కమ్మదనం గురుకుల పాఠశాలలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఇంటర్మీడియట్ చదువుతున్న గిరిజన విద్యార్థిని మూడవత్ అశ్విని మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది.గురుకులంలోని తరగతి గదిలో అశ్విని మృతి చెందినట్లు సమాచారం. ఘటనను గుర్తించిన సిబ్బంది వెంటనే ఆమెను షాద్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు సమాచారం.విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎస్సై సైదులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.అయితే అశ్విని మృతికి అసలు కారణం ఏమిటన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. వ్యక్తిగత కారణాలా? గురుకులంలో ఏదైనా సమస్య ఎదురైందా? అనే అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు.మరోవైపు అశ్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. పోస్టుమార్టం నివేదికతో పాటు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా అసలు వాస్తవాలు తేలే అవకాశం ఉంది.విద్యార్థిని కుటుంబ సభ్యులకు సమాచారం ఎప్పుడు అందించారు? ఘటన జరిగిన వెంటనే తీసుకున్న చర్యలేమిటి? అనే అంశాలపైనా స్పష్టత రావాల్సి ఉంది.అశ్విని మృతికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్న కొమురయ్య మృతి

- కన్నీటి వీడ్కోలు పలికిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 02** రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ వార్డు సభ్యుడు కుర్రె చిన్న కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఆయన మృతితో కాంగ్రెస్ శ్రేణుల్లో విషాదం నెలకొంది.కొమురయ్య మృతి విషయం తెలుసుకున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ హుటాహుటిన ఆదివారంపేటకు చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అంతిమయాత్రలో పాల్గొన్న తొట్ల తిరుపతి యాదవ్,చిన్న కొమురయ్య పాడెను మోసి కన్నీటి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చిన్న కొమురయ్య నిరంతరం కృషి చేశారని, సీనియర్ నాయకుడిగా పార్టీకి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి,ఆదివారంపేట గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు.కొమురయ్య కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కరువు.. కాంగ్రెస్ కవల పిల్లలు

- మంత్రి సొంత జిల్లాలో పనిచేయని సాగునీటి లిఫ్టులు
- రైతుల ఇబ్బందులపై బీజేపీ మండల అధ్యక్షుడు మహేష్ ఆవేదన



**చిలుకూరు సెప్టెంబరు 2 (మన ప్రజావాణి):**కరువు, కాంగ్రెస్ కవల పిల్లలని, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలోనే సాగునీటి లిఫ్టులు పనిచేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పారెల్లి మహేష్ విమర్శించారు. మండలంలోని పలు ప్రాంతాల్లో వరి నాట్లు వేసుకున్న రైతులకు సాగునీరు అందక నాట్లు మొగ్గ దశలోనే ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఇరిగేషన్ మంత్రి మాత్రం ఎయిర్ లిఫ్టలతో గాలి మోటార్లలో తిరుగుతున్నారే తప్ప రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కనీసం తాగునీటి అవసరాల కోసం చెరువులను నింపేందుకు కూడా లిఫ్టులు పనిచేయకపోవడం దురదృష్టకరమన్నారు.లిఫ్ట్ కెనాల్ తలాపునే ఉన్నప్పటికీ సాగునీరు అందక రైతులు పెట్టిన పెట్టుబడి, చేసిన శ్రమ వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్టుల ద్వారా చెరువులను నింపితే భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీటిమట్టం కొంత మెరుగుపడి రైతులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే లిఫ్టులకు మరమ్మతులు చేపట్టి మోటార్లను రన్నింగ్‌లోకి తీసుకురావాలని, విడతల వారీగా చెరువులను నింపి రైతులకు సాగునీరు అందించాలని మహేష్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, సీనియర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్ మంద సుమన్,ఏఎంసి డైరెక్టర్ గొడిశాల రాజయ్య పాకరమేష్,మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్,మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,ఎల్కతుర్తి మండల గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ,డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, ఎర్రోళ్ల జీవన్,ఎర్రోళ్ల సతీష్ వీరప్ప,శ్రీపతి సదానందం,అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఆరు గ్యారంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి?

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సమరశంఖం
- సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా.. 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో ఈ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు.

ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 420 హామీలతో కూడిన భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ..

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు గుర్తు చేశారు.

ప్రజల మధ్యకు 'కాంగ్రెస్ బాకీ కార్డులు'

ధర్నా అనంతరం బీఆర్ఎస్ నాయకులు వినూత్నంగా 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేశారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రజలకు, ఆటోల్లో వెళ్తున్న ప్రయాణికులకు, ఇతర వాహనదారులకు, పాదచారులకు కార్డులను అందజేస్తూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేశారు.

"హామీలు ఇచ్చారు.. ఓట్లు అడిగారు.. అధికారంలోకి వచ్చారు.. కానీ హామీలు మాత్రం అమలు చేయలేదు" అంటూ ప్రజలకు వివరించారు.

కాంగ్రెస్ పాలనపై చింత ప్రభాకర్ ఫైర్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల పాలన పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో చాలా వరకు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు ఆశలు కల్పించి, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు.

రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు హామీ ఇచ్చిన పథకాలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు భరోసా, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేదలు, కార్మికులు ఇలా ఏ వర్గానికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయలేదని అన్నారు.

"ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరు"

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరని చింత ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం ఉందని విమర్శించారు.

రైతులు తమ సమస్యల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని, యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తోందని, మహిళలు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం రాజకీయ ప్రచారానికే పరిమితమైందని ఆరోపించారు.

"13 డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మోసం చేశారు"

రాహుల్ గాంధీ, సోనియా గాంధీ తెలంగాణకు వచ్చి వివిధ డిక్లరేషన్ల పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని చింత ప్రభాకర్ విమర్శించారు.

ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. సామాజిక న్యాయం, సంక్షేమం పేరుతో ప్రజలను ఆకర్షించి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటను మరిచారని మండిపడ్డారు.

"కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష"

తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, సాగునీరు, రైతుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చింత ప్రభాకర్ అన్నారు.

"తెలంగాణకు మళ్లీ కేసీఆర్ నాయకత్వం అవసరం. కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష" అని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ రాజీ పడబోదని, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోకపోతే వారం రోజుల కార్యక్రమాలను మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో మరింత విస్తృతంగా నిరసనలు చేపడతామని తెలిపారు.

"ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ ఉంటుంది.. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుంది" అని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, హకీమ్, డాక్టర్ శ్రీహరి, సునీల్, మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, చింత సాయినాథ్ , మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,చక్రపాణి, విఠల్, ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, చింత గోపాల్ , శ్రవణ్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలన.. అన్ని అబద్ధాలే..!

- అబద్ధాల కోరు కాంగ్రెస్ సర్కారు..
- ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి రేవంత్..?
- కెసిఆర్ పాలనలో ప్రశాంతంగా ప్రజా జీవనం..
- కాంగ్రెస్ రాకతో దుర్భర స్థితిలో జనం..
- ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా పోరాటం తప్పదు..
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజం
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై షాద్ నగర్ పట్టణ కూడలిలో ఆందోళన
- కాంగ్రెస్ 420 హామీలతో రూపొందించిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన
- అంజయ్య యాదవ్ పిలుపుతో గులాబీమయమైన షాద్ నగర్ చౌరస్తా
- కాంగ్రెస్ సర్కార్ పై భారీ నిరసన ప్రదర్శన





**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 02:**ఎన్నికలకు ముందు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు.. ఎన్నికలు అయ్యాక కూడా అబద్ధాల మీదనే పాలన నడిపిస్తున్నారు.. ఇదెక్కడి న్యాయం సీఎం గారు.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారు..? మీరు అమలు చేయకపోతే పోరాటాల ద్వారా మేమే మెడలు వంచి అమలు చేయిస్తాం.. అంటూ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పేరును నిరసిస్తూ పట్టణ కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వెయ్యి రోజులు పాలన చేసి కూడా ప్రజాకాంక్షలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, అందుకే ఈ పోరాటానికి అధిష్టానం ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. గతంలో కెసిఆర్ పాలనలో కెసిఆర్ కిట్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామాలు, పట్టణాలను ఎంతగానో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. కానీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ఆదాయ వ్యయాలను చూసుకోకుండా ఇష్టారాజ్యంగా మేనిఫెస్టో తయారుచేసి ప్రజలను తప్పుదారి పట్టించి అధికారంలోకి వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు గడిచి వెయ్యి రోజులు అవుతున్న ఇప్పటిదాకా 6 గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తమ తప్పులు ఒప్పుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని, కాలేశ్వరం లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, రైతులకు ఉచిత కరెంటు వంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన కేసీఆర్ ను తప్పు పట్టడం కాంగ్రెస్ చేతకానితనమని పేర్కొన్నారు. ఉచిత బస్సు ఇచ్చి చేయి దులుపుకున్న రేవంత్ రెడ్డి మహిళలకు 2500 పెన్షన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తామన్నారని ఇప్పటిదాకా దానిని అమలు చేయలేదని పేర్కొన్నారు. టబీఆర్ఎస్ హయాంలో వైకుంఠ దామాలు, ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు వంటివి నిర్మించి పట్టణ గ్రామీణ ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేశామని, కాంగ్రెస్కు కెసిఆర్ ను తిట్టడం తప్ప మరో పని లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుదాక తమ పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ 200 రూపాయల పెన్షన్ 2000 చేశారని, దీనిని 4000 చేస్తానన్న రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. రైతుబంధుకు 15000 ఇస్తామని చెప్పి గతంలో తమ ప్రభుత్వం ఇచ్చినంత కూడా ఇవ్వకుండా వేధిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగివచ్చేదాకా పోరాటం తప్పదని, సర్కారు మెడలు వంచి మరి గ్యారెంటీలు అమలు చేసేలా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపుమేరకు నియోజకవర్గం నలుమూలల నుండి గులాబీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చాయి. కాంగ్రెస్ 420 హామీలను పురస్కరించుకొని 420 అడుగుల ఫ్లెక్సీని రూపొందించారు. ఈ కార్యక్రమంలో నేతలు వి. నారాయణరెడ్డి, ఎమ్మె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, నరేందర్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ, శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి తదితరులు, అలాగే మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల, గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# సంక్షేమమే లక్ష్యం.. పేదలకు భరోసా

- అర్హుల చేతికి స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు
- మెదక్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పంపిణీ





**మెదక్, జిల్లా బ్యూరో ప్రజా వారి సెప్టెంబర్ 2**పేద,మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మెదక్ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా, ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో సీఎంఆర్ఎఫ్ పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి అర్హుడి వరకు చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈకార్యక్రమంలో మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యులగూడెంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**చిలుకూరు సెప్టెంబరు 02 (ప్రజావాణి):** చిలుకూరు మండల పరిధిలోని ఆచార్యులగూడెంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

- కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం
- సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్

**ఇల్లంతకుంట,ప్రజావాణి** ఈ నెల 6, 7, 8 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ పిలుపునిచ్చారు.ఇల్లంతకుంట మండలం పొత్తూరులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మికులు సంఘటితమై పోరాడాలని కోరారు.



ఎన్నికల హామీలు అమలు చేయాలి
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మంద సుదర్శన్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని అన్నారు.
కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తున్నారని ఆరోపణ రాష్ట్రంలో కొందరు దళారులు కృత్రిమంగా ఎరువుల కొరతను సృష్టిస్తూ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ ఇల్లంతకుంట మండల నాయకులు శ్రావణపెల్లి మల్లేశం, మధు, భూంపెల్లి భూంరెడ్డి, గుంటి మొండయ్య, తిరుపతి, కదురు మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో అధికారుల విధులకు ఆటంకం.. ఇద్దరిపై కేసు నమోదు

**మేడిపల్లి సెప్టెంబర్ 02(మన ప్రజావాణి)** ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం తొలగించేందుకు వెళ్లిన అధికారులను అడ్డుకుని,దుర్భాషలాడుతూ జేసీబీ డ్రైవర్‌ను బెదిరించిన ఘటనపై మేడిపల్లి పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 31 న మేడిపల్లి తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్.చంద్రకళ తన సిబ్బందితో బోడుప్పల్ లోని గౌతమ్ నగర్ కాలనీ ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేస్తున్నారనే సమాచారం రావడంతో అక్కడికి వెళ్ళి నిర్మాణాన్ని జెసిబీతో కూల్చివేస్తుండగా నర్సింగోజు నర్సింహ్మా,విజయ అధికారుల విధులకు ఆటంకం కలిగించి,జేసీబీ డ్రైవర్, సిబ్బందిని బెదిరించినట్లు ఫిర్యాదు అందింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

# యువ నాయకత్వానికి కొత్త ఊపు

- మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్.



**భిక్కనూర్ సెప్టెంబర్ 02 ( ప్రజావాణి ):**యువతకు సరైన ప్రోత్సాహం అందిస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేశ్ అన్నారు. రామేశ్వరపల్లి సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకుడు సామ రాకేష్, వార్డు మెంబర్‌గా విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు వల్లెపు శశిలను శ్రీరామ్ వెంకటేశ్ శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూత్ కాంగ్రెస్‌లో చురుగ్గా పనిచేస్తూ ప్రజాసేవలో ముందుంటున్న యువ నాయకులకు ప్రజాప్రతినిధులుగా అవకాశం లభించడం సంతోషకరమన్నారు. యువ కార్యకర్తలకు ఇది మరింత ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.రామేశ్వరపల్లిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నూతన ప్రజాప్రతినిధులు కృషి చేయాలని శ్రీరామ్ వెంకటేశ్ సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు యువతను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని అన్నారు.కార్యక్రమంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా ఎన్నికైన సామ రాకేష్, వల్లెపు శశిలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ

- 420 హామీల 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో వినూత్న నిరసన
- మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో జోగిపేటలో కార్యక్రమం

**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 02 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలను నయవంచన చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జోగిపేట పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా 420 హామీలకు ప్రతీకగా 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి అందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో



జరిగిన వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. అమలు కాని 420 హామీలతో కూడిన 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శనతో ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించిందని



అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి. జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జి. అర్జునయ్య, పైతర సాయి కుమార్, మాజీ ఎంపీపీలు రామ గౌడ్, జే. బాలయ్య, బీఆర్ఎస్ నాయకులు పట్లూరి శివశేఖర్, లింగా గౌడ్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, ఎ. శంకరయ్య, బి. వీరప్ప, మాచర్ల విజయ్ కుమార్, నాగరత్నం గౌడ్, మాణిక్ రెడ్డి, బిర్ల శంకర్, ఉస. నాగరాజు, ఖాజా పాషా, విజయ్ కుమార్, ఖలీల్, ఇమ్రాన్ ఖాన్, సాయి కుమార్, మొగులయ్య, శివ కుమార్, వీరేందర్ తదితర మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయిని పూర్తిగా అరికట్టండి..

- సీఐకి కాంగ్రెస్ నాయకుల వినతి..
- గంజాయి రహిత కోదాడగా తీర్చిదిద్దుతాం...
- సీఐ శివశంకర్..



**కోదాడ, సెప్టెంబర్ 02/ ప్రజావాణి** కోదాడ పట్టణంలో గంజాయి విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ సీఐ శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో గంజాయి వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతోందని, అక్రమ విక్రయదారులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపాలని కోరారు.ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ కోదాడను పూర్తి గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే గంజాయి రవాణాదారులను, విక్రేతలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలనకు ప్రజలు, నాయకులు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ షేక్ బషీర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు భద్రతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు

- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:
- ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 2 ప్రజావాణి** పాపన్నపేట: ప్రజలకు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.బుధవారం పాపన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు, చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. కొత్త సాంకేతికతతో రూపొందించిన ఈ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను మరింత పారదర్శకంగా అందించవచ్చని తెలిపారు.మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు ఎలాంటి



అవకతవకలు లేకుండా ప్రభుత్వ పథకాలు అందించేందుకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన నిరంతరం కొనసాగుతోందని, ఆరు గ్యారంటీల అమలులో స్మార్ట్ రేషన్ కార్డులు కీలకంగా మారనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డుదారులకు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నామని, రైతులు పండించిన సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.రేషన్ కార్డు ద్వారా అర్హులైన లబ్ధిదారులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని చెప్పారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సాంకేతికత ఆధారంగా సేవలు అందించడంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడ



తాయని అన్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అలాగే సీఎంఆర్ పేదలకు వరం వంటిదని, నిరుపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో విష్ణువర్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నీరుడి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు మల్లప్ప, గోవింద్ నాయక్, నాని, భూమయ్య, సంతోష్ రెడ్డి, సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు శ్రీధర్, వెంకయ్య, శ్రీనివాస్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ : బీఆర్ ఎస్ బాకీ కార్డులతో నిరసన



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బాన్సువాడ పట్టణంలో అంబేద్కర్ చెరుస్తా వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు.రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా, రుణమాఫీ విషయంలో అనేక మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, నిరుద్యోగులకు భృతి వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతుందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మహిళాలకు కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్,మోరిల్ శ్రీనివాస్ రావు,బీర్కూర్ సర్పంచ్ ధర్మ తేజ,మున్సిపల్ కౌన్సిలర్లు ఫెరోజ్ ఖాన్, ఖలీల్,బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, రత్నా కుమార్, రమేష్ యాదవ్,అక్బర్, బాడీ శ్రీనివాస్, అతిఫ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న ముఖంలో ‘పట్టాల ’ సంతోషానికి.. రెవెన్యూ ‘అధికారులే’ విజయ వారధి!

- ఏళ్ల నాటి నారాయణపురం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం.
- 1,378 ఎకరాలకు సంబంధించి 780 మందికి లబ్ధి.
- అధికారుల అంకితభావానికి ప్రజాప్రతినిధుల నీరాజనం.. ఘన సన్మానం.

**కేసముద్రం, సెప్టెంబర్ 02,ప్రజావాణి.**ఎన్నో ఏళ్లుగా కంటిమీద కునుకు లేకుండా చేసిన భూ సమస్య... ఏ అధికారి వచ్చినా పరిష్కారం దొరకని సుదీర్ఘ నిరీక్షణ. కానీ, నమ్మిన నాడు న్యాయం జరుగుతుందని ఆశగా ఎదురుచూసిన ఆ రైతన్నల కల ఈరోజు సాకారమైంది.కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ రైతుల సంతోషానికి, వారి హక్కుల సాధనకు స్థానిక రెవెన్యూ అధికారులే ఒక గొప్ప విజయ వారధిగా నిలిచారు.నిరంతర కృషి, అంకితభావం ఈరోజు 780 రైతు కుటుంబాల్లో శాశ్వత వెలుగులు నింపారు.నారాయణపురం గ్రామానికి చెందిన 1,378 ఎకరాల భూమికి సంబంధించి ఎట్టకేలకూ 780 మంది రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు అందేలా అధికారులు మార్గం సుగమం చేశారు. రికార్డుల చిక్కుముడులను వీడిస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను అధిగమిస్తూ వారు చేసిన పోరాటం వల్లే ఈరోజు రైతన్నలు తమ సొంత భూమిపై పూర్తి హక్కులను సాధించుకుని



లబ్ధి పొందే మార్గంలో నిలిచారు. ఈ పాసుపుస్తకాల ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు పొందేందుకు ఉన్న అడ్డంకులన్నీ తొలిగిపోయాయి.
అధికారుల అంకితభావానికి ఘన సన్మానం.!
రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ, తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించిన కేసముద్రం ఎమ్మార్వో వివేక్,డీటీ ఎర్రయ్య మరియు రెవెన్యూ సిబ్బందిని ప్రజాప్రతినిధులు ఘనంగా కొనియాడారు.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, ధన్నసరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు అధికారులను పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో సత్కరించి, రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారులు కేవలం డ్యూటీ చేయడం కాదు, ప్రజా సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి పని చేసినప్పుడే ఇలాంటి అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ఎన్నో ఏళ్ళుగా నారాయణపురం రైతులు ఎదురుచూస్తున్న ఈ కల సాకారం





కావడం వెనుక అధికారుల చొరవ, పట్టుదల ఎంతో అభినందనీయం. వీరు చూపిన చొరవతో రైతులకు కొండంత భరోసా లభించింది అని స్పష్టం చేశారు.ఈ విజయవంతమైన సన్మాన కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, వేముల శ్రీనివాస్ రెడ్డి, గూగులోత్ నరేష్, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు నారాయణపురం గ్రామ ప్రజలు పాల్గొని అధికారులకు జేజేలు పలికారు.

# ఆవుల అక్రమ రవాణా అడ్డగింత

- 04 ఆవులను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్
- మహీంద్రా జైలో వాహనం నుంచి ఆవులు స్వాధీనం
- ఆహారం, నీరు లేకుండా ఇరుకైన స్థితిలో తరలింపు
- బుధవారం కోర్టులో హాజరు.. నిందితులకు రిమాండ్




**ప్రజావాణి ప్రతినిధి, సెప్టెంబర్ 2 సిర్పూర్(టి):** మండలంలోని వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్ వద్ద ఆగస్టు 31న పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో ఆవుల అక్రమ తరలింపు వ్యవహారం వెలుగుచూసింది. మహీంద్రా జైలో వాహనంలో నాలుగు ఆవులను ఇరుకైన స్థితిలో, ఆహారం, నీరు లేకుండా తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో, a1 మహమ్మద్ కైఫ్, A2 అబ్దుల్ కరీం ఖురేషి, A3 U²C² యాకూబుద్దీన్‌లను అరెస్ట్ చేసి, నాలుగు ఆవులతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ మేరకు ఎస్ఐ డి. సాగర్ తెలిపారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

- భిక్కనూర్ లో నేడు సన్నాహక సమావేశం
- అన్ని ఉత్సవ కమిటీలు తప్పక హాజరు కావాలి:
- ఎస్సై అనిల్ కుమార్






**భిక్కనూర్ సెప్టెంబర్ 02( ప్రజావాణి):** భిక్కనూర్ మండల పరిధిలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, సమన్వయంతో నిర్వహించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులతో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు భిక్కనూర్ ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ఈ సమావేశం సెప్టెంబర్ 3వ తేదీన సాయంత్రం 4 గంటలకు భిక్కనూరులోని పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా అవసరమైన పోలీసు అనుమతులు, విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, సౌండ్ సిస్టమ్ వినియోగం, నిమజ్జన కార్యక్రమం, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై సమావేశంలో పోలీసు శాఖ మార్గదర్శకాలు, సూచనలు తెలియజేయనున్నట్లు తెలిపారు. భిక్కనూరు మండల పరిధిలోని అన్ని గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై అనిల్ కోరారు. ప్రజల సహకారం, ఉత్సవ కమిటీల సమన్వయంతో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించవచ్చని ఆయన పేర్కొన్నారు. "మీ సహకారం మా బాధ్యత.. మీ సమన్వయం ప్రశాంతమైన గణేష్ ఉత్సవాలకు బాట" అంటూ భిక్కనూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీలకు విజ్ఞప్తి చేశారు.

# నేత్రదాత కీ :శే: బూరుగుపల్లి కిరణ్ సంస్మరణ సభ

- సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లాఅధ్యక్షులుమచ్చగిరినరహరి ఆధ్వర్యంలో



**జమ్మికుంట సెప్టెంబర్ 2 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా. జమ్మికుంట పట్టణ పద్మశాలి వీధి లోసంస్మరణ సభను వారి నివాసంలో నిర్వహించిన సదాశయఫౌండేషన్ ప్రతినిధులుఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులందరికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుకీర్తిశేషులు బూరుగుపల్లి కిరణ్ 23-8-26 రోజున అనారోగ్యం తో మరణించగావారినేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారుఈ సందర్భంగా సంస్కరణ సభకు వచ్చినబంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు అధ్యక్షులు మచ్చగిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్ నేత్ర అవయవ శరీర దానాలపైఅవగాహనకల్పించినారుఈ సందర్భంగా భార్య శారద కుమారుడు వివేక్ కూతురు రాజా హర్షిని కుటుంబ సభ్యులకు జ్ఞాపికనుఅందజేసి ధన్యవాదాలుతెలిపారుఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుగర్రెపల్లి వెంకటేశ్వర్లు. ముస్త్యాల జగదీశ్వర్ చిదురాల శ్రీనివాస్ వంగల రమేష్ క్యాతం రవి (ఆర్.ఎం.పి) ఎలగందుల సమ్మయ్య వరంగంటి సదానందం బూరుగుపల్లి రాము సాగర్ యోగా సభ్యులందరూపాల్గొనినారు

# ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- రసమల్ల శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది






**జమ్మికుంటసెప్టెంబర్ 2 (ప్రజావాణి)** జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగాజమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద జనసేన నాయకులు అభిమానులు ఆల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రసమల్ల శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత ముందుకు పవన్ కళ్యాణ్ ఉన్నత శిఖరాలను తాకాలని ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనే కాక తెలంగాణలో కూడా రాణించాలని, పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా తెలంగాణలో జనసేన పార్టీని బలంగా నిలబెట్టి తెలంగాణ లో పార్టీని విస్తరింపజేసే విధంగా జనసైనికులమై ముందుకు నడుస్తామని ఈ సందర్భంగా జమ్మికుంట హుజూరాబాద్ తరపున వారి అధినేత పవన్ కళ్యాణ్ మాట ఇస్తున్నట్లు అదేవిధంగా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- భారీ కేకును కట్ చేసిన మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లాపల్లవి



**అనంతపురం బ్యూరో ఆగస్టు 02 మన ప్రజా వాణి** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా అనంతపురం నగర సమీపంలో ఉన్న ఎస్.కె. యూనివర్సిటీలో భగత్‌సింగ్ స్టూడెంట్ యూనియన్ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ కేకును ఆమె కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త అనిల్ కుమార్ బిజెపి నాయకులు సూర్య ప్రకాష్ రెడ్డి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం..

- సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచిన మహానాయకుడు వైఎస్సార్..
- ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి..
- మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ..





**కోదాడ, సెప్టెంబర్ 02/ ప్రజావాణి** దివంగత మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి లు ముఖ్య అతిథులుగా హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వంగవీటి రామారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందరమ్మ ఇళ్లు వంటి విప్లవాత్మక సంక్షేమ పథకాలతో వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన అందించిన పాలన ప్రజా సంక్షేమానికి మార్గదర్శకమని, వైఎస్సార్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్, నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, తోట జ్యోతి శ్రీనివాస్, అంబటికర్ర శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య ,గంధం యాదగిరి నంబూరి సూర్యం , దండా వీరభద్రం, గార్లపాటి వీరారెడ్డి ,సుందరి వెంకటేశ్వర్లు, పత్తిపాక జనార్ధన్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ భాయ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్స్ తూణం కృష్ణ ,ఎస్కే షాబుద్దీన్ , గంధం బాలేంద్ర పాండు, కట్టేబోయిన శ్రీనివాస్ యాదవ్,మూడెం సైదుబాబు ,బాయ్ జాన్, ముస్తఫా ,మాతంగి శైలజ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పుణ్యక్షేత్రంలో దర్శనాల దందా...?

- దొరికిన కాడికి దోచు కుంటున్న దళారులు..!
- ప్రత్యేక ప్యాకేజీలు అంటూ భక్తులకు బురిడీ..!
- 10 మంది దర్శనానికి 2000/-..!
- ఆలయ అధికారులతో దళారీల స్నేహ బంధం..!



**సెప్టెంబర్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంగా ప్రసిద్ధిగాంచుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి దేశ నలు మూలల నుండే కాక రాష్ట్ర రాజధాని అయినా హైదరాబాద్ నుండి వచ్చే భక్తులకు నేరుగా స్వామి దర్శనం , బస చేయడానికి రూం , వేదాశీర్వచనంశ, స్వామివారి లడ్డు ప్రసాదంతో పాటు అన్న ప్రసాదం ఇప్పించడానికి ప్రత్యేక ప్యాకేజీలు అంటూ ఆలయానికి వచ్చే భక్తులను బురిడీ కొట్టి స్తున్న దళారీలు. ప్రత్యేక దర్శనం అయితే 10 మందికి రూ. 2000 ఫోన్ పే చేయండని అంటూ డబ్బులు దండుకుంటున్న దళారులు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్న ఆలయ అధికారులు. భక్తులను బురిడీ కొట్టిస్తున్న దళారులు కొందరు ఆలయ అధికారుల్లో కొందరితో స్నేహంగా మెలుగుతూ ఈ దందాను కొనసాగిస్తున్న దళారులు. ఈ దళారుల దందా ఇలాగా కొనసాగితే తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం అని చెప్పుకుంటున్న నరసన్న హూండికి బొక్క పడే అవకాశాలు ఉన్నాయని ఆలయ ఆవరణ ప్రాంగణంలో నిఘా వ్యవస్థను పెంపొందించి , ఈ దళారుల దందాను అరికడతామని , దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఈవో భవానీ శంకర్ ఆదాబ్ హైదరాబాద్ పత్రిక ముఖంగా వెల్లడించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణపై వ్యక్తిగత విచారణ ముమ్మరం చేయాలి

- అర్హత కలిగిన ప్రతి ఓటు నమోదు కావాలి.. అనర్హత కలిగిన ఓటు తొలగించాలి:
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**మెదక్, జిల్లా బ్యూరో ప్రజావాణిసెప్టెంబర్2** ప్రత్యేక సమగ్ర సవరణపై వ్యక్తిగత విచారణ ప్రక్రియను ముమ్మరంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.

శివంపేట మండలం కొత్తపేట గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన విచారణ కేసులను నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ కమలాద్రితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శివంపేట మండలం కొత్తపేట గ్రామాన్ని సందర్శించి ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఓటరు జాబితాలో గుర్తించిన తప్పుల సవరణ కోసం జారీ చేసిన నోటీస ంలపై జరుగుతున్న విచారణ ప్రక్రియను పరిశీలించినట్లు తెలిపారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది దరఖాస్తులు, పత్రాల వివరాలను నమోదు చేసి సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారికి పంపే విధానం, ఆ వివరాలను సంబంధిత అధికారి పరిశీలించి ధృవీకరించే ప్రక్రియను కూడా పరిశీలించినట్లు తెలిపారుఅర్హత కలిగిన ప్రతి ఓటు తప్పనిసరిగా నమోదు కావాలని, అనర్హత కలిగిన ఓటును తొలగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొత్తపేట గ్రామానికి సంబంధించి పేర్లు, వయస్సుల్లో పొరపాట్లకు సంబంధించిన 187 లోపాలు, అలాగే 2002 సంవత్సరానికి సంబంధించిన ఓటరు లేదా వారి పూర్వీకుల పేర్లతో అనుసంధానం చేయలేకపోవడం వంటి అంశాలతో కలిపి మొత్తం 227 తప్పులను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 78 మంది తమకు సంబంధించిన పత్రాలను సమర్పించగా, వాటిని పరిశీలించి నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్,సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై ప్రత్యేక నజర్.. తప్పులకు చెక్!

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు దక్కాలి
- అనర్హులైన ఓట్లను నిబంధనల మేరకు తొలగించాలి
- ప్రత్యేక సమగ్ర సవరణపై వ్యక్తిగత విచారణను ముమ్మరం చేయాలి:
- కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్. జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2 ( ప్రజావాణి):** ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో గుర్తించిన తప్పులపై వ్యక్తిగత విచారణను మరింత ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటు తప్పనిసరిగా నమోదు కావాలని, అనర్హత కలిగిన ఓటును నిబంధనల ప్రకారం తొలగించాలని ఆమె స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత ఖచ్చితత్వంతో ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**కొత్తపేటలో విచారణ ప్రక్రియ పరిశీలన**

శివంపేట మండలం కొత్తపేట గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన వ్యక్తిగత విచారణ కేసులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ కమలాద్రితో కలిసి ఆమె విచారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కొత్తపేట గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్.. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటరు జాబితాలో గుర్తించిన తప్పుల సవరణ కోసం సంబంధిత వ్యక్తులకు జారీ చేసిన నోటీసులపై జరుగుతున్న విచారణ తీరును పరిశీలించారు. విచారణ సందర్భంగా దరఖాస్తుదారులు సమర్పిస్తున్న పత్రాలు, వాటి వివరాల నమోదు, తదుపరి వాటిని సంబంధిత అధికారులకు పంపే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**పత్రాల పరిశీలన.. ధ్రువీకరణపై ప్రత్యేక దృష్టి**

క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది దరఖాస్తుదారుల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులు, సంబంధిత పత్రాల వివరాలను సక్రమంగా నమోదు చేసి సహాయ ఎన్నికల నమోదు అధికారికి పంపే విధానాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారి ఆ వివరాలను పరిశీలించి ధ్రువీకరించే ప్రక్రియపై అధికారులతో చర్చించారు.

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా అందుతున్న ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అర్హతకు సంబంధించిన పత్రాలు, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చూడటంతో పాటు, అనర్హత కలిగిన ఓట్లు కొనసాగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**227 తప్పులు గుర్తింపు.. 78 మంది పత్రాల సమర్పణ**

కొత్తపేట గ్రామానికి సంబంధించి ఓటరు జాబితాలో పేర్లు, వయస్సుల్లో పొరపాట్లకు సంబంధించిన 187 లోపాలను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. అదేవిధంగా 2002 సంవత్సరానికి సంబంధించిన ఓటరు లేదా వారి పూర్వీకుల పేర్లతో అనుసంధానం చేయలేకపోవడం వంటి అంశాలను కూడా గుర్తించినట్లు వెల్లడించారు.

ఈఅంశాలన్నింటినీ కలిపి కొత్తపేట గ్రామంలో మొత్తం 227 తప్పులను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటికి సంబంధించి సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి అవసరమైన పత్రాలు స్వీకరించి విచారణ ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇప్పటివరకు 78 మంది తమకు సంబంధించిన పత్రాలను అధికారులకు సమర్పించగా, వాటిని పరిశీలించి నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన కేసుల్లో కూడా విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఓటరు జాబితాను తప్పులులేకుండా రూపొందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చే వివరాలను సంబంధిత అధికారులు జాగ్రత్తగా పరిశీలించి ధ్రువీకరించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్, సంబంధిత రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ


# ఎటపాక మండలం గొల్లగొప్ప గ్రామానికి చెందిన మడివి జమున మృతి పట్ల పరామర్శకు వెళ్లిన సిపిఎం పార్టీ బృందం





**ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం. సెప్టెంబర్ 1.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామానికి పరామర్శకు వెళ్తున్న సిపిఎం బృందాన్ని అడ్డుకున్న పోలీసులు పోలీసులతో సిపిఎం బృందం వాగ్వాదం పరామర్శకు వెళ్తున్న వారిని అడ్డుకోవడం సబబు మడివి జమున మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఆ కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి గ్రామానికి రోడ్లు వేస్తామని, కరెంటు ఇస్తామన్న అధికారుల హామీ నిలబెట్టుకోవాలి.బొప్పన కిరణ్, పోలవరం సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభుత్వం సరఫరా చేసిన మలేరియా మాత్రలు మింగి మృతి చెందిన మడివి జమున కుటుంబాన్ని, గొల్లగుప్ప గ్రామస్తులను పరామర్శించడానికి వెళ్తున్న సిపిఎం బృందాన్ని బండిరేవు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు సిపిఎం నాయకులు వాగ్వాదం చోటుచేసుకుంది. గ్రామంలో వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు వెళ్తున్నామని, జమున కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్నామని తమను అడ్డుకోవద్దని వారు కోరారు. కానీ వారిని పోలీసులు అడ్డుకున్నారు. పరామర్శకు వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం సబబు కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ అన్నారు. అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొల్లగుప్ప బాధితులను సిపిఎం బృందం పరామర్శించింది. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొప్పన కిరణ్ మాట్లాడుతూ మృతి చెందిన జమున కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న తమను పోలీసులు అడ్డుకోవడం సబబు కాదని అన్నారు. మలేరియా మాత్రలు ఇచ్చే ముందు కనీసం గ్రామస్తులకు అవగాహన కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమన్నారు. ఆ నిర్లక్ష్యం ఖరీదు ఒక బాలిక నిండు ప్రాణం బలి, మరో 70 మంది ఆసుపత్రి పాలయ్యారు అన్నారు. కావున ప్రభుత్వం చేసిన ఈ నిర్లక్ష్యానికి చనిపోయిన జమున కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొల్లగుప్ప గ్రామానికి రోడ్డు వేయాలని, విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు . అలాగే మృతి చెందిన జమున మృతదేహానికి అర్ధరాత్రి పోస్టుమార్టం చేయడాన్ని తప్పు పట్టారు. ప్రభుత్వం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి అర్ధరాత్రి పోస్టుమార్టం చేసిందన్నారు. గ్రామంలోకి ఎవర్ని వెళ్ళనీయకపోవడం నియంత పాలన తలపిస్తుందన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు పెట్టి రోడ్లు వేస్తామని, కరెంట్ ఇస్తామని హామీలు ఇచ్చి వారితో ఫోటోలు దిగి ఆదివాసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కోరారు. ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ని ప్రకటించి ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరిక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. బొప్పన కిరణ్ వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు పల్లపు వెంకట్, సిపిఎం మండల కార్యదర్శి కాక అర్జున్ దొర, న్యాయవాది మడివి రవితేజ, గిరిజన సంఘం నాయకులు పూనెం వెంకట్రావు, సోందే రామారావు తదితరులు ఉన్నారు.

# క్లోరోక్విన్ బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే

- మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం
- గోల్లగుప్పలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు



**ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం సెప్టెంబర్ 2** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం క్లోరోక్విన్ బాధితులను పరామర్శించిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి వైద్యసేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన సహించేది లేదని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీలోని గొల్లగుప్ప గ్రామంలో ఆమె బుధవారం మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య సౌజన్యంతో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇటీవల మలేరియాతో చనిపోయిన విద్యార్థిని మడవి జమున (7) మృతిపై ఆరా తీశారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెంటనే కలెక్టర్ తో మాట్లాడిన ఆమె మృతురాలి కుటుంబానికి సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహారం చేస్తే సహించేది లేదన్నారు. గ్రామంలో ఎంతమందికి క్లోరోక్విన్ మాత్రలు వేసారు తదితర వివరాలు అడిగారు. అందులో 40 మంది పెద్దవారికి 30 మంది చిన్నారులకు మాత్రలు వేసినట్లు సిబ్బంది తెలిపారు. అక్కడ నుండి వైద్య సేవలు పొందుతున్న బాధితులను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్న ఆమె మరింత మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితుల్లో ఎంతమందికి మలేరియా సోకింది వారికి ప్రత్యేక వైద్య సహాయ చర్యలు ముమ్మరం చేయాలన్నారు. దీంతో ఆసుపత్రి యాజమాన్యం 6 గురికి మలేరియా సోకినట్లు మిగిలిన వారికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. వారికి కూడా ఎలాంటి ఇబ్బంది లేదని వారిని కూడా డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. బాధితులకు భరోసాగా కూటమి సేవలు

క్లోరోక్విన్ బాధితులు ఎలాంటి అధైర్య పడొద్దని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో క్లోరోక్విన్ మాత్రలు సేవించి అస్వస్థత పొందిన బాధితులను బుధవారం ఆమె పరామర్శించారు. ఎలాంటి ఆందోళన పడొద్దని అందరూ ఆరోగ్యంగా ఉన్నారని వారికి భరోసా ఇచ్చారు. ఇంకా ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్య సిబ్బందితో వైద్యం పొందాలని సూచించారు. వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు పేర్కొన్న ఆమె బాధితులు ఎలాంటి కంగారు పడాల్సింది లేదన్నారు. వారికి పూర్తి స్థాయిలో మనోధైర్యాన్ని నింపారు. బాధితులు కూడా మంచి ఆహారపు అలవాట్లు కలిగి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని

సూచించారు. ఎలాంటి అసౌకర్యం ఉన్న తమ దృష్టిలో పెట్టాలని సూచించారు.

**వైద్య సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి**

వైద్య సిబ్బంది అనుక్షణం పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు. గోల్లగుప్ప గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. పారిశుద్యం మంచిగా ఉండేలా చూడాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని సేవించాలని గ్రామస్తులకు సూచించారు. ఎలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్య ఉన్న వైద్య సిబ్బందితో వైద్య సేవలు పొందాలని అక్కడ మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తనతో చెప్పాలని సూచించారు. గ్రామంలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో బ్లీచింగ్ చల్లాలని సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్, కూనవరం మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ రావు, ఎటపాక మండల పరిషత్ ఉపాధ్యక్షులు దొంతు మంగేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జీ వల్లభనేని చందు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి మధు బాబు, తెలుగు యువత అధ్యక్షులు పాటి సంపత్, ×ఖా అధ్యక్షులు బాచినేని శ్రీకాంత్,నలజాల శ్రీకాంత్, ఎంపీటీసీ పాయం దేవి, మాజీ ఎంపీపీ శ్యామల, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్, గార్లపాటి శ్రీనివాస్ , తెలుగు యువత మహిళా అధ్యక్షు రాలు లక్షీరూప, చేకూరి కృష్ణయ్య, చేకూరి సత్య నారాయణ, గుమ్మడి నరసింహ రావు, నలజాల మధు, బానోతు అశోక్, యూనిట్ ఇంచార్జి పాలడుగు నవీన్, గడిపాటి .ప్రసాద్, గార్లపాటి. చంద్ర శేఖర్ అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

- నాటి జలయజ్ఞం ఫలితాలతోనే నేడు అన్ని ప్రాంతాలకు నీరు
- ఉమ్మడి ఏపీలో 1.33 లక్షల కోట్లతో 86 సాగునీటి ప్రాజెక్టులు
- ఐదేళ్ల వైఎస్ఆర్ పాలనలోనే 20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు
- నాడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అంటూ విమర్శించిన చంద్రబాబు
- నేడు సాగునీటి ప్రాజెక్టుల ఘనత తనదేనంటూ బాబు క్రెడిట్ చోరీ
- సంక్షేమ పథకాలతో పేదల పెన్నిధిగా వైఎస్ రాజశేఖరరెడ్డి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- అనంతపురంలో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి
- సేవా కార్యక్రమాలు చేపట్టిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు





**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 2 మన ప్రజా వాణి** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ చేపట్టిన జలయజ్ఞం ఫలితాలతోనే నేడు అన్ని ప్రాంతాలకు గోదావరి, కృష్ణా జలాలు చేరుతున్నాయని కొనియాడారు. బుధవారం వైఎస్ఆర్ 17వ వర్ధంతి పురస్కరించుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయం, జెడ్పీ ఆవరణలోని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పెన్నిధి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'మహాప్రస్థానం' పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్నారని గుర్తు చేశారు. 2004లో ముఖ్యమంత్రి కాగానే తొలి సంతకం ఉచిత విద్యుత్ ఫైల్‌పై పెట్టి రైతు పక్షపాతిగా నిలిచారని తెలిపారు. ఐదేళ్ల తన పాలనలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల జీవితాలను మార్చారని తెలిపారు. రాజకీయాలు, కుల, మతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందించిన సంక్షేమ ప్రదాన వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. రూ.1.33 లక్షల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు

గోదావరి, కృష్ణా జలాలను ప్రతి ఎకరాకు అందించేలా రూ.1.33 లక్షల కోట్లతో జలయజ్ఞం ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 86 సాగునీటి ప్రాజెక్టులను చేపట్టిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఐదేళ్ల వైఎస్ పాలనలో 16 ప్రాజెక్టులు పూర్తిగా..మరో 26 ప్రాజెక్టులను పాక్షికంగా పూర్తి చేశారని గుర్తు చేశారు. తద్వారా ఆ ఐదేళ్లలోనే 20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించడమే కాకుండా 4 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించినట్లు తెలిపారు. నాటి జలయజ్ఞం కారణంగానే నేడు అన్ని ప్రాంతాలకు గోదావరి, కృష్ణా జలాలు వస్తున్నాయన్నారు. "గతంలో వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ ఇస్తానంటే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని చంద్రబాబు అన్నారు. జలయజ్ఞం అంటే ధనయజ్ఞం అని విమర్శించారు. అసలు వ్యవసాయమే దండగ అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. అలాంటి వ్యక్తి ఈ రోజు జలయజ్ఞం కారణంగా అందుతున్న ఫలితాలను మాత్రం తన ఖాతాలోకి వేసుకుంటున్నాడు" అని అనంత విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన జలయజ్ఞంను ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల సేవా కార్యక్రమాలు వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలో సేవా కార్యక్రమాలు కొనసాగాయి. ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేశారు. బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వజనాస్పత్రిలో వైద్య చికిత్సల కోసం పరికరాలు అందించారు. వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రంగస్వామి నగర్‌లోని స్పందన అనాథ ఆశ్రమంలో అన్నదానం చేశారు. లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తపోవనంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కూనవరం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీష దేవి పల్లూరు గ్రామానికి చెందిన జాహ్నవి కుటుంబాన్ని పరామర్శ



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబరు 2** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి పల్లూరు గ్రామానికి చెందిన ఇటీవల కోతులు గుట్ట గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న జాహ్నవి మృతి చెందడం జరిగింది. ఈరోజు జాహ్నవి కుటుంబాన్ని పరామర్శ పదివేల రూపాయల ఆర్థిక సాయం చేయటం జరిగింది అలాగే ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒక రికార్డు సోషల్ ఉద్యోగం పై హామీ ఇవ్వడం జరిగింది ఆకస్మికంగా ఏపీఆర్ స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టి సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ పాఠశాలలో పిల్లల బాగోగులు తెలుసుకున్నారు పిల్లల పైన అశ్రద్ధ సూపితే పాఠశాల సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాహ్నవి మృతిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కూడవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు కో క్లస్టర్ షేక్ రసూలు యూనిట్ ఇన్చార్జి దాసరి నాగేశ్వరావు బీసీ సెల్ అధ్యక్షులు ముప్పని బోయిన నాగరాజు సీనియర్ నాయకులు శ్రీమంతుల సతీష్ గడ్డిపాటి ప్రసాద్ కొక్కిరేణి ఆదినారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది

# మహానేత వైఎస్సార్ సేవా స్ఫూర్తితో...

- నాలుగు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన దువ్వాడ శ్రీధర్,(బాబా)





**పలాస ప్రజావాణి ప్రతినిధి** మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా...ఆయన సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడమే మహానేతకు నిజమైన నివాళి అనే సంకల్పంతో...ముందుకొచ్చిన దువ్వాడ శ్రీధర్ బాబా అని చెప్పక తప్పదు. ఇందులో భాగంగా పలాస నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో అవసరంలో ఉన్న నాలుగు బాధిత కుటుంబాలకు దువ్వాడ శ్రీధర్ బాబా ఆర్థిక చేయూత అందజేశారు. ఇందులో భాగంగా పలాస మండలం, మాకన్నపల్లి గ్రామం కిడ్నీ డయాలిసిస్ చికిత్స పొందుతున్న శ్రీ పోతనపల్లి గణపతి గారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వజ్రపుకొత్తూరు మండలం, నువ్వలరేవు గ్రామం కిడ్నీ బాధితురాలు చామంతి భారతమ్మ కు వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం, నువ్వలరేవు గ్రామం ఇటీవల చిన్న వయసులోనే హార్ట్ స్ట్రోక్‌తో అకాల మరణం చెందిన బైనపల్లి నొందో కుటుంబానికి అండగా నిలుస్తూ, ఆయన సతీమణికి ?5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. మందస మండలం, లోహరిబంద గ్రామం ఇటీవల చిన్న వయసులో ప్రమాదానికి గురైన శ్రీ నర్తు వెంకటరమణ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ, ?5,000/- ఆర్థిక సహాయం అందజేసిన దువ్వాడ శ్రీధర్ బాబు కు పలువురు అభినందనలు తెలిపారు.ఇలా విధంగా నాలుగు బాధిత కుటుంబాలకు కలిపి మొత్తం ?20,000/- ఆర్థిక సహాయం అందజేసి.పేదల కష్టాల్లో తోడుగా నిలవడం...బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడం...అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడం...ఇవే మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి సేవా స్ఫూర్తికి నిజమైన నివాళి. సేవే మార్గం... మానవత్వమే లక్ష్యం అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే నిజమైన సేవనీ.దువ్వాడ శ్రీధర్ బాబాపేర్కొన్నారు .

# పెరుమూరు ప్రభుత్వ హాస్టల్‌లో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**పెరుమూరు(ప్రజావాణి ప్రతినిధి) సెప్టెంబర్ 2** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పెరుమూరు ప్రభుత్వ హాస్టల్‌లో జనసేన కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావలివారిపల్లి జనసేన కార్యకర్తలు ముత్యాలు, మురళి, పవన్, మోహన్ సాయి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా పుస్తకాలు, రాత సామగ్రిని అందించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేయడంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# ఏనుగుల నుంచి పంటలకు పూర్తి రక్షణ కల్పించాలి

- AIKS రైతు సంఘం డిమాండ్



**మన ప్రజావాణి పులిచెర్ల:** ఏనుగుల సంచారం వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని AIKS రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పులిచెర్ల మండలంలో ఏనుగుల దాడులతో దెబ్బతిన్న పంటలను వారు పరిశీలించారు. పాపిరెడ్డిగారిపల్లి వద్ద విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఏనుగును అటవీశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా×ఖా అధ్యక్షుడు గంగారపు మునిరత్నం, తిరుపతి జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ పులిచెర్ల, కుప్పం, రామకుప్పం, పలమనేరు, బంగారుపాళ్యం, సోమల, ఐరాల, కల్లూరు, చంద్రగిరి ప్రాంతాల్లో ఏనుగుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఏనుగులు పంట పొలాల్లోకి రాకుండా నాణ్యమైన సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.అడవుల్లో నీటి కుంటలు, మేత ప్రాంతాలు, సహజ ఆహార వనరులను అభివృద్ధి చేయడంతో పాటు ఏనుగుల కదలికలను ముందుగానే రైతులకు తెలియజేసే హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు, పశుసంపద, ఇళ్లు, బోర్లు, మోటార్లు తదితరాలకు జరిగిన నష్టాలకు ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం తగిన పరిహారం అందించాలని కోరారు. ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com